జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, అడ్వర్టైజ్‌మెంట్ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి ✆ సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

రంగారెడ్డి | శనివారం 15 మార్చి 2025 | సంపుటి : 15 | సంచిక : 191 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## గుండె ధైర్యమే కవచం

# గర్జించిన పవన్



ఓటమి భయం లేదు కాబట్టే 2019 లో పోటీ చేశాం

ఓడినా అడుగు ముందుకే వేశాను. మనం నిలబడ్డాం. పార్టీని నిలబెట్టాం.

ఎన్నికలో అసెంబ్లీ గేటు కూడా తాకలేవు అని ఛాలెంజ్ చేసి

తొడలు గొట్టినవారికి బుద్ధి వచ్చేలా ఆ గేట్లను బద్దలు కొట్టాం

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు, పార్లమెంట్‌లో ఇద్దరు ఎంపీలతో అడుగు పెట్టాం

దేశమంతా తల తిప్పి తిరిగి చూసేలా వంద శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయం సాధించాం


జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ
పిఠాపురం మండలం చిత్రాడ వద్ద
జయకేతనం సభ
హాజరైన నాదెండ్ల మనోహర్, నాగబాబు, బాలినేని



ప్రజాజ్యోతి పిఠాపురం

పిఠాపురంలోని చిత్రాడలో నిర్వహించిన జనసేన జయకేతనం సభలో పవన్ కల్యాణ్ గర్జించారు. నిర్బంధాలను చిత్తు చేసి.. అధికార పీఠం ఎక్కిన తీరును ప్రస్తావించారు. అన్యాయాన్ని, అక్రమాలపై తన పోరాటం ఎప్పటికీ ఆగదని ఉద్ఘాటించారు. పవన్ తన ప్రసంగం ప్రారంభిస్తూ.. ఎంతో స్ఫూర్తిదాయకమైన పాటను ప్రస్తావించారు. అచ్చుమిల్లై.. అచ్చుమిల్లై అంటూ సాగే పాటను పాడారు. భయం లేదు.. భయం లేదు.. అంటూ తన ధైర్యానికి - మిగతా3లో

## అలాంటివి అస్సలు
# సహించను



- చంద్రబాబు స్వీట్ వార్నింగ్
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది
- జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలి
- అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలి
- గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదు

ప్రజాజ్యోతి అమరావతి

తెలుగుదేశం ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో ఇవాళ (సోమవారం) ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే చాలా కార్యక్రమాలకు శ్రీకారం - మిగతా3లో



## జమ్మూకశ్మీర్‌లో యాక్టివ్‌గా విదేశీ ఉగ్రవాదులు

- 60 మంది విదేశీ ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నట్లు ఓ నివేదిక
- కశ్మీర్‌లో జరుగుతున్న చొరబాటుదారుల హింసలో 17 మంది స్థానిక ఉగ్రవాదులు
- లష్కరే తోయిబాతో పాటు జేష్ ఏ మొహమ్మద్, హిజ్‌బుల్ ముజాయిద్దీన్ తీవ్రవాదులు కూడా ఉన్నారు.

## భారీ స్థాయిలో
# అమరావతి ఓఆర్ఆర్

- ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతి
- భారీ ఎత్తున ఓఆర్ఆర్ నిర్మాణం
- 5 జిల్లాల్లో 121 గ్రామాల మీదుగా అమరావతి ఓఆర్ఆర్
- హైదరాబాద్ ఓఆర్ఆర్ కంటే ఇది ఎక్కువ పొడవు



ప్రజాజ్యోతి అమరావతి

ఏపీ ప్రభుత్వం మరో భారీ ప్రాజెక్టుకు సంకల్పించింది. అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనకు అనుగుణంగా భారీ స్థాయిలో అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. అమరావతి ఓఆర్ఆర్ మొత్తం 189.9 కిలోమీటర్ల పొడవు ఉండనుంది. తెలంగాణలోని హైదరాబాద్ ఓఆర్ఆర్ కంటే ఇది ఎక్కువ పొడవు అని తెలిసిందే. అమరావతి ఓఆర్ఆర్ భూ సేకరణకు అధికారులను నియమించి, మరోవైపు ఎన్ హెచ్ ఏఐ ప్రతిపాదిత ఎలైన్ మెంట్లో - మిగతా3లో

## కేంద్రం 2150 కోట్లు ఇవ్వడం లేదు



- తమిళనాడు బడ్జెట్‌లో మంత్రి ఆరోపణ
- హిందీ భాష అమలు వివాదం నేపథ్యంలో.. కేంద్రం మోసానికి పాల్పడినట్లు విమర్శ
- సమగ్ర శిక్షా స్కీమ్ కింద అందాల్సిన 2150 కోట్ల నిధుల్ని కేంద్రం రిలీజ్ చేయడంలేదు
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులపై ప్రభావం పడకుండా ఉండేందుకు.. ఉద్యోగుల జీతాల కోసం నిధుల్ని ఉంచినట్లు తెలిపారు.

## 'సకల శాఖ మంత్రి నారా లోకేష్'

- చంద్రబాబు రాజకీయ జీవితంలో ప్రభుత్వ విద్యపై సాఫ్ట్ కార్నర్‌తో ఆలోచించారా
- పుస్తకాలపై వైఎస్ జగన్ బొమ్మలు ఉన్నాయని ఓర్వలేకపోయారు
- "ప్రభుత్వ పథకాలపై చంద్రబాబు బొమ్మలు లోకేశ్‌కు కానరాలేదా?
- కూటమి పాలనలో పాఠశాల విద్యా వ్యవస్థను నాశనం




ప్రజాజ్యోతి తాడేపల్లి

రాష్ట్రంలో విద్యా శాఖను భ్రష్టు పట్టిస్తున్నారని, లోకేష్ సకల శాఖ మంత్రిగా పనిచేస్తున్నారంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి మేరుగు నాగార్జున మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో చంద్రబాబు రాజకీయ జీవితంలో ప్రభుత్వ విద్యపై సాఫ్ట్ కార్నర్‌తో ఆలోచించారా? అంటూ ధ్వజమెత్తారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించలేకపోతున్నారని.. పుస్తకాలపై వైఎస్ జగన్ బొమ్మలు ఉన్నాయని ఓర్వలేకపోయారంటూ దుయ్యబట్టారు. "ప్రభుత్వ - మిగతా3లో

# సునీతా విలియమ్స్ ప్రయాణానికి మళ్లీ బ్రేక్



**న్యూఢిల్లీ :** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అనేక నెలల పాటు చిక్కుకుపోయి, ఇంకొన్ని రోజుల్లో భూమికి తిరిగి రావాల్సిన వ్యోమగాములు సునితా విలియమ్స్, బుచ్ విల్మోర్లకు మరో షాక్! వారిని భూమికి తిసుకొచ్చేందుకు బయలుదేరాల్సిన స్పేస్ఎక్స్ మిషన్.. చివరి నిమిషంలో ఆగిపోయింది. రాకెట్ లాంచ్పాడ్లో చివరి నిమిషంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో బుధవారం క్రూ-10 ప్రయోగాన్ని వాయిదా వేసింది స్పేస్ఎక్స్.బోయింగ్కు చెందిన స్టార్లైనర్లో ప్రయాణించిన తర్వాత వ్యోమగాములు సునితా విలియమ్స్, బుచ్ విల్మోర్లు తొమ్మిది నెలలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. ప్లాన్ ప్రకారం.. అనుభవజ్ఞులైన అయిన వ్యోమగా ములు కేవలం ఎనిమిది రోజులు మాత్రమే ఐఎస్ఎస్లో ఉండాలి. కానీ ఇప్పుడు 9 నెలలు దాటేసింది. వారిని అంతరిక్షంలోకి తీసుకెళ్లిన బోయింగ్కు చెందిన స్టార్లైనర్ క్యాప్సూల్ గత ఏడాదే భూమికి తిరిగి వచ్చింది.ఇద్దరు అమెరికా వ్యోమగాములు, జపాన్, రష్యాకు చెందిన ఒక్కొక్క వ్యోమగాములతో కూడిన నలుగురు సభ్యుల బృందంతో కేప్ కెనవెరాల్లోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి స్పేస్ఎక్స్ క్రూ-10 రాకెట్ని స్థానిక కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 7.48 గంటలకు ప్రయోగించాల్సి ఉంది. కానీ.. కౌంట్డౌన్ సమయంలో రాకెట్ లాంచ్ని రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. హైడ్రాలిక్ సిస్టెమ్లో సమస్యలు ఇందుకు కారణం. ఈ రాకెట్ లాంచ్ మళ్లీ ఎప్పుడు ఉంటుందో స్పేస్ఎక్స్ ప్రకటించలేదు!స్పేస్లో చిక్కుకుపోయిన వ్యోమగాములను త్వరగా తీసుకురావాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, స్పేస్ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ విజ్ఞప్తి చేయడంతో.. ఈ రాకెట్ లాంచ్ని రెండు వారాల ముందుకు తీసుకొచ్చింది నాసా.తొలుత మార్చ్ 26న క్రూ-10 ప్రయోగాన్ని నాసా షెడ్యూల్ చేసింది. కానీ రెడీగా ఉన్న స్పేస్ఎక్స్ క్యాప్సూల్ని స్వాప్ చేయడం ద్వారా మిషన్ను వేగవంతం చేసింది. కొత్త సిబ్బంది ఐఎస్ఎస్కి చేరుకున్న తర్వాత, విల్మోర్- విలియమ్స్, నాసా వ్యోమగామి నిక్ హేగ్, రష్యా వ్యోమగామి అలెగ్జాండర్ గోర్బునోవ్.. ఇప్పటికే సెప్టెంబర్ నుంచి ఐఎస్ఎస్లో ఉన్న (క్రూ -9 మిషన్) క్యాప్సూల్ ఉపయోగించి భూమికి తిరిగి వస్తారు.బోయింగ్ స్టార్లైనర్ని పరీక్షించిన తొలి వ్యోమగాములుగా విల్మోర్, విలియమ్స్ జూన్లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. అయితే, ప్రొపల్షన్ సిస్టమ్ పనిచేయకపోవడం వల్ల వారు స్పేస్క్రాఫ్ట్లో తిరిగి రావడం చాలా ప్రమాదకరంగా మారింది. అందుకే ఐఎస్ఎస్లో ఉండిపోయారు. దీనికి బదులుగా స్పేస్ఎక్స్ క్యాప్సూల్లో వారిని భూమి మీదకు రప్పించాలని నాసా నిర్ణయించింది.స్టార్లైనర్ అభివృద్ధి 2019 నుంచి నిరంతర సాంకేతిక సమస్యలు, బడ్జెట్ పెరుగుదలను ఎదుర్కొంది. ఇది ప్రోగ్రామ్ని గణనీయంగా ఆలస్యం చేసింది. దీనికి విరుద్ధంగా, కనీసం 4 బిలియన్ డాలర్ల విలువైన నాసా ఒప్పందం కింద అభివృద్ధి చేసిన స్పేస్ఎక్స్ క్రూ డ్రాగన్ చాలా సంవత్సరాలుగా పనిచేస్తోంది. ప్రస్తుతం ఐఎస్ఎస్కి సిబ్బందిని పంపించేందుకు ఉపయోగంలో ఉన్న ఏకైక యూఎస్ వ్యోమనౌకగా ఈ స్పేస్ఎక్స్ క్రూ డ్రాగన్.చాలా నెలల తర్వాత భూమి మీదకు తిరిగి వస్తుండటంతో సునీతా విలియమ్స్ చాలా ఎగ్జైట్ అయ్యారు. కానీ ఇప్పుడు మిషన్ వాయిదా పడింది!

## రూ.1000 కోట్ల లిక్కర్ స్కామ్..

# స్టాలిన్ సర్కార్పై బీజేపీ సంచలన ఆరోపణ

**చెన్నై:** ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ ద్వారా రూ.1000 కోట్ల లిక్కర్ కుంభకోణానికి పాల్పడిందని బీజేపీ సంచలన ఆరోపణ చేసింది. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ జరిపిన దాడుల్లో ఆర్థిక అవకతవకలు జరిగినట్టు వెల్లడైందని చెప్పింది. లిక్కర్ స్కామ్ నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే త్రిభాషా విధానంపై స్టాలిన్ వదంతులు వ్యాప్తి చేస్తున్నరని విమర్శించింది. కాగా, ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమని డీఎంకే కొట్టివేసింది. తమిళనాడు ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో శుక్రవారంనాడు 2025-26 బడ్జెట్ను ప్రవేశపెట్టింది. ఈ తరుణంలోనే బీజేపీ తాజా ఆరోపణలకు దిగింది. రాష్ట్ర ఆర్థిక మంత్రి తంగం తెనరసు వివిధ సంక్షేమ పథకాలను బడ్జెట్లో ప్రవేశపెట్టారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉపాధి కల్పన, మౌలిక వసతుల అభివృద్ధికి కీలక కేటాయింపులు జరిపారు.ఈ సందర్భంగా ఈడీ దాడుల్లో ఆర్థిక అవకతవకలు, లిక్కర్ స్కా వెలుగుచూసినట్టు అన్నాడీఎంకే సభ్యులు ఆరోపిస్తూ, ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సభనుంచి సభ్యులు వాకౌట్ చేశారు.



**బీజేపీ ఆరోపణ**

కాగా, లిక్కర్ మంత్రి, లిక్కర్ సప్లయ్ కంపెనీలపై ఈడీ దాడులు జరుగుతున్నందున ప్రజల దృష్టిని మళ్లించేందుకు త్రిభాషా విధానం, ఎన్ఈపీపై స్టాలిన్ తప్పుడు వదంతలను ప్రచారం చేస్తున్నారని బీజేపీ నేత అమిత్ మాలవీయ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ఈడీ దాడుల్లో డిస్టిలరీల నుంచి ముడుపుల రూపంలో వసూలై, లెక్కల్లో చూపించని రూ.1,000 కోట్ల లావాదేవీలు జరిగినట్టు తెలుస్తోందని, ఈ అక్రమ చెల్లింపులు ఎవరు అందుకున్నారో సీఎం వెల్లడించాలని డిమాండ్ చేశారు. కాగా, లిక్కర్ స్కా ఆరోపణలపై రూల్ 55 కింద సభలో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని బీజేపీ ఎమ్మెల్యే వనతి శ్రీనివాసన్ అసెంబ్లీ స్పీకర్కు లేఖ రాశారు.

**మంత్రి సెంథిల్ వివరణ**

కాగా, టీఏఎస్ఎంఏసీ ఆపరేషన్స్లో అవకతవకలకు అవకాశమే లేదని తమిళనాడు ఎక్సైజ్ శాఖ మంత్రి సెంథిల్ బాలాజీ తెలిపారు. సోదాల పేరుతో ఈడీ దాడులు చేసినప్పటికీ ఏ సంవత్సరంలో ఎఫ్ఐఆర్ నమోదు చేశారో చెప్పలేదన్నారు. టీఏఎస్ఎంఏసీ రిక్రూట్మెంట్లో పొరపాట్లు జరిగి ఉండవచ్చనే అభిప్రాయంతో లేనిపోని ఆరోపణలకు దిగడం సరికాదన్నారు. గత నాలుగేళ్లుగా బార్ టెండర్ల ప్రక్రియ ఆన్లైన్లోనే జరుగుతోందని, ఏ ఆధారంతో రూ.1,000 కోట్ల అవినీతి జరిగిందని వారు చెబుతున్నారని విపక్షాలను ప్రశ్నించారు. టీఏఎస్ఎంఏసీ టెంబర్లో అవకతవకలకు ఆస్కారమే లేదని ఆయన స్పష్టం చేశారు.

# అక్కడ పది రోజులపాటు హోలీ వేడుకలు

**నవసారి:** దేశవ్యాప్తంగా హోలీ వేడుకలు అంబరాన్ని అంటుతున్నాయి. చిన్నాపెద్దా అంతా ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ ఆనందిస్తున్నారు. దేశంలో ఎక్కడైనా హోలీ వేడుకలు ఒకరోజు జరుగుతాయి. కానీ ఆ ప్రాంతంలో ఏకంగా 10 రోజుల పాటు హోలీ వేడుకలు కొనసాగుతాయి. గుజరాత్లోని ఆదివాసీ జనబాహుళ్యం కలిగిన డాంగ్ జిల్లాలో హోలీ ఉత్సవాలకు ఎంతో ప్రత్యేకత ఉంది. డాంగ్ జిల్లాలో జరిగే హోలీని రాజుల హోలీగా చెబుతారు. డాంగ్ జిల్లాలో నేటికీ ఐదుగురు రాజవంశస్థులు ఉన్నారు. ఏడాదిలో ఒకసారి ఈ రాజులను బహిరంగంగా గౌరవపూర్వకంగా సన్మానిస్తారు. పది రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. దీనిని డాంగ్ దర్బార్ మేళా అని అంటారు. ఈ ఉత్సవాల్లో ఆ రాజులను రథాలలో కూర్చోబెట్టి వేదిక దగ్గరకు తీసుకువచ్చి, ఘనంగా సన్మానిస్తారు. వీరికి ప్రభుత్వం ఫించను అందజేస్తుంది. పది రోజుల పాటు జరిగే హోలీ వేడుకల్లో ప్రతీరోజూ ఇక్కడి ఆదివాసీ మహిళలు సాయంత్రం వేళల్లో జానపద గీతాలు ఆలపిస్తారు. అలాగే పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ ప్రాంతలోని చిన్నారులు తమ మేనమామలకు హోలీ స్నానం చేయిస్తారు. చిన్నారులను స్థానికులు భక్త ప్రహ్లాదుని రూపాలుగా భావించి పూజలు చేస్తారు.



## కేంద్రం 2150 కోట్లు ఇవ్వడం లేదు..

**చెన్నై:** తమిళనాడు ఆర్థిక మంత్రి తంగం తెన్నరాసు ఇవాళ రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. తమకు రావాల్సిన సుమారు 2150 కోట్ల ను కేంద్రం రిలీజ్ చ్యేడం లేదని ఆరోపించారు. హిందీ భాష అమలు వివాదం నేపథ్యంలో.. కేంద్రం మోసానికి పాల్పడినట్లు విమర్శించారు. శుక్రవారం బడ్జెట్ ప్రసంగంలో మంత్రి తెన్నరాసు మాట్లాడుతూ.. సమగ్ర శిక్షా స్కీమ్ కింద అందాల్సిన 2150 కోట్ల నిధుల్ని కేంద్రం రిలీజ్ చేయడంలేదన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ అమలు విషయంలో తమిళనాడులోని డీఎంకే సర్కారు, కేంద్రం మధ్య వివాదం చెలరేగుతున్న విషయం తెలిసిందే. తమినాఢు ప్రభుత్వం ద్విభాషా విధానం అమలు చేయడానికి కట్టుబడి ఉన్నట్లు మంత్రి తెలిపారు. తమ విధానం తమను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లిందని, ఆ విధానం వల్లే ప్రపంచవ్యాప్తంగా తమిళులు రాణిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ స్కూళ్లను నడిపేందుకు రాష్ట్ర ప్రభుత్వ నిధులను వాడనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులపై ప్రభావం పడకుండా ఉండేందుకు.. ఉద్యోగుల జీతాల కోసం నిధుల్ని ఉంచినట్లు చెప్పారు. బడ్జెట్ను నిరసిస్తూ బీజేపీ ఇవాళ అసెంబ్లీని బాయ్కాట్ చేసింది. ఇక అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు.. సభ నుంచి వాకౌట్ చేశారు.

## ఉగ్రవాదానికి కేంద్ర స్థానం ఎవరో ప్రపంచానికి తెలుసు...

# పాక్కు భారత్ స్ట్రాంగ్ కౌంటర్



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్కు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని భారత్ ప్రోత్సహిస్తోందంటూ ఆదేశం చేసిన ఆరోపణలను భారత్ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. పాకిస్థాన్ చేస్తున్న నిరాధార ఆరోపణలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్టు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్ధీర్ జైశ్వాల్ చెప్పారు. "ఉగ్రవాదానికి కేంద్రం ఎక్కడుందో యావత్ ప్రపంచానికి తెలుసు. ఇతరుల వైపు వేలెత్తి చూపించే ముందు తమ అంతర్గత సమస్యలపై ఆ దేశం దృష్టిసారిస్తే బాగుంటుంది" అని పాక్కు ఘాటు సమాధానమిచ్చారు. దీనికి ముందు, రైలు హైజాక్ వెనుక ఆఫ్ఘనిస్థాన్ హస్తం ఉందని తమ వద్ద బలమైన ఆధారాలు ఉన్నట్టు పాక్ విదేశాంగ ప్రతినిధి షౌకత్ అలీ ఖాన్ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. దీనిపై మీడియా ఆయనను ప్రశ్నిస్తూ, గతంలో బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఏ అఘాయిత్యానికి పాల్పడినా భారత్ వైపు చూపించేదని, ఇప్పుడు పాక్ విదేశాంగ విధానంలో ఏదైనా మార్పు ఉంటుందా అని ఆ దేశ విదేశాంగ ప్రతినిధి షౌకత్ అలీ ఖాన్ను మీడియా ప్రశ్నించినప్పుడు "మా విధానంలో ఎలాంటి మార్పు లేదు" అని ఆయన స్పష్టం చేశారు. భారత్ మీడియా ఒకరకంగా బీఎల్ను కీర్తిస్తోందని, అది అధికారికంగా కాక పోయినా ఆ దేశ విదేశాంగ విదానాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. పాకిస్థాన్ లో టెర్రరిజాన్ని ఇండియా ప్రోత్సహి స్తోందని, అయితే జాఫర్ ఎక్స్ప్రెస్పై దాడి ఘటనలో ఉగ్రవాదులు ఆఫ్ఘనిస్థాన్లోని ఉగ్రవాదులను కాంట్రాక్ట్ చేశారని అలిఖాన్ అన్నారు. భారత్ పొరుగుదేశాలను అస్థిర పరచేందుకు ప్రయత్నిస్తోందని, ప్రపంచవ్యాప్తంగా హత్యాకాండకు పాల్పడుతోందని తీవ్ర ఆరోపణ చేశారు. క్వెట్టా నుంచి పెషావర్ వెళ్తున్న జాఫర్ ఎక్స్ప్రెస్ను బీఎల్ఏ వేర్పాటువాదులు హైజాక్ చేసి పలువురు ప్రయాణికులను బందీలుగా పట్టుకుంది. బలోచ్ మిలిటెంట్లను 33 మందిని హతమార్చినట్టు పాక్ ఆర్మీ ప్రకటించుకుంది. అయితే, ఇందుకు సంబంధించిన ఫోటోలను కానీ, ఆపరేషన్ సక్సెస్ అయిందా లేదా అనే దానిని గానీ ఇంతవరకూ నిర్ధారించలేదు.

## మహాత్మా గాంధీ మునిమనవడు వివాదాస్పద వ్యాఖ్యలు



**తిరువనంతపురం :** స్వాతంత్ర్య సమరయోధుడు, జాతిపిత మహాత్మాగాంధీ మునిమనవడు తుషార్ గాంధీని అరెస్ట్ చేయాలని అటు ఆర్ఎస్ఎస్, ఇటు బీజేపీ డిమాండ్ చేస్తుంది. అరెస్ట్తో సరిపెట్టడం కాదు. తప్పుని సరిగా తమకు క్షమాపణలు చెప్పాల్సిందేనని భీష్మిస్తున్నాయి. తుషార్ గాంధీ ఇటీవల కేరళ రాజధాని తిరువనంతపురంలోని నెయ్యంట్టికరలో గాంధీ సిద్ధాంతవాది పి.గోపీనాథన్ నాయకర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్లపై విమర్శలు గుప్పించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ రెండూ సమాజానికి ప్రమాదకరం, శత్రులని అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ నిలువెల్లా విషం నింపుకుందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై దుమారం చెలరేగింది. స్థానిక బీజేపీ, ఆర్ఎస్ఎస్ వాదులు తుషార్ గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆయన్ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయన కారును అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే,ఇదే అంశంపై తుషార్ గాంధీ ప్రస్తావించారు. తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడుతున్నట్లు చెప్పారు. చేసిన వ్యాఖ్యల్ని ఉపసంహరించుకోవడం, క్షమాపణలు చెప్పబోమని అన్నారు. ఈ సంఘటన నా సంకల్పాన్ని మరింత బలపరచిందన్నారు.

## మాజీ ఎమ్మెల్యేపై కాల్పులు



బిలాస్పూర్లో కాల్పుల కలకలం రేగింది. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే బంబర్ ఠాకూర్పై గుర్తు తెలియని దుండగులు 12 రౌండ్ల కాల్పులు జరిపారు. శుక్రవారం.. బిలాస్పూర్లోని తన నివాసంలో జరిగిన ఈ కాల్పుల్లో ఠాకూర్ తీవ్రంగా గాయపడ్డారు. ఆయనతో పాటు సెక్యూరిటీ అధికారి కూడా గాయపడ్డారు. ఈ ఘటనలో ఆయన కాలుకు బుల్లెట్ దిగినట్లు సమాచారం. ఈ దాడి ఎవరు చేశారనేదానిపై ఇంకా పూర్తి వివరాలు తెలియరాలేదు. ఠాకూర్ను మొదట సురక్షిత ప్రదేశానికి తరలించగా, ఆయన పీఎస్ఓను నేరుగా ఆసుపత్రికి తరలించారు. తరువాత, ఠాకూర్ను కూడా ఆసుపత్రిలో చేర్చారు. ఇద్దరినీ మెరుగైన చికిత్స కోసం బిలాస్పూర్ ప్రాంతీయ ఆసుపత్రి నుండి ఎయిమ్స్ బిలాస్పూర్కు తరలించారు. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్ల ఆధారంగా నిందితుల కోసం గాలిస్తున్నారు. కాగా, ఈ ఘటనకు సంబంధించిన విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## రెచ్చిపోయిన గ్రామస్తులు.. పోలీసులపై దాడి.. ఏఎస్ఐ మృతి



**పాట్నా:** ఓ ఊరి గ్రామస్తులు దారుణానికి ఒడిగట్టారు. ఊర్లో పెళ్లి చేసుకుంటున్న క్రిమినల్ను అరెస్ట్ చేసేందుకు వచ్చిన పోలీసులపై దాడుల చేశారు. గ్రామస్తులు చేసిన దాడుల్లో ఏఎస్ఐ దుర్మరణం పాలయ్యారు. బీహార్ రాష్ట్రం, అరారియా జిల్లా ఫుల్కహా అనే గ్రామంలో అన్మోల్ యాదవ్ ఓ పేరు మోసిన క్రిమినల్. పలు నేరాలకు పాల్పడి.. పోలీసులు కళ్లు గప్పి తప్పించుకుని తిరుగుతున్నాడు. అయితే ఈ క్రమంలో బుధవారం అన్మోల్ యాదవ్ తన స్వగ్రామంలో పెళ్లి చేసుకుంటున్నాడనే సమాచారం పోలీసులకు అందింది. వెంటనే ఫుల్కహా గ్రామంలో పోలీసులు మోహరించారు. పెళ్లి చేసుకుంటున్న క్రిమినల్ను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. ఈ ప్రయత్నంలో గ్రామస్తులు రెచ్చిపోయారు. పోలీసులపై దాడులకు తెగబడ్డారు. దాడుల్లో ఏఎస్ఐ రాజీవ్ రంజన్ మాల్ దెబ్బలకు తాళలేక స్పృహ కోల్పోయాడు. అప్రమత్తమైన పోలీసులు రాజీవ్ రంజన్ను స్థానిక ఆస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షల్లో ఏఎస్ఐ అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారని ఎస్పీ అంజన్ కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గ్రామంలో ఆరుగురు ఆనుమోల్ యాదవ్ మద్దతుదారుల్ని అరెస్ట్ చేశారు. అనుమోల్ యాదవ్ను అదుపులోకి తీసుకుని విచారణ ముమ్మరం చేశారు

## జమ్మూకశ్మీర్లో యాక్టివ్గా విదేశీ ఉగ్రవాదులు



**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్ రాష్ట్రంలో ప్రస్తుతం 60 మంది విదేశీ ఉగ్రవాదులు యాక్టివ్గా ఉన్నట్లు ఓ నివేదిక ద్వారా వెల్లడైంది. దీంట్లో 35 మంది లష్కరే తోయిబా ఉగ్రవాదులే ఉన్నారు. కశ్మీర్లో జరుగుతున్న చొరబాటుదారుల హింసలో 17 మంది స్థానిక ఉగ్రవాదులు ఉన్నట్లు పేర్కొన్నారు. విదేశీ ఉగ్రవాదుల జాబితాలో.. లష్కరే తోయిబాతో పాటు జేష్ ఏ మొహమ్మద్, హిజ్బుల్ ముజాయిద్దీన్ తీవ్రవాదులు కూడా ఉన్నారు. యాక్టివ్గా ఉన్నవారిలో 21 మంది జేషై మొహమ్మద్, ముగ్గురు హిజ్బుల్ వ్యక్తులు ఉన్నారు. యాక్టివ్గా ఉన్న 17 మంది స్థానికుల్లో.. 14 మంది శ్రీనగర్ నుంచి ఆపరేట్ చేస్తున్నారు. మరో ముగ్గురు జమ్మూ సెక్టార్ నుంచి యాక్టివ్గా ఉన్నారు.

# భారీ స్థాయిలో అమరావతి ఓఆర్ఆర్

-మొదటిపేజీ తరువాయి

ఏపీ ప్రభుత్వం మార్పులు చేర్పులతో ఆమోదం తెలపనుంది. పల్నాడు, గుంటూరుతో పాటు ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో భూ సేకరణకు జేసీలను అధికారులుగా నియమించారు.

ఐదు జిల్లాల్లోని 23 మండలాల్లో, 121 గ్రామాల మీదుగా ఈ ఓఆర్ఆర్ నిర్మాణం జరగనుంది. అమరావతి ఓఆర్ఆర్ ఏ జిల్లాల్లో ఏ గ్రామాల నుంచి వెళ్తుందని స్థానిక ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. ఆ జిల్లాలు, మండలాలు, గ్రామాల వివరాలిలా ఉన్నాయి..

గుంటూరు జిల్లాలో అమరావతి ఓఆర్ఆర్ వెళ్లే ప్రాంతాలు...

- మంగళగిరి మండలంలో కాజ, చినకాకాని
- గుంటూరు తూర్పు మండలంలో గుంటూరు, బుడంపాడు, ఏటుకూరు,
- గుంటూరు పశ్చిమ మండలంలో పొత్తూరు, అంకిరెడ్డిపాలెం
- మేడికొండూరు మండలంలో సిరిపురం, వరగాని, వెలవర్తిపాడు, మేడికొండూరు, డోకిపర్రు, విశదల, పేరేచర్ల, మందపాడు, మంగళగిరిపాడు,
- తాడికొండ మండలంలో పాములపాడు, రావెల
- దుగ్గిరాల మండలంలో చిలువూరు, ఈమని, చింతలపూడి, పెనుమూలి, కంఠంరాజు కొండూరు,
- పెదకాకాని మండలంలో నంబూరు, అనుమర్లపూడి, దేవరాయబొట్లపాలెం,
- తెనాలి మండలంలో కొలకలూరు, నందివెలుగు, గుడివాడ, అంగలకుదురు, కఠేవరం, సంగం జాగర్లమూడి
- కొల్లిపర మండలంలో వల్లభాపురం, మున్నంగి, దంతలూరు, కుంచవరం, అత్తోట
- చేబ్రోలు మండలంలో గొడవర్రు, నారాకోడూరు, వేజెండ్ల, సుద్దపల్లి, శేకూరు
- వట్టిచెరుకూరు మండలంలో కొర్నెపాడు, అనంతవరప్పాడు, చమళ్లమూడి, కుర్నూతల

**పల్నాడు జిల్లాలో ఓఆర్ఆర్ వెళ్లే ప్రాంతాలు...**



- పెదకూరపాడు మండలంలో ముస్సాపురం, పాటిబండ్ల, తాళ్లూరు, లింగంగుంట్ల, జలాల్పురం, కంభంపాడు, కాశిపాడు
- అమరావతి మండలంలోని ధరణికోట, లింగాపురం, దిడుగు, నెమలికల్లు

**ఎన్టీఆర్ జిల్లాలో ఓఆర్ఆర్ వెళ్లే ప్రాంతాలు...**

- వీరులపాడు మండలంలోని పొన్నవరం, జగన్నాథపురం, తిమ్మాపురం, గూడెం మాధవరం, జుజ్జూరు, చెన్నారావుపాలెం, అల్లూరు, నరసింహారావు పాలెం
- కంచికచర్ల మండలంలోని కంచికచర్ల, మున్నలూరు, మొగులూరు, పెరెకలపాడు, గొట్టుముక్కల, కునికినపాడు
- జి.కొండూరు మండలంలోని జి.కొండూరు, దుగ్గిరాలపాడు, పెట్రంపాడు, కుంటముక్కల, గంగినేనిపాలెం, కోడూరు, నందిగామ,
- మైలవరం మండలంలోని మైలవరం, పొందుగుల, గణపవరం

**కృష్ణా జిల్లాలో ఓఆర్ఆర్ వెళ్లే ప్రాంతాలు...**

- గన్నవరం మండలంలోని సగ్గురు ఆమని, బుతుమిల్లిపాడు, బల్లిపర్రు
- బాపులపాడు మండలంలోని బండారుగూడెం, అంపాపురం
- ఉంగుటూరు మండలంలోని పెద్దఅవుటపల్లి, తేలప్రోలు, వెలినూతల, ఆత్కూరు, పొట్టిపాడు, వెల్దిపాడు, తరిగొప్పుల, బొకినాల, మానికొండ, వేంపాడు
- కంకిపాడు మండలంలోని మారేడుమాక, కొణతనపాడు, దావులూరు, కోలవెన్ను, ప్రొద్దుటూరు, చలివేంద్రపాలెం, నెప్పల్లె, కుందేరు
- తోట్లవల్లూరు మండలంలోని రొయ్యూరు, నార్త్ వల్లూరు, చినపులిపాక, బొడ్డపాడు, సౌత్ వల్లూరు

**ఏలూరు జిల్లాలో ఓఆర్ఆర్ వెళ్లే ప్రాంతాలు...**

- ఆగిరిపల్లి మండలంలోని బొడ్డనపల్లె, గరికపాటివారి కండ్రిక, ఆగిరిపల్లి, చొప్పరమెట్ల, పిన్నమరెడ్డిపల్లి, నూగొండపల్లి, నరసింగపాలెం, కృష్ణవరం, సగ్గూరు, సురవరం, కల్లటూరు.

# గుండె ధైర్యమే కవచం గర్జించిన పవన్..

-మొదటిపేజీ తరువాయి

కారణాన్ని పేర్కొన్నారు జనసేనాని.

**పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగం ఇదే..**

ఇల్లేమో దూరం.. చేతిలో దీపం లేదు.. గుండె ధైర్యమే కవచంగా ధరించిన వాడిని కనుకే.. అన్నీ ఒక్కడినే ఐ.. 2014 లో జనసేన పార్టీ స్థాపించాను. భావ తీవ్రత ఉంది కాబట్టే 2018 లో పోరాట యాత్ర చేశాం. ఓటమి భయం లేదు కాబట్టే 2019 లో పోటీ చేశాం. ఓడినా అడుగు ముందుకే వేశాను. మనం నిలబడ్డాం. పార్టీని నిలబెట్టాం. మనం నిలదొక్కుకోవడమే కాకుండా.. నాలుగు దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టాం. మనం 2019లో ఓడినప్పుడు మీసాలు మేలేశారు, జబ్బలు జరిచారు, తొడలు కొట్టారు. మన ఆడపడుచులను అవమానించారు. ప్రజలను హింసించారు. ఇదేమి న్యాయం అని మన జనసైనికులు, వీర మహిళలు గొంతెత్తితో వారిపై కేసులు పెట్టి జైళ్లల్లో పెట్టారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడిని అక్రమంగా జైలులో బంధించారు. వారి పార్టీ సీనియర్ నాయకులను రోడ్డు మీద రావాలంటే భయపడేలా చేశారు. ఇక నాలాంటి వాడిపై చేయని కుట్ర లేదు, తిట్టని తిట్టు లేదు, వేయని నిందలు లేవు. ఈ ఎన్నికలో అసెంబ్లీ గేటు కూడా తాకలేవు అని ఛాలెంజ్ చేసి తొడలు గొట్టినవారికి బుద్ధి వచ్చేలా ఆ గేట్లను బద్దలు కొట్టాం. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు, పార్లమెంట్‌లో ఇద్దరు ఎంపీలతో అడుగు పెట్టాం. దేశమంతా తల తిప్పి తిరిగి చూసేలా వంద శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయం సాధించాం. ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని నిలబెట్టాం. ఈరోజు జయకేతనం ఎగురవేస్తున్నాం.

**జగన్ వంటి హాస్యనటుడు ఎన్నో కలలు కన్నాడు: నాగబాబు**

జయకేతనం సభలో జనసేన పార్టీ ఎమ్మెల్సీ నాగబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జగన్ చేసిన వ్యాఖ్యలు నవ్వు తెప్పించే విధంగా ఉన్నాయని అన్నారు. జగన్ వంటి హాస్యనటుడు ఎన్నో కలలు కన్నాడని, మరో 20 ఏళ్ల వరకు కలలు కంటూనే ఉండాలని జగన్ కు నా సలహా అని పేర్కొన్నారు. నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఏం జరుగుతుందో మొన్నటి ఎన్నికల్లో చూశామని తెలిపారు. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని నాగబాబు పేర్కొన్నారు. పిఠాపురం ప్రజలు, జనసైనికులకు రుణపడి ఉన్నామని స్పష్టం చేశారు.

"పవన్ పుట్టేటప్పుడు కూడా తల్లికి నొప్పి, బాధ తెలియనివ్వలేదు... ప్రజల కోసం నిలబడే వ్యక్తి పవన్ కళ్యాణ్. పవన్ లా గొప్ప వ్యక్తి మాదిరిగా తయారవ్వాలి... లేకుంటే ఆయన అనుచరుడిగానైనా ఉండాలి. మరో రెండు మూడు తరాల గురించి ఆలోచించే వ్యక్తి పవన్. నాకు ఎమ్మెల్సీ అవకాశం ఇచ్చినందుకు, ఇవాళ జనసేన పార్టీ ఆవిర్భావ సభా ముఖంగా పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

దేవుడు అడిగితేనే వరాలు ఇస్తాడు... అడగకుండానే వరాలు ఇచ్చే వ్యక్తి పవన్ కళ్యాణ్. నేను జనసైనికుడ్ని అని



చెప్పుకునేందుకు గర్వపడుతున్నా. పిఠాపురంలో ఘనవిజయం సాధించే విషయం పవన్ కళ్యాణ్ కు ముందే తెలుసు. పిఠాపురంలో పవన్ విజయానికి తానే కారణం అని ఎవరైనా అనుకుంటే అది వారి కర్మ. పిఠాపురంలో విజయానికి పవన్, ప్రజలే కారణం" అని నాగబాబు పేర్కొన్నారు.

**జగన్ నాకు చేసిన అన్యాయం గురించి చెప్పాలంటే సమయం సరిపోదు: బాలినేని**

ప్రాణం ఉన్నంత వరకు పవన్ తోనే ఉంటానని ప్రతిజ్ఞ

జనసేన పార్టీ ఆవిర్భావ సభలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైసీపీ అధ్యక్షుడు జగన్ పై ధ్వజమెత్తారు. జగన్... నువ్వు మీ నాన్నను అడ్డంపెట్టుకుని ముఖ్యమంత్రివి అయ్యావు... మా నాయకుడు పవన్ కళ్యాణ్ స్వశక్తితో ఎదిగారు అని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చిన్న చిన్న వాళ్లనే అరెస్ట్ చేస్తున్నారని, స్కాములు చేసి కోట్లు సంపాదించిన వారిని అరెస్ట్ చేయలేదని బాలినేని విచారం వ్యక్తం చేశారు. తాను వైసీపీ నుంచి బయటికి వస్తానా, లేదా అని చాలామంది సందేహించారని వెల్లడించారు. తనను జనసేనలోకి తీసుకువచ్చింది నాగబాబు అని తెలిపారు. ప్రాణం ఉన్నంతవరకు పవన్ కళ్యాణ్ తోనే ఉంటానని ప్రతిజ్ఞ చేశారు. పిఠాపురం సాక్షిగా తాను అన్నీ నిజాలే చెబుతానని అన్నారు. "నాడు నా మంత్రి పదవిని జగన్ తీసేశారు... అందుకు నేనేమీ బాధపడలేదు. నా ఆస్తులను, నా వియ్యంకుడి ఆస్తులను జగన్ లాగేసుకున్నారు. చేసిన పాపాలు ఎక్కడికీ పోవు అని జగన్ తెలుసుకోవాలి. జగన్ నాకు చేసిన అన్యాయం గురించి చెప్పాలంటే ఈ సమయం సరిపోదు... మరోసారి చెబుతా" అని బాలినేని వివరించారు. ఇక, పవన్ కళ్యాణ్ తో ఓ సినిమా నిర్మించాలని ఉందని బాలినేని తన మనసులో మాట వెల్లడించారు.

**పవన్ ను ఇబ్బందులకు గురిచేసిన ఆ రోజులు మర్చిపోలేం: నాదెండ్ల మనోహర్**

జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ పిఠాపురం మండలంలోని చిత్రాడ వద్ద ఏర్పాటు చేశారు. జయకేతనం పేరిట ఏర్పాటు చేసిన ఈ భారీ సభకు లక్షలాదిగా జనసైనికులు, వీరమహిళలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రసంగించారు. నాడు మన నాయకుడు పవన్ ను అనేక ఇబ్బందులకు గురిచేశారని, ఆ రోజులను మర్చిపోలేమని అన్నారు. కష్ట సమయంలో... ఆర్థికంగా నిలబడలేని వ్యక్తులు కూడా పార్టీ కోసం నిలబడ్డారని నాదెండ్ల పేర్కొన్నారు. తనతో పాటు నిలబడిన ప్రతి ఒక్కరినీ పవన్ గౌరవించారని వెల్లడించారు.

జనసేన ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడిందని గుర్తుచేశారు. ఇవాళ జనసేన పార్టీలో 12.32 లక్షల మంది క్రియాశీలక సభ్యులు ఉన్నారని నాదెండ్ల తెలిపారు. ఎంతో కష్టమైన ప్రస్థానంలో, అనేక అవమానాలు ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకున్నామని వివరించారు. నాడు రాజమండ్రిలో లాంగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించినప్పుడు... ఎక్కడ్నించి వచ్చారో కానీ లక్షల మంది జనం వచ్చి పవన్ కు అండగా నిలబడ్డారని పేర్కొన్నారు. "జనసేన పార్టీ ఎప్పుడూ ఒకేలా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక విధంగా, అధికారంలో ఉన్నప్పుడు మరో విధంగా లేము. 2019లో జనసేనకు భవిష్యత్తు ఉందా అనే సందర్భంలోనూ కార్మికులకు భరోసా ఇచ్చాం. విలువలతో కూడిన రాజకీయం చేశారు కాబట్టే పవన్ ను ప్రజలు నమ్మారు. హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ అదేమీ టెక్నికల్ ఫిగర్ కాదు, స్టాటిస్టికల్ పాయింట్ అంతకన్నా కాదు... అది పవన్ పై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనం. అమరావతి రైతులు ఆందోళన చెందుతుంటే నిలబడింది ఎవరు? ఢిల్లీకి వెళ్లి ఆ రోజు మొట్టమొదటిసారిగా బీజేపీ నేతలతో సమావేశమై... మీరు ఆంధ్రప్రదేశ్ ను రక్షించాలి, రైతాంగాన్ని రక్షించాలి... రాజధాని కోసం ఉదారంగా భూములు ఇచ్చిన రైతులు, మహిళలపరిస్థితి పట్ల మీరు ఎందుకు స్పందించరు అని పవన్ కళ్యాణ్ ఆ రోజునే వారిని అడిగారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్రం ప్రకటించిన ఐదో రోజున పవన్ కళ్యాణ్ పార్లమెంటుకు వెళ్లి అమిత్ షాతో చాలా గట్టిగా మాట్లాడి, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకవరణ చేయొద్దని స్పష్టం చేశారు.

మనం ఏ విధంగా ముందుకు వెళ్లామో ఆలోచించాలి... ఒక సీటు కోసమో, పదవి కోసమో కాదే. ఇవాళ రాష్ట్ర మంత్రివర్గంలో మీ తరఫున మేం ఉన్నామంటే, అది మీకు సేవలు అందించడం కోసమే. మన జనసైనికుల్లో కూడా ఒక ఆలోచన రావాలి... మార్పు కోరారు మీరు... ఆ మార్పును నిలబెట్టుకోవాలి.

కూటమి ప్రభుత్వం అన్నాక కొన్ని ఇబ్బందులు, కష్టాలు ఉంటాయి... కానీ మనకు బాధ్యత కూడా పెరిగింది. ఇతర పార్టీలకన్నా మన నాయకుడికి, మన నేతలకు, మన జనసైనికులకు ఎక్కువ బాధ్యత ఉంటుంది. ప్రతిపక్ష ఓటు చీలనివ్వను అని ఆ రోజు ఆయన ఇప్పటం గ్రామంలో ప్రతిజ్ఞ చేశారు. దానికి అనుగుణంగా మనం కష్టపడి పనిచేశాం. దయచేసి పార్టీ శ్రేణులు చిన్న చిన్న విషయాలకు గొడవపడొద్దు. మన కూటమి ప్రభుత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ మూడు పార్టీలు కలిసి ముందుకెళ్లాలి. గత ప్రభుత్వ ఐదేళ్లలో పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. ఇంత ఆర్థిక నష్టం ఎప్పుడూ జరగలేదు. ఇలాంటి కష్ట సమయంలో మీరు తోడుగా ఉండాలి" అని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.

## అలాంటివి అస్సలు సహించను..

-మొదటిపేజీ తరువాయి

చుట్టిందని గుర్తుచేశారు. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని ఆదేశించారు. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

**గ్రూపు రాజకీయాలు వద్దు..**

జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందజేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలని.. పర్యటనల సంఖ్య ఇంకా పెరగాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని సూచించారు. ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని చెప్పారు. తాను ఈ విషయాన్ని చెబితే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వవద్దని తాను చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు.

**వివక్ష ఉండదు..**

సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదని సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నామని అన్నారు. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వైసీపీ నేతలను దరిచేరనివ్వద్దని చెప్పారు. నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నామని అన్నారు. పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని తెలిపారు. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన నేతల వివరాలను నామినేటెడ్ పదవుల కోసం అందజేయాలని కోరారు. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తామని మాటిచ్చారు. రాష్ట్రం వ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు చైర్మన్‌లను నియమిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**నామినేటెడ్ పదవులపై చర్చ..**

'నామినేటెడ్ పదవుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి. అన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నాం. పదవులు తీసుకున్నట్లు కాదు... ఎన్నికల్లో ప్రభావం చూపించాలి. మొదటిసారే పదవులు రాలేదని అనుకోవద్దు.. రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలినవారికి అవకాశాలు కల్పిస్తాం. ఇప్పటికే పదవులు తీసుకున్న వారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలి. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన మనం అందించాలి' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**ఆ పథకంపై ఫోకస్ పెట్టాలి..**

'సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడం మన విధానం. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి గ్రామంలో అమలు చేసేందుకు ఎమ్మెల్యేలు, నేతలు చొరవ తీసుకోవాలి. 2 కిలోవాట్ల రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు రూ.20 వేల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అదనంగా అందిస్తాం. కేంద్రం ఇచ్చే రాయితీతో కలిపి బీసీలకు రూ.80 వేల మేర రాయితీ వస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తాం. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వేల రూఫ్‌టాప్‌ల ఏర్పాటే లక్ష్యంగా పెట్టుకోవాలి. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంట్‌లో మీ నియోజకవర్గ సమస్యలను లేవనెత్తి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకుని ప్రజాప్రతినిధులు ముందుకెళ్లాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు.

## 'సకల శాఖ మంత్రి నారా లోకేష్'

-మొదటిపేజీ తరువాయి

పథకాలపై చంద్రబాబు బొమ్మలు లోకేశ్‌కు కానరాలేదా?. కూటమి పాలనలో పాఠశాల విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారు. రాష్ట్రంలో విద్యారంగం ప్రోత్సాహకంలో విద్యాశాఖ మంత్రిగా లోకేష్ పాత్ర లేదు. వైఎస్సార్‌సీపీ హయాంలో హయ్యర్ ఎడ్యుకేషన్‌ను క్వాలిటీతో అందించాం. కూటమి పాలనలో వర్సిటీ వైస్ ఛాన్సలర్లను భయపెట్టి రిజైన్ చేయించారు. ఇదేనా విద్యా వ్యవస్థను నడిపించే తీరు" అంటూ మేరుగ నాగార్జున ప్రశ్నించారు. "విద్యాశాఖ మంత్రిగా లోకేష్ విద్యా వ్యవస్థలో ఏమైనా మార్పులు తెచ్చారా?. మేము తెచ్చిన సంస్కరణలను తొలగించడం తప్ప ఇంకేమీ చేయలేదు. అంబేద్కర్ ఆశయాలను చంద్రబాబు ప్రభుత్వం నీరు గార్చింది. జగన్ తెచ్చిన మార్పులను చూసి ఇతర రాష్ట్రాలే మెచ్చుకున్నాయి. కానీ అసెంబ్లీలో చంద్రబాబు, లోకేష్ వెకిలి మాటలు మాట్లాడుతున్నారు. నాలుగుసార్లు సీఎం అయిన చంద్రబాబు ప్రభుత్వ స్కూళ్లను బాగు చేశారా?. ఇంగ్లీషు మీడియం, టెక్నాలజీ అభివృద్ధి, పిల్లలకు యూనిఫాం, షూస్ కూడా ఎందుకు ఇవ్వలేక పోయారు? ..పిల్లల పుస్తకాలు, రేషన్ సరుకులు, కుట్టు మిషన్లు, సైకిళ్లు, శ్మశానాలతో పాటు అప్పడాలు మీద కూడా చంద్రబాబు ఫోటోలు వేశారు. యూనివర్సిటీలో క్వాలిటీ చదువులు చెప్పించాం. అలాంటి యూనివర్సిటీలోని 17 మంది వైస్ ఛైర్మన్లను బెదిరించి రాజీనామాలు చేయించారు. 9 నెలలపాటు వీసీలు లేకుండానే యూనివర్సిటీలను నడిపిన నీచ చరిత్ర ఈ ప్రభుత్వానిది. టీడీపీ నేతల పుట్టినరోజులు, వర్థంతి కార్యక్రమాలను నిర్వహించిన నీచ చరిత్ర చంద్రబాబుది. చివరికి క్లాసు రూముల్లో పార్టీ సభ్యత్వాలను నమోదు చేసిన నీచ చరిత్ర టీడీపీది. మీ అవసరాలకు యూనివర్సిటీలను వాడుకున్నారేగానీ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏ మంచి ఐనా చేశారా?. ఇప్పటికైనా జగన్ తెచ్చిన సంస్కరణలను అమలు చేయాలి. పేద విద్యార్థులకు నాణ్యమైన చదువులు చెప్పించాలి" అని మేరుగు నాగార్జున డిమాండ్ చేశారు.

## బాబుపై కేడర్ గుర్రు...లోకేశ్ తో షేర్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విషయంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నట్లు కనపడుతుంది. ఆ పార్టీ సోషల్ మీడియా లో పోస్టులు చూస్తుంటే ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. చంద్రబాబు నాయుడు బీజేపీకి మరింత లొంగిపోవాల్సిన అవసరం ఏముందని పలువురు ముఖ్య కార్యకర్తలు కూడా ప్రశ్నిస్తున్నారు. అందుకు ప్రధాన కారణం సోము వీర్రాజును ఎమ్మెల్సీగా ఎంపిక చేయడమే. బీజేపీ సభ్యుడే అయినప్పటికీ తమ మద్దతు లేకపోతే బీజేపీ కనీసం ప్రతిపాదనకు అవసరమైన సంఖ్యాబలం కూడా లేదన్నది కార్యకర్తల వాదన. అలాంటి సమయంలో గతంలో తమపై వ్యతిరేకంగా వ్యవహరించిన సోము వీర్రాజును ఎమ్మెల్సీగా ఎంపిక చేస్తుంటే ఎందుకు ఊరుకున్నారని ప్రశ్నిస్తున్నారు. నిజానికి ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసే ముందు చంద్రబాబు నాయుడు ఈ నెలలో ఢిల్లీకి వెళ్లి వచ్చారు. అక్కడ అమిత్ షాను కలసి వచ్చారు. అప్పుడే సోము వీర్రాజు పేరు వచ్చినట్లు చెబుతున్నారు. అయితే చంద్రబాబు నాయుడు ఒకింత అభ్యంతరం చెప్పినప్పటికీ తమ పార్టీ వ్యవహారమని, ఇందులో తమకు సహకరించాలని అమిత్ షా కోరడంతో చంద్రబాబు తప్పనిసరి పరిస్థితుల్లో అంగీకరించాల్సి వచ్చిందని ముఖ్య నేతలు చెబుతున్నప్పటికీ కార్యకర్తలు మాత్రం వినడం లేదు. సోము వీర్రాజును చంద్రబాబు వ్యతిరేకిగానే తాము భావిస్తామని, ఆయన పదవి నుంచి తొలగిన తర్వాత మాత్రమే కూటమి ఏర్పడిందన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. రాజధాని అమరావతికి కూడా నాడు వ్యతిరేకంగానే సోము వీర్రాజు పావులు కదిపారని, అప్పుడు చలో అమరావతికి పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చినా సోము వీర్రాజు కేంద్ర నాయకత్వంతో చెప్పి దానిని సమర్థంగా అడ్డుకోగలిగారన్న కామెంట్స్ కూడా వినపడుతున్నాయి. పైగా చంద్రబాబు వల్లనే ఏపీలో బీజేపీ బలోపేతం కాలేదన్న సోము వీర్రాజు కామెంట్స్ తో కూడిన వీడియోలు కూడా పోస్టు చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తికి సహకరించాల్సిన అవసరం ఏముందని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. దీనివల్ల పార్టీ కార్యకర్తల్లోనే కాదు ఓటు బ్యాంకు గా ఉన్న జనంలో కూడా కొంత అసంతృప్తి ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఇలాగే కొనసాగితే ఇంకెంత మందికి అవకాశాలు ఇస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. కేంద్రానికి మన అవసరం ఎంత ఉందో తెలియంది కాదని, అలాగే మనకూ కేంద్ర ప్రభుత్వం అవసరం ఉందని, అంత మాత్రాన లొంగిపోవడం ఎందుకని తెలుగుతమ్ముళ్లు ప్రశ్నిస్తున్నారు. ఈరోజు సోము వీర్రాజు వస్తారు. రేపు జీవీఎల్ వస్తారు. ఎల్లుండి విష్ణువర్థన్ రెడ్డి రారన్న గ్యారంటీ ఏముందంటూ చంద్రబాబును క్యాడర్ ను నిలదీస్తుండటంతో నేతల నుంచి అధినాయకత్వం వరకూ తలలు పట్టుకుంటున్నారు. కేవలం నిధుల కోసం కేంద్రం వద్ద చేతులు కట్టుకుని కూర్చుకునే కంటే అభ్యంతరం చెప్పి మరొకరికి అవకాశం ఇప్పించి ఉంటే బాగుండేదని సూచించారు. మరికొందరు ఒక అడుగు ముందుకేసి చంద్రబాబు బీజేపీ చేతిలో బందీగా తయారయ్యారంటూ కూడా కామెంట్స్ పెడుతున్నారు. ఇది పార్టీ నాయకత్వానికి ఇబ్బందికరంగా మారిందనే చెప్పాలి. మంత్రి నారా లోకేశ్ కు ఎక్కువ మంది క్యాడర్ తమ మనసులో బాధను చెప్పుకుంటుండటం విశేషం.

# సంపాదకీయం

## పర్యావరణంపై నేతల నిర్లిప్తత

ప్రజలలో పర్యావరణం పట్ల పెరుగుతున్న స్పృహను ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ప్రతిబింబిస్తున్నాయి. అధికారంలో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా ఎందుకు ఓటు వేశారని పోల్‌స్టర్లు ప్రజలను అడిగినప్పుడు ఢిల్లీ గుండా వెళ్ళే 22 కి.మీ. పొడవునా యమునా నదిలో కాలుష్యం ప్రధాన సమస్యగా పేర్కొన్నారు. ఆ తర్వాత విషపూరిత వాయు కాలుష్యం, ఢిల్లీలో పేరుకుపోయిన చెత్తలను ప్రధాన సమస్యలుగా ప్రజలు ప్రస్తావించారు. ఇప్పటివరకు, పర్యావరణ సమస్యలు రాజకీయ పార్టీల మేనిఫెస్టోలలో మాత్రమే కనిపిస్తూ వచ్చాయి. కానీ బహుశా దేశంలో మొదటి సారిగా ఢిల్లీ ఎన్నికల్లో ఆయా సమస్యలపై ప్రజలు గళం విప్పారు. ఈ ప్రజా చైతన్యం దేశ పర్యావరణ వ్యవస్థలో తగు మార్పుకు దారితీస్తుందని ఆశిద్దాం. అయితే, మన ప్రభుత్వాలు, రాజకీయ నేతలు పర్యావరణ సమస్యలను పట్టించుకోవడం లేదని చెప్పలేం. అయినా ఈ సమస్యలు రోజురోజుకూ మరింత తీవ్రతరం ఎందుకు అవుతున్నాయో గమనించని పక్షంలో ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రయోజనం ఉండదు. ఉదాహరణకు ఢిల్లీ యమునా కాలుష్యాన్ని తీసుకోండి. ఇప్పుడు ఢిల్లీలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం యమునా నది ప్రక్షాళన గురించి దృష్టి సారిస్తున్న సమయంలో ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలి. గతంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యమునా నదిని శుభ్రపరచడం గురించి తీవ్రంగా ఆలోచించలేదని చెప్పలేం. మురుగునీటి కాలువగా మారిన నదిని శుభ్రం చేయాలనే ఉద్దేశం అన్ని ప్రభుత్వాలు వ్యక్తం చేశాయి. పైగా, అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా నిధులు ఖర్చు చేశాయి. అధికారిక అంచనా ప్రకారం, 2017 నుండి 2021 మధ్య నాలుగు సంవత్సరాలలో రూ. 6,500 కోట్లు ఖర్చు చేశారు. ఇది చాలా పెద్ద మొత్తం. కాబట్టి, పర్యావరణం ప్రభుత్వ నిబద్ధత లేదా నిధుల గురించిన సమస్య కాదని గ్రహించాలి. పైగా, నదిని శుభ్రం చేయడానికి ఒక ప్రణాళిక ఉంది. ఇది ఢిల్లీ గురించి కాబట్టి, సుప్రీం కోర్టు నుండి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వరకు దాదాపు ప్రతి కోర్టులో ఈ కార్యాచరణ ప్రణాళికను సమీక్షించడానికి క్రియాశీల కేసులు ఉన్నా యి. ప్రతి నెలా, రాష్ట్ర ప్రభుత్వం ఒక నివేదికను శ్రద్ధగా తయారు చేసి కోర్టులలో దాఖలు చేస్తున్నది. కాబట్టి కొత్త ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన తర్వాత గత ప్రభుత్వం ఏమీ చేయలేదని లేదా ఎవరూ పట్టించుకోలేదని భావించకూడదు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రదర్శించిన వాక్చాతుర్యం అధికారంలోకి వచ్చిన తర్వాత అవసరమైన, కీలకమైన పరిగణించదగిన చర్యలకు పనికిరాదని గ్రహించాలి. నిధులు, ఆసక్తి, కార్యాచరణ ప్రణాళిక ఉన్నప్పటికీ, నది స్థితిలో స్పష్టంగా ఎందుకు మార్పు రావడం లేదో గ్రహించాలి. ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ దాఖలు చేసిన నెలవారీ నివేదికల ప్రకారం, చాలా నెలల్లో, నది నీటి నాణ్యత, పల్లా వద్ద నగరంలోకి ప్రవేశించేటప్పుడు లేదా వజీరాబాద్ వద్ద నీటిని తీసుకునే ప్రదేశం నుండి చాలా బాగుంటుంది. కానీ ఢిల్లీ గుండా దాని 22 కి.మీ ప్రయాణంలో కొన్ని కిలోమీటర్లలోనే అది చనిపోతుంది. వాస్తవం ఏమిటంటే, అది ప్రభావవంతంగా ఉండేలా కార్యాచరణ ప్రణాళికను తిరిగి రూపొందించాల్సిన అవసరం ఉంది. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సిఎస్ఇ) డైరెక్టర్ జనరల్ సునీతా నరైన్ ఇటీవల పర్యావరణం, అభివృద్ధి అంశాలపై రాసే భారతదేశానికి చెందిన జర్నలిస్టుల వార్షిక సమావేశం అనిల్ అగర్వాల్ డైలాగ్ 2025లో మాట్లాడుతూ, మన దేశంలో పర్యావరణ నిర్వహణ ఖరీదైనది, సమ్మిళితం కానిదని విచారం వ్యక్తం చేశారు. మనం 2025లో ముందుకు సాగుతున్న కొద్దీ మంచి, చెడు వార్తలు ఉన్నాయి. శుభవార్త ఏమిటంటే పర్యావరణ స్పృహ పెరిగింది. 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన యమునా, వీధుల్లో చెత్త వంటి అంశాలపై ఓటర్లు ఆందోళన చెందుతున్న సమస్యలని వెల్లడైంది. ప్రభుత్వాలు పర్యావరణం కోసం కార్యక్రమాలను ప్రకటించాల్సి వచ్చింది అని ఆమె చెప్పారు. మరోవంక, రైతులు తమ నేల, నీటి గురించి శ్రద్ధ వహించడంబీ పరిశ్రమలకు ఎటువంటి సంఘర్షణలు లేకుండా వనరుల భద్రత అవసరమని గుర్తించడం జరుగుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. అయితే, మనం తగినంత ప్రతిష్ఠాత్మకం కాని కార్యక్రమాలుబీ బలహీనమైన సంస్థలుబీ ఖరీదైన సమ్మిళితం కానీ పర్యావరణ నిర్వహణ మార్గంతో నిండి ఉన్నాం అని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సిఎస్ఇ విడుదల చేసిన “2025 స్టేట్ ఆఫ్ ఇండియాస్ ఎన్విరాన్‌మెంట్” నివేదిక ప్రకారం భారతదేశం నగరాల్లో 42 నగరాలు ప్రపంచంలోని 50 అత్యంత కలుషిత నగరాల్లో ఒకటిగా ఉన్నాయి. మన దేశంలోని మున్సిపల్ పాలన భారీ వైఫల్యాన్ని ఈ అనేకులు సూచిస్తున్నాయి. సూరత్, ఇండోర్ వంటి నగరాల విజయవంతమైన నమూనాలు ఉన్నప్పటికీ దేశంలో అత్యధికంగా నగరాలు పాలనా వైఫల్యానికి చిహ్నాలుగా మిగిలాయి. కాలక్రమేణా, నీటి సమస్యలు మరింత దిగజారిపోతున్నాయి. నీటిని పొదుపుగా మార్చాలని మనం గుర్తించాలి. మొత్తం నీటి సరఫరాను జాతీయం చేసి రేషన్ చేయాలి లేదా నీటికి తగినంత ధర నిర్ణయించాలి అని ప్రణాళిక సంఘం మాజీ డిప్యూటీ చైర్మన్ మాంటెక్ సింగ్ అహ్లువాలియా సూచించారు. పరిశ్రమల విషయంలో కాలుష్యం, మురుగునీటి అంశాలపై ఎటువంటి రాజీ ఉండకూడదని ఆయన తేల్చి చెప్పారు. చిన్నవి లేదా పెద్దవి అనే దానితో సంబంధం లేకుండా కాలుష్య కారకం చెల్లించాలని సూచించారు. ఢిల్లీ కాలుష్యం విషయంలోనే మురుగు నీటి శుద్ధి కర్మాగారాల (ఎస్‌టిపిలు) నిర్మాణాన్ని ట్రాక్ చేయడంపై మాత్రమే కాకుండా, అడ్డగించి శుద్ధి చేయడానికి తీసుకున్న మురుగునీటి పరిమాణంపై కూడా దృష్టి పెట్టాలి. అంటే ఢిల్లీలోని పెద్ద ప్రాంతాలు భూగర్భ, నీటి వ్యవస్థలకు అనుసంధానించబడలేదని గుర్తించాలి. ఇక్కడ, పీపేజ్ నిర్వహణ కోసం ప్రజలు డీస్లడ్జింగ్ ట్యాంకర్లపై ఆధారపడటం తప్ప వేరే మార్గం లేదు. అయితే, ప్రజలు తమ సొంత మురుగునీటిని నిర్వహించుకుంటారు. దాని వల్లన మురుగునీటి పైపులైన్లను నిర్మించడం, పునరుద్ధరించడం, వాటిని అనుసంధానించబడని ప్రాంతాలకు విస్తరించడంలో ప్రభుత్వం పెట్టుబడి పెట్టవలసిన అవసరం ఉండదు. నగరాలు విస్తరిస్తున్న కొద్దీ వీటి సంఖ్య పెరుగుతోంది. జిపిఎస్ ట్యాంకర్ కదలికను పర్యవేక్షించడానికి ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి. మరోవంక, ఉపయోగించిన నీరు, బురదను తిరిగి ఉపయోగించుకునేలా డీస్లడ్జ్ చేయబడిన పదార్థాన్ని ట్రీట్‌మెంట్ పాయింట్లకు తీసుకెళ్లడం ముఖ్యం. ‘శుద్ధి చేసిన’ మురుగునీటిని కాలువల్లోకి విడుదల చేయకుండా, అనధికారిక ప్రాంతాల నుండి శుద్ధి చేయని మురుగు నీటితో కలిపేలా ప్రణాళిక నిర్ధారించాలి. శుద్ధి చేసిన మురుగునీటిని పూర్తిగా తిరిగి ఉపయోగించే విధంగా రీసైకిల్ చేయాలి. ప్రస్తుతం, ఢిల్లీ ఆర్థిక సర్వే ప్రకారం, శుద్ధి చేసిన మురుగునీటిలో 10 శాతం కంటే తక్కువ మాత్రమే తిరిగి ఉపయోగిస్తున్నారు. చాలా ఎస్‌టిపిలు నది ఒడ్డున లేకపోవడంతో శుద్ధి చేసిన మురుగునీటిని నదికి శుద్ధి చేయని మురుగు నీటిని తీసుకువెళ్ళే అదే కాలువలలోకి విడుదల చేస్తున్నారు. దీని ప్రభావం నీటి నాణ్యతపై పడుతుంది. ప్రస్తుతం యమునా నది నుండి నీరు తీసుకొని, మురికి నీటిని తిరిగి ఇస్తున్నాం. తిరిగి నీరు మాత్రమే నదిలో ప్రవహించే విధంగా నీటి శుద్ధి ప్రణాళికలు ఉండాలి. కేవలం ఢిల్లీలో మాత్రమే కాదు అన్ని నగరాలు ఆ విధమైన ప్రణాళికలను అనుసరించాలి. అదే విధంగా పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణకు వృత్తాకార విధానం వనరుల పరిరక్షణ, కార్బన్ ఉద్గారాల తగ్గింపులో పరివర్తనాత్మక పాత్ర పోషిస్తుందని ఈ నివేదిక వెల్లడిస్తుంది. ‘గుడ్ ప్రాక్టీసెస్ ఇన్ ఇండస్ట్రియల్ వేస్ట్ సర్క్యులారిటీ’ అనే నివేదిక 2030 నాటికి 750 మిలియన్ టన్నుల పారిశ్రామిక వ్యర్థాలను తిరిగి ఉపయోగించుకునే సామర్థ్యాన్ని ప్రస్తావించింది. 450 మిలియన్ టన్నుల కంటే ఎక్కువ సహజ వనరులను ఆదా చేస్తుందని, 50-60 మిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్ సమానమైన వ్యర్థాలను తొలగిస్తుందని తెలిపింది. వృత్తాకార ఆర్థిక సూత్రాలను అవలంబించడం వల్ల పారిశ్రామిక కార్యకలాపాల పర్యావరణ ప్రభావాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అది కనుగొంది. పరిశ్రమలు భారతదేశ జిడిపిలో 30 శాతానికి పైగా దోహదం చేస్తాయి. సహజ వనరులను గణనీయంగా వినియోగించేవి, యు వ్యర్థాలను ఉత్పత్తి చేసేవి కావడంతో అవి కాలుష్యం, కార్బన్ ఉద్గారాలకు కూడా ప్రధాన వనరులు అని సునీతా నరైన్ తెలిపారు. మరోవంక, 2030 నాటికి ఐక్యరాజ్యసమితి భూమి క్షీణత ఎజెండాను నెరవేర్చడానికి, 77 జిల్లాల (వీటిలో 70 శాతం తూర్పు, దక్షిణ భారతదేశంలో ఉన్నాయి) భూమి కోతపై భారతదేశం జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని నేచర్‌లో ప్రచురించబడిన 2025 శాస్త్రీయ నివేదిక పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా భూమి క్షీణిస్తోంది. ఈ భూమి కొత్త పంట భూములు, పొడి భూములు, చిత్తడి నేలలు, అటవీ, గడ్డి భూములతో అనుసంధానించిన జనాభాలో దాదాపు

# పతనావస్థలో ప్రజాస్వేచ్ఛ



తన ఇస్లాం వ్యతిరేకతను తెలపడానికి ఇరాకీ వలసజీవి సల్వాన్ మోమికాను భావప్రకటన స్వేచ్ఛను గౌరవిస్తూ స్వీడన్ పోలీసులు 2023లో అనుమతించారు. అతను స్వీడన్ సెంట్రల్ మసీదు బయట ఖురాన్‌ను కాల్చాడు. 29 జనవరి, 2025న మోమికాను రాజధాని స్టాక్‌హోంలో చంపారు. ఈ హత్యలో విదేశీ ప్రభావం ఉండచ్చని ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్ అన్నారు. ఉప ప్రధాని ఎబ్బా బుష్ ఈ హత్యను ఖండించారు. ఇది మా పారదర్శక ప్రజాస్వామ్యానికి ముప్పన్నారు. నిందితులను అరెస్టుచేశారు. ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో స్వీడన్ రాయబారి కార్యాలయం ముందు నిరసన తెలిపారు. స్వీడన్ రాయబారిని నగరం నుంచి బహిష్కరించారు. ఇది 1988లో ‘సైతాను శ్లోకాలు’ నవల రాసినందుకు కక్షతో సల్మాన్రష్డీ పై 2022లో ఇరాన్ హత్యా ప్రయత్నం లాంటిది. స్వేచ్ఛావాద స్వీడన్ సమాజంలో భావప్రకటన స్వేచ్ఛలో భాగమైనా మతద్వేషం అపాయమని, దాన్ని హింసతో అరికట్టాలని భావించారు. ఖురాన్ దహన నేరానికి స్వీడన్ రాజ్యం శిక్షించే ముందు మోమికాను చంపారు. ఫిబ్రవరి 4 న మరో నిందితుడు సల్వాన్ నాజెమ్‌కు అప్పీల్ అవకాశంతో శిక్ష, 4 వేల క్రోనార్ల జరిమానా విధించారు. నిందితులు మతవిమర్శ పరిధి దాటారని కోర్టు వ్యాఖ్యానించింది. స్వీడన్ 20 వ శతాబ్దంలో మతనింద వ్యతిరేక చట్టాలను వదిలేసింది. కొన్నేళ్ళుగా స్కాండినేవియన్ దేశాల్లో మతోన్మాదం పెరిగింది. ప్రభుత్వాలు భావప్రకటన స్వేచ్ఛను నియంత్రించాయి. గతేడాది డెన్మార్క్ మతనింద నిరోధ చట్టాలను పునరుద్ధరించింది. స్వీడన్ మతవిద్వేష చట్టాలను అమలుచేస్తోంది. మత తాత్వికత, మత గ్రంథా లు, మత విమర్శలను అడ్డుకుంటోంది. ప్రపంచ మతవిద్వేష నియంత్రణ చట్టాలతో పోల్చితే స్వీడన్ శిక్షలు తక్కువ. ఇరాన్ లాంటి దేశాల్లో మత విమర్శకు మరణదండనే. ఇంగ్లండ్ నిఘాను పెంచింది. 1984 లో పెద్దన్న మిమ్ము గమనిస్తున్నాడని టివిలలో ప్రజలను హెచ్చరించింది. అంతర్జాల ఆగడాలపై తీవ్ర చర్యలతో 2024లో సామాజిక మాధ్యమాలను కట్టడి చేసింది. యుకె పౌరుడు మార్టిన్ ఫ్రాస్ట్ కూతురును పాలస్తీనాపై యుద్ధంలో ఇజ్రాయెల్ చంపింది. మోమికా హత్యకు నిరసనగా ఫ్రాస్ట్ ఖురాన్‌ను కాల్చాడు. అతనిపై ప్రభుత్వం విచారణ చేస్తోంది. మతవిద్వేష నియంత్రణ చట్టాలను ఇంగ్లండ్ 2008లో రద్దు చేసింది. ఖురాన్ ముస్లింల పవిత్ర గ్రంథం. దానిపై నీ ఇష్టా ప్రవర్తన వారికి తీవ్ర బాధను కలిగిస్తుంది. మనది సహనశీల దేశం. అయినా ఖురాన్ దహనాన్ని సహించదు అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. నాజీలు ఆర్యేతర మత సాహిత్య, చరిత్ర పుస్తకాలను కాల్చిన పక్షపాత ధోరణి ఖురాన్ ప్రతుల దగ్ధంలో కనిపిస్తుంది. నాజీలు కాల్చిన పుస్తకాలు, భవనాలు, తీసిన ప్రాణాలు యూదులవి. ఇస్లాం- ద్వేషంతో ఇస్లామేతరులు కాలుస్తున్న పుస్తకాలు వారివే. కూలుస్తున్న మసీదులు, చర్చిలు, కట్టడాలు దేశచారిత్రక సంపద. బైబిల్, గాంధీ, అంబేద్కర్ విగ్రహాల అపవిత్రం, సంఘ్ జాతీయ పతాకాన్ని అవమానించడం ఉన్మాదాలే. ఏ ప్రేరణతో చేసినా ఆక్షేపణలే. ఉదారవాద సమాజాలు అపచారాలను నేరమయం చెయ్యవు. ప్రతి ప్రత్యామ్నాయ చర్యా సంఘ్ మనోభావాలను ‘నొప్పించినట్లు’ ఇతరుల ప్రతి చర్యా కొందరి అవమానం. మత భక్తులకు సమాజ చర్యలు తమ నమ్మకాల, గ్రంథాల, మతచిహ్నాల భంగాలు. మతచర్యలు నాస్తికులకు అస్తవ్యస్తమే. ఒక జాతీయతకు మరొక జాతీయత నియమప్రవర్తనలు అగౌరవాలు. స్త్రీ పురుషులకు పరస్పర అసభ్యకర సంభాషణలు అభ్యంతరాలు. పురుషాధిపత్య హాస్యాలు స్త్రీల అవమానాలు. ఇవన్నీ సమాజంలో ఉదార రహిత, అసహన భాగాలు. విస్తృతంగా అనువర్తించే విద్వేష నియంత్రణ చట్టాలు హాస్యం, కళాత్మకత, సృజనాత్మకత, చర్చలేని ఆధిపత్యానికి దారితీస్తాయి. ద్వేషపూరిత, అవమాన ఉపన్యాసాల నియంత్రణ చట్టాలను కొందరి భావాలను నిరోధించడానికే ఉపయోగిస్తారు. ఐరోపా దేశాల్లోనూ ఇప్పుడు ముస్లిం వ్యతిరేక కార్యక్రమాలు పెరిగాయి. ఆ ప్రభుత్వాల ముస్లిం వ్యతిరేక మద్దతును పారదర్శక, ప్రజాస్వామ్య సమాజాలు సమర్థించవు. విద్వేష నియంత్రణ చట్టాలను మైనారిటీల, అణగదొక్కబడిన వర్గాల నోర్లు మూయించడానికి వాడిన ఉదంతాలు చరిత్రలో ఉన్నాయి. నియంత్రణ చట్టాల పక్షపాతంతో ద్వేషం, అసహనం తలెత్తుతాయి. బాధితులకే అన్యాయం జరుగుతుంది. పీడితుల ప్రశాంత నిరసనల నిరాకరణతో అశాంతి, హింస, అసాంఘిక చర్యలు పెరుగుతాయి. సామాజిక విభేదాల, సంఘర్షణల నిలుపుదలకు వాక్ స్వాతంత్ర్యం తప్పనిసరని పరిశోధనలు నివేదిస్తున్నాయి. సామాజిక మాధ్యమాల, ఇంటర్‌నెట్, స్మార్ట్ ఫోన్ల యుగంలో పాలకవర్గ ఆధిపత్య నియంత్రణ, పాలితవర్గ పక్షపాతం, మత సామరస్యం అవసరం.

# పరిహారం వినియోగదారుని హక్కు!




వస్తువులు, సేవల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణం.. వీటికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనే హక్కును కలిగి ఉండటమే వినియోగదారుల యొక్క హక్కు అని అర్థం. 1962, మార్చి 15న అమెరికా దిగువ సభలో వినియోగదారు హక్కుల బిల్లును ప్రతిపాదించగా అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనడి అమెరికా ప్రజలకు మొదటిసారిగా నాలుగు వినియోగదారుల హక్కులు ప్రకటించాడు. 1972లో అంతర్జాతీయ వినియోగదారుల సంఘాల సంస్థ ప్రాంతీయ సంచాలకుడు అన్వర్ ఫజల్ మార్చి15 తేదీని ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా పరిగణించాలని తీర్మానించారు. దాంతో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 20 సంఘాలు, సంస్థలు 1973 మార్చి 15 ని వినియోగదారుల హక్కుల దినంగా పాటించాయి. భారత దేశంలో 1986లో వినియోగదారుల ప్రయోజనార్థం, వారి హక్కుల పరిరక్షణ కోసం వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం రూపొందించారు. భారత రాష్ట్రపతి ఆమోదంతో 1986 డిసెంబర్ 24న ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ చట్టం ప్రకారం వినియోగదారులకు ఆరు హక్కులు ప్రకటించింది. వినియోగదారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాదకారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు.. అవసరాలు తీర్చడమే కాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కు..అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగ దారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియజేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు..వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసు కోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం. ప్రాతినిధ్యం వహించే హక్కు..వినియోగ దారుల ఆసక్తిని, వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం. వినియోగదారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగదారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు.. వినియోగదారులు మోసానికి గురయినప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం. వినియోగదారుల విద్య హక్కు.. వినియోగదారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచు కోవడం, నైపుణ్యాలను పెంపొందించు కోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగదారులు హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోసపోతున్నారు. భారత ప్రభుత్వం 1989లో మార్చి 15వ తేదీని వినియోగదారుల దినోత్సవంగా ప్రకటించింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం మనం ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని మార్చి 15 న జరుపుకుంటున్నాం. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈ-కామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీనివల్ల చోటుచేసుకుంటున్నాయి. వినియోగదారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగిపోతున్నది. దీంతో వినియోగదారుల హక్కుల రక్షణ కోసం కొత్త చట్టాల ఆవశ్యకత ఏర్పడింది. 1986నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది ఈ 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసే వారు నిర్లక్ష్యంగా, మోస పూరితంగా వ్యవహరించి నప్పుడు కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రపంచంలోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020 జూలై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగ దారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావు లేని రీతిలో, శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా వేరు వేరు స్థాయిలలో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం. ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. (బి). కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం. ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. (సి). రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసే వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్ గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాల పరంగా క్వాసీ- జ్యుడీషియల్ యంత్రాంగంగా పని చేస్తాయి. జాతీయస్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం.. అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షను, పది లక్షల రూపాయల వరకూ జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్రస్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం లేదా రూ.25 వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 30 రోజులకు బదులుగా 45 రోజులుగా కాలవ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తో పాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగ దారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషిచేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేండ్లకు బదులు నాలుగేండ్లకు కుదించారు. గరిష్ఠ వయస్సు 65 ఏండ్లుగా నిర్ణయించారు. రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో, కళాశాల, విశ్వ విద్యాలయాల్లో పాఠ్య పుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగ దారుల విద్య, చట్టం ప్రాధాన్యం, అమలుపై గురించి తెలియ జేయాలి.


# కన్నుల పండుగగా కళ్యాణ మహోత్సవం

## ఏకాంబరేశ్వరుల కళ్యాణ మహోత్సవానికి తరలివచ్చిన భక్తులు

## కల్యాణాన్ని వీక్షించి పులకరించిన భక్తజనం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవికుమార్





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న కంచి కామాక్షి ఏకాంబరేశ్వరుల కళ్యాణ మహోత్సవం శుక్రవారం కన్నుల పండువగా జరిగింది. కంచి కామాక్షి ఆలయ కమిటీ ఛైర్మన్ , జిల్లా విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు, ఆలయ ధర్మకర్త సింహాద్రి ధనుంజయ రావు,కొండపల్లి సూర్యనారాయణ , కాకినాడ రాజారావు ఆధ్వర్యంలో పురోహితులు కూనపులి సూర్యనారాయణ మూర్తి , గన్నవరపు నాగేశ్వర శర్మ,కూనపులి విశ్వనాథ శర్మ , కూనపులి రామకృష్ణ శర్మ వేద మంత్రోర్చనల మద్య కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. విఘ్నేశ్వర పూజతో ప్రారంభించి 18 ద్రవ్యాలతో కంచి కామాక్షి అమ్మవారికి విశేషంగా అభిషేకం చేశారు. ఈ మహోత్సవంలో ఆమదాలవలస ఎమ్మెల్యే, పియూసి ఛైర్మన్ కూన రవికుమార్ పాల్గొని ఏకాంబరేశ్వరులను దర్శించుకున్నారు. ఈయనకు ఆలయ కమిటీ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. కళ్యాణ మహోత్సవం లో భాగంగా ముందుగా స్వామి , అమ్మవారిని కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. అనంతరం స్వామివారిని ,అమ్మవారిని ప్రత్యేక పూలతో అందంగా అలంకరించారు. శుభ ముహూర్త సమయాన మంగళ





వాయిద్యాలు , మేళ తాళాల నడుమ వేద మంత్రాలతో అర్చకులు జీలకర్ర బెల్లం కార్యక్రమాన్ని పూర్తి చేశారు. కల్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కళ్యాణం అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను, తలంబ్రాలను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే కూన రవికుమార్ కు సింహాద్రి ధనుంజయ రావు , కొండపల్లి సూర్యనారాయణ , కాకినాడ రాజారావు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , మేజర్ పంచాయతీ సర్పంచ్ రే గిడి లక్ష్మీ ,మండల మహిళా అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ , ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , ఏ.ఎం.సి మాజీ ఛైర్మన్ అన్నెపు రాము , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, దండా రవికుమార్ , మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు మద్దిల శ్రీనివాస రావు , కాలేపు శ్రీను , కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

## పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి ఆర్థిక స్వావలంబన సాధించాలి

## ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రతీ ఒక్క మహిళని పారిశ్రామికవేత్తలుగా ఎదిగి ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆమదాలవలస ఎమ్మెల్యే,పియూసి ఛైర్మన్ కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండలం కింతలి గ్రామంలో పి.ఎం.ఈ.జి.పి పథకంలో భాగంగా 8 లక్షల రూపాయలతో మూడు ఎంబ్రాయిడరీ , మగ్గం యూనిట్స్ ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీఎంఈజీపీ పథకంలో 35 శాతం సబ్సిడీతో రుణాలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలియజేశారు . మహిళలకు ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలు పథకాలు ఇస్తుందని వీటిని అందిపుచ్చుకోవాలని కోరారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి మరికొందరు మహిళలకు ఉపాధి అవకాశాలు ఇచ్చే స్థాయిలో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం పెద్దపేట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ ఎంపీడీవో మన్మథ రావు,వెలుగు ఎపీయంలు ఆర్ రామ మూర్తి , గురుగుబెల్లి శ్యామల రావు,మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, ఏ.ఎం.సి మాజీ ఛైర్మన్ అన్నెపు రాము , కింతలి సర్పంచ్ పైడి రాం ప్రసాద్ , ఎంపీటీసీ కూటి కుప్పల హనుమంతు రావు , సూర పవన్ , కూటి కుప్పల వెంకట అప్పలనాయుడు , కిల్లి రామారావు , మాజీ సర్పంచ్ ధవళ గణపతి రావు , మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుణ , అనూష , రాజేశ్వరీ, సీసీ లు ,వి. ఓ. ఏ లు ,మండల కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆదర్శనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణ

**- విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవికుమార్**

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ఉపాధ్యాయుడి నుండి రాష్ట్రపతి గా ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ రంగానికే కాకుండా యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచారని ఆమదాలవలస ఎమ్మెల్యే , పియూసి ఛైర్మన్ కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండలంకేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రిటైర్డు ఉపాధ్యాయులు పమ్మిన కూర్మారావు , ఎచ్చిన గోపాల రావు , పమ్మిన రమాదేవి ఏర్పాటు చేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి తో పాటు సామాజిక చైతన్యానికి సర్వేపల్లి ఎంతో కృషి చేశారని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ ను ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలన్నారు. కేవలం విషయ పరిజ్ఞానం మాత్రమే కాకుండా వ్యక్తిత్వ విలువలను ,విద్యార్థులను ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించేది గురువులే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , మేజర్ పంచాయతీ సర్పంచ్ రే గిడి లక్ష్మీ , మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ, మాజీ ఏ.ఎం.సి ఛైర్మన్



అన్నెపు రాము , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, ఎంపీటీసీ 2 అనకాపల్లి వాణి ,దండా రవికుమార్ , కాలేపు శ్రీనివాస రావు , మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు మద్దిల శ్రీనివాస రావు , ప్రధాన ఉపాధ్యాయులు పాలి శెట్టి వెంకట్రావు , ఎం.ఈ. ఓ లు రాజేంద్ర ప్రసాద్ , పట్నాన రాజారావు , ,పాలిశెట్టి సూర్యం , ఉపాధ్యాయులు మొగదాల రమణా రావు , కోరుకొండ విజయ్ కుమార్ , రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ నేతలో లోపల మదన

**ఎమ్మెల్సీ పదవులకు మించిన పదవి అధిష్టానం కేటాయించనుందా**

**గుండుమలకు సముచిత స్థానం దక్కేన**



మడకశిర మార్చి14 ప్రజా జ్యోతి:ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటు ఆశించి భంగపడిన వారికి ఒక్కొక్కరికి అధికార పార్టీ నామిటేడ్ పదవులు కేటాయించనున్నట్లు సమాచారం.సీటు కోసం ఏదానికైనా రెడీ అన్నట్టుగా వ్యవహరించి చివరకు అధిష్టానం ఒత్తిడి స్పష్టమైన హామీలతో వెనక్కి తగ్గిన నేతలకు కూటమి ప్రభుత్వం పదవులు కట్టబోతున్నట్లు ఆ పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామికు మాత్రం ఇప్పటి వరకు పదవులు దక్కలేదు. పార్టీలో అత్యంత కీలకంగా ఉన్న నేత లోలోపల మదన పడుతున్నారని వారి అనుచరులు చర్చించుకుంటున్నారు. వాస్తవానికి గడిచిన ఎన్నికల ముందు నుంచి తిప్పేస్వామి పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. పార్టీ బాధ్యతలు మోస్తూ చురుకైన పాత్ర పోషించారు.గత ఎన్నికల్లో సీటు ఆయనకు ఖాయమని వాతావరణం కూడా కనిపించింది. ఆయనకు సీటు ఇవ్వాలంటూ నియోజకవర్గంలో భారీ ర్యాలీలు కూడా జరిగాయి. చివరకు పార్టీ నేత చంద్రబాబు నారా లోకేష్ జోక్యంతో ఒక్క అడుగు వెనక తగ్గి పార్టీ కార్యక్రమాలు నిర్వహించారు.కానీ మడకశిర ఎస్సీ రిజర్వే కావడంతో ఆశించిన సీటు దక్కకపోవడంతో ఏకంగా స్వతంత్రంగా పోటీ చేసేందుకు కూడా సిద్ధమయ్యారు.ఇందుకు అనుగుణంగా భారీ బహిరంగ సభ సైతం నిర్వహించడంతో అధిష్టానం రంగంలోకి దిగి బుజ్జగించింది. అధిష్టానం ఆదేశాల మేరకు ప్రస్తుత ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించింది. దీంతో వెనక్కి తగ్గడమే కాకుండా ఎమ్మెస్ రాజుతో ఉన్న సన్నిహిత సంబంధాలను పార్టీ గెలుపునకు మాజీ ఎమ్మెల్సీ శక్తికి మించి కృషి చేశారనడంలో సందేహం లేదు. ఎమ్మెస్ రాజు కూడా తిప్పేస్వామి కృషితో 300 చిల్లర ఓట్లతో వైసిపి పై ఆదిక్యం సాధించారు. కొన్నేళ్ల క్రితం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తిప్పేస్వామికు టిడిపి అధిష్టానం బాధ్యతలు కట్టబెట్టారు. ఆయన వర్గాలు ఎమ్మెల్సీ పదవి వస్తుందని ఆశించినప్పటికీ రాకపోవడంతో ఆయన అభిమానులు నిరాశ చెందుతున్నారు. అధికారంలోకి రాగానే సముచిత స్థానం కల్పిస్తామంటూ అధినేత చంద్రబాబు సహ లోకేష్ కూడా హామీ ఇచ్చారని సహితులు చెబుతున్నారు. ఈ సంగతి కాస్త అటు ఉంచితే తిప్పే స్వామి కు ఇప్పటికీ పదవులు కట్టబెట్టకపోవడంతో జిల్లాలో సర్వత్ర చర్చ నడుస్తుంది. ఎమ్మెల్సీ పదవులకు మించిన పదవులు ఇంకేమ ఉంటాయో అంటూ వారి పార్టీ వర్గాలలో నోట వినిపిస్తుంది. ఈ నేపథ్యంలో అధిష్టానం పట్టించుకోవడంలేదని కొందరు అంటుంటే సముచితమైన పదవులు ఇచ్చే ఆలోచనలు భాగంగానే సందర్భం కోసం పార్టీ ఎదురు చూస్తుందని మరికొందరు వాదిస్తున్నారు. ఎమ్మెల్సీ సీట్లు ఎలాగో భర్తీ అయ్యాయి. కాబట్టి త్వరలో అధిష్టానం ప్రకటించే నామిటేడ్ పదవుల్లోనైన న్యాయం చేకూరుతుందని ఆయన వర్గాలు ఎదురుచూస్తున్నాయి. టిడిపి అధిష్టానం వీరి ఆశలను తుంచుతుందో నెరవేరుస్తుందో వేచి చూడాల్సిందే.

## భక్తి శ్రద్ధాలతో కదిరి పౌర్ణమి వేడుకలు



**మడకశిర,మార్చి14,ప్రజా జ్యోతి:** మడకశిర మండలం నీలకంఠాపురం ఆలయంలో శుక్రవారం కదిరి పౌర్ణమి వేడుకలు ఆలయ కమిటీ ఛైర్మన్ రఘువీర రెడ్డి ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధాలతో వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయాల్లో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి నిత్య పూజ నిర్వహించి పంచామృతాభిషేకం, అలంకార తిరుమంజనం, నిర్వహించారు. అనంతరం పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ స్వామి ఆలయంలో సత్యనారాయణ వ్రతం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అర్చకులు నీలకంఠాపురం కాలనీ నుంచి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఉత్సవ మూర్తిని గ్రామస్తులతో కలిసి మేళతాళాలతో ఊరేగింపు చేపట్టారు. తదుపరి మహా మంగళహారతి భక్తులకు తీర్థ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు అర్పించుకున్నారు.

## రథోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ



**మడకశిర,మార్చి 14 ప్రజాజ్యోతి:** మడకశిర మండలం సీ.కొడిగేపల్లిలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మ రథోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ రథోత్సవంలో ఆలయ కమిటీ సభ్యుల పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం తీసుకొని రథోత్సవంలో పాల్గొని రథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి రంగే గౌడ్, శ్రీనివాస్, పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీనివాస కళ్యాణానికి సీఎంకు ఆహ్వానం.

**మడకశిర,మార్చి 14 ప్రజా జ్యోతి:** ముఖ్యమంత్రి చంద్రబాబును ఉండవల్లి లోని తన నివాసంలో టీటీడీ ఛైర్మన్ కమిటీ సభ్యులు కలిశారు. తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఆధ్వర్యంలో అమరావతి ప్రాంతంలోని వెంకటపాలెంలో నిర్మించిన వెంకటేశ్వస్వామి వారి ఈ నెల15న అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్న శ్రీనివాస కళ్యాణానికి హాజరుకావాలంటూ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ను టీటీడీ బోర్డ్ ఛైర్మన్ డిఆర్ నాయుడు, బోర్డు సభ్యులు, ఎమ్మెస్ రాజు, తో కలిసి పలువురు టీటీడీ అధికారులు ఆహ్వానించారు.



# కాశి నాయన దేవస్థానం సంఘటనపై స్పందించిన బిజెపి నాయకులు

**బద్వేల్ మార్చి 14 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రశాంతమైన వాతావరణం, పచ్చని అడవి, నిత్యం అన్నదానం, రోజుకు వందలాదిగా భక్తులు కాశినాయన మహా క్షేత్రాన్ని దర్శించుకుంటూ ఉంటారు. ఇలాంటి పుణ్యక్షేత్రానికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడింది. ఫారెస్ట్ అధికారులు మరియు రెవిన్యూ అధికారులు తమ ఆధిపత్యాన్ని చూపించి కాశినాయన దేవస్థానంలోని అన్నదాన సత్రాలను కూల్చేయడం జరిగింది. ఈ విషయం గత పది రోజులుగా అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళింది. ఈ సంఘటనపై నారా లోకేష్ స్పందించి తన సొంత నిధులతో పుణ్యక్షేత్రాన్ని కావలసినటువంటి మౌలిక వసతులను కల్పిస్తానని ముందుకు వచ్చారు. బిజెపి సీనియర్ నాయకులు బొమ్మన సుబ్బరాయుడు ఈ సంఘటనను ఖండిస్తూ కేంద్ర పెద్దలు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆన%శీ% రామనారాయణ రెడ్డి స్పందించి వెంటనే దేవస్థానం కు సంబంధించినటువంటి ఏ విషయమైనా సరే మేము చర్యలు తీసుకునే దానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఇలా ప్రతి ఒక్కరూ స్పందించారు కాబట్టే జ్యోతి క్షేత్రానికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోకుండా ఆగింది. ఈరోజు బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో తెదేపా కార్యకర్తలు జ్యోతి క్షేత్ర సందర్శనకు వెళ్లారు. అదేవిధంగా బద్వేల్ బిజెపి సీనియర్ నాయకులు అసెంబ్లీ కన్వీనర్ బిజిబేముల భాస్కర్ రెడ్డి, సంజీవరెడ్డి,సుధాకర్ రెడ్డి, గుణశేఖర్ మరియు కొంతమంది సీనియర్ నాయకులు కూడా జ్యోతి క్షేత్రాన్ని సందర్శించారు. బద్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దర్మిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్ ఆధ్వర్యంలో పట్టణ కమిటీ



సభ్యులు, పట్టణ కమిటీ ఉపాధ్యక్షురాలు కటారి కిరణ్ కుమారి, బిజెపి సీనియర్ నాయకులు కుప్పాల నరసింహులు, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కటారి రామయ్య తదితరులు పాల్గొని జ్యోతి క్షేత్రంలో జరిగినటువంటి సంఘటన పైన వారు స్పందించారు. దేవస్థానాల జోలికి వస్తే చూస్తూ ఊరుకోబోమని భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని వారు తెలిపారు.

# ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే ఎన్డీయే ప్రభుత్వం లక్ష్యం

## రానున్న రెండు ఏళ్ళలోపు పాలకొల్లుకు మెడికల్ కాలేజి ఏర్పాటుకు కృషి చేస్తాము.

## రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.


**పాలకొల్లు. మార్చి 14. ప్రజా జ్యోతి ( కొట్టి రామం.)** గత ప్రభుత్వం వైద్యారంగాన్ని నిర్వీర్యం చేసి,నిరుపేదలు ఆరోగ్యానికి తూట్లు పొడిచారని,నిరుపేదలు, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన డయాలసిస్ కేంద్రాన్ని రాష్ట్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమం శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు,జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి,ఏపి స్వర్ణాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభిరామ్ లు సంయుక్తంగా ప్రారంభించారు. వందపడకల హాస్పిటల్, పాత హాస్పిటల్ ను వారు పరిశీలించారు.ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. డయాలసిస్ ఆసుపత్రి నందు అన్ని విభాగాలను పరిశీలించి, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ నేడు పాలకొల్లు నియోజక వర్గానికి రావడం, డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పాలకొల్లు అభివృద్ధి పనులు రాష్ట్రవ్యాప్తంగా అనుసరణీయం అన్నారు. వందపడకల హాస్పిటల్ ను పూర్తి చేసి ప్రారంభించుటకు, రానున్న రెండు ఏళ్ళలో పాలకొల్లుకు మెడికల్ కాలేజి ఏర్పాటుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మీ ఆసుపత్రిని చూస్తుంటే నిరుపేదల ఆశ్రమంగా అద్భుతంగా ఉందని, ఈ గొప్పతనం మీ మంత్రి రామానాయుడుదే అన్నారు. మంత్రి రామానాయుడు చేసిన అభివృద్ధి పనులను స్వయంగా చూశానని వాటిని మా నియోజకవర్గంలో అమలు చేసి ఎక్కువ పర్యాయములు శాసనసభ్యులుగా ఉండాలన్నదే నా కోరిక అని ఆయన అన్నారు. మా జిల్లాకు నీరు ఇవ్వాలని కోరితే పుష్కలంగా త్రాగు, సాగునీరు ఇచ్చిన అపర భగీరథుడు రామానాయుడన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంగా రానున్న ఐదు సంవత్సరాలలో వైద్య రంగంలో అనేక వినూత్న మార్పులను తీసుకువచ్చే దిశగా కార్యాచరణను రూపొందించి అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే క్యాన్సర్, కిడ్నీ, డయాబెటిస్, హైపర్ టెన్షన్ తదితర సర్వేలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం కాకుండా నిరంతరాయంగా పనిచేయడానికి అవసరమైన వైద్య, టెక్నికల్, తదితర సిబ్బంది టీమ్ లు ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది ప్రజలకు సేవ చేయవలసిన సామాజిక బాధ్యత మీపై ఉందని మర్చిపోకూడదన్నారు. .గత ప్రభుత్వం నాణ్యతలేని మద్యం సరఫరా కారణంగా 1300 శాతం కిడ్నీ వ్యాధిగ్రస్తులు పెరిగారని, ఎన్నో కుటుంబాలు చిధ్రం అయ్యాయని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.మూత్రపిండాల వ్యాధి నుండి ప్రజలను రక్షించేందుకు డయాబెటిస్, హైపర్ టెన్షన్ సర్వేలను చేస్తున్నామని, ముందే గుర్తించడం ద్వారా ముందస్తు వైద్యం అందించేందుకు వీలవుతుందన్నారు.హార్టు ఎటాక్ లను నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలను తీసుకుంటున్నామని, రూ 45 వేల రూపాయలు ఇంజక్షన్లు అన్ని పి హెచ్ సి లలో



అందుబాటులో ఉంచిన తొమ్మిది నెలల కాలంలో 2,200 మంది ప్రాణాలను కాపాడగలిగామని అన్నారు. ప్రస్తుత జీవనశైలి కారణంగా క్యాన్సర్ వంటి రోగాలను నిరోధించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు కోట్ల పది లక్షల మందికి వైద్య పరీక్షలు చేసామని, అవసరమైన వారికి వైద్య సలహాలు మందులను అందజేశామన్నారు.వైద్యం కారణంగా రాష్ట్రంలో ఒక్క ప్రాణం కూడా పోకూడదనే లక్ష్యంతో ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వైద్య రంగానికి అందించే సహాయములో ప్రధాన భూమిక పోషిస్తున్నారని తెలిపారు. వైద్యులు,సిబ్బంది కొరత లేకుండా రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున నియామకాలు చేపట్టడం జరుగుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆరోగ్యశాఖను భ్రష్టు పట్టించగా,నేడు ఎన్డీఏ సర్కారు పునర్జీవం పోసిందని అన్నారు.చంద్రబాబు నిరుపేద వర్గాలకు అన్ని రకాల వైద్య అందేలా రాష్ట్ర బడ్జెట్లో రూ. 19,264 కోట్లను కేటాయించిందని,నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు మంచి నాణ్యమైన,ఉచిత వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గత ప్రభుత్వం నిలిపివేసిన ఎన్టీఆర్ వైద్య సేవ,ఎన్టీఆర్ బేబీ కిట్స్ ను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించిందని అన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలకు ప్రైవేటు ఆస్పత్రులకు చెల్లించాల్సిన రూ రెండు వేల కోట్ల బకాయిల్లో ఇప్పటికే 1300 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించిందని అన్నారు.గత ఐదేళ్ల పాలనలో అమరావతి రాజధాని, పోలవరం వంటి ప్రాజెక్టులే కాదు, వైద్య రంగాన్ని పూర్తిగా విధ్వంసానికి గురిచేసిందని తెలిపారు.గత ప్రభుత్వం రద్దు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధిను పునరుద్ధరించి పేద మధ్యతరగతి వర్గాలకు వైద్యసాయంకు చంద్రబాబు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు.ఈ ప్రాంతాల ప్రజలకు డయాలసిస్ సేవలతో బహుళ ప్రయోజనాలు చేకూరనున్నాయని తెలిపారు. ఇప్పటివరకు డయాలసిస్ బాధిత రోగులు దూర ప్రాంతాలైన భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి తదితర దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చేదని అన్నారు.అది కూడా ఆస్పత్రి స్లాటు నిర్ణయించడంతో పగలు రాత్రి అనే తేడా లేకుండా వెళ్లడంతో ఇబ్బందులతోపాటు అధికంగా ఖర్చు చేయాల్సి వచ్చేదని అన్నారు.కొందరు రోగులు అయితే వారానికి రెండుసార్లు వెళ్ళవలసి వచ్చేదని, ఇకనుంచి ఇటువంటి బాధలు, అవస్థలు ఉండవు అని, పాలకొల్లులో డయాలసిస్ సెంటర్లో రోజుకు 15 మందికి సేవలు అందబోతున్నాయని తెలిపారు.అందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని ఐదు హిమో డయాలసిస్ మిషన్లతో పాటు ఐదు బెడ్ లు, వాటరు ప్లాంటు సిద్ధం చేసామన్నారు. వైద్య సేవలకు వైద్యులు, డయాలసిస్ టెక్నీషియన్, స్టాఫ్ నర్స్, ఏసిఎమ్ ఇతర సిబ్బంది ఉంటారని తెలిపారు.ఇప్పటికే డయాలసిస్ సేవలు పొందేందుకు 40 మంది వరకు రోగులు పేర్లు నమోదు చేసుకున్నారని,భవిష్యత్తులో మరింత పెరిగి డయాలసిస్ సెంటరు ద్వారా వైద్య సేవలు అందబోతున్నాయని మంత్రి రామానాయుడు తెలిపారు. ఏపి స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభి రామ్ మాట్లాడుతూ అధ్యాపక వృత్తిలో ఒకరు, సామాన్య కార్యకర్త నుండి ఒకరు ఇద్దరు నాయకులు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. స్వయం కృషితో రాజకీయంగా ఎదిగిన వ్యక్తులుగా, మచ్చలేని నాయకులుగా పేరు పొందిన మంత్రులు నిమ్మల రామానాయుడు,సత్య కుమార్ లతో వేదిక పంచుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.కోవిడ్ సమయంలో ఆసుపత్రులు ఎలా పని చేశాయో మీరంతా గుర్తు చేసుకోవాలని,తిరుపతి రుయా హాస్పిటల్ లో 30 మంది ఆక్సిజన్ దొరక చనిపోయారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన విధంగా 25 లక్షల రూపాయలతో యూనివర్సల్ హెల్త్ స్కీమ్ తీసుకు వస్తున్నామని దీనివలన ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయల ఆరోగ్య భీమా లభిస్తుందన్నారు.దేశంలో మరే ఇతర రాష్ట్రంలో లేని విధంగా ఈ స్కీమ్ ఉంటుందని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత ద్వారా కొన్ని కోట్ల మంది లబ్ధి పొ%శీ%దుతున్నారని అలాగే త్వరలోనే డిజిటల్ హెల్త్ కార్డ్ కూడా ప్రతి ఒక్క సిటిజన్ కి ఇవ్వబోతున్నామని తెలిపారు.చెత్త మీద పన్ను వేసిన చెత్త ప్రభుత్వం 30 వేల టన్నుల చెత్తని పాలకొల్లు పట్టణంలో వదిలి వెళ్లారని,
అతి త్వరలోనే ఇక్కడున్న 30 టన్నుల చెత్తని క్లియర్ చేసి ఆ భూమిని మంచి పార్క్ గా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు.ఏ రోజు కారోజు వచ్చిన చెత్తని వేస్ట్ ప్రాసెసింగు యూనిటు ద్వారా ప్రాసెస్ చేసి చెత్త నుంచి సంపద సృష్టిస్తామని త్వరలోనే ఒక మంచి వేస్ట్ ప్రాసెసింగు సెంటరును మేము పాలకొల్లు లో రామానాయుడు సారథ్యంలో నెలకొల్పుతామని పట్టాభిరామ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, మాజీ శాసనమండలి సభ్యులు అంగర రామ్మోహన్, ఇన్ చార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి.భానూనాయక్, డిసిహెచ్ డా.పి. సూర్యనారాయణ, తహశీల్దారు వై.దుర్గాకిషోరు, మున్సిపల్ కమీషనరు బి.విజయ సారథి, హాస్పిటల్ సూపరిటిండెంట్ డా.ఓ. రవికుమార్,జిల్లా బిజెపి అధ్యక్షులు అయినంపూడి శ్రీదేవి, నాయకులు గండేటి వెంకటేశ్వరరావు,పెచ్చెట్టి బాబు, బోనం చినబాబు,కోడి విజయభాస్కర్,ఉన్నమట్ల కబర్ధి, పెనుమత్స రామభద్రరాజు, యర్రంశెట్టి పద్మారావు, పాకా సత్యనారాయణ,రావూరి సుధ,గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, జక్కంపూడి కుమార్, కర్నేని రోజారమణి,ధనాని సూర్యప్రకాష్,బొప్పన హరికిషోర్,పీతల శ్రీనివాసు, ఆసుపత్రి వైద్యాధికారులు, టెక్నీషియన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రొళ్లలో వైభవంగా లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

**మడకశిర,మార్చి14,ప్రజా జ్యోతి:** రొళ్ళలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం వైభవంగా నిర్వహించారు.రోళ్ళ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 12 నుంచి ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా శుక్రవారం పెద్ద రథోత్సవం నిర్వహించారు.స్వామివారికి ఉదయం నుంచి సుప్రభాత సేవ ,రుద్రాభిషేకం, పంచామృత అభిషేకం, తదితర పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాన్ని వేద మంత్రోచ్చారణల మధ్య రథోత్సవంలో కూర్చోబెట్టారు.అశేష భక్త జన సమూహం మధ్య అరటి పండ్లు, బురుగులను చెల్లుతూ గోవింద నామ స్మరణాలతో రథాన్ని లాగారు.ఈ కార్యక్రమంలో కర్ణాటక నుంచి భక్తులు పోటెత్తారు.ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ రాజ్ కుమార్, స్థానిక ఎస్సై వీరాంజనేయులు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హఠాత్మరణం

**గుండెపోటు తో కన్నుమూసిన ప్రిన్సిపాల్ ఉదయలక్ష్మి**

**ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే కూన రవికుమార్ , మాజీ స్పీకర్ తమ్మినేని , ప్రజాప్రతినిధులు , కళాశాల సిబ్బంది**

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్ ఉదయ లక్ష్మీ (53) శుక్రవారం హఠాత్మరణం చెందారు. తన స్వగ్రామమైన ఏలూరు లో తన నివాసం లో జెండుపోటు కు గురి కావడంతో ఆమె కన్నుమూసారు. గుండె పోటుకు గురైన ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించేతప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సీనియర్ అధ్యాపకురాలి గా జోన్ 2 లో పనిచేసిన ఉదయలక్ష్మి పదోన్నతి పై పొందూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా విధులు చేపట్టారు. వివిధ కార్యక్రమాలను చేపడుతూ విద్యార్థులకు అవగాహన కల్పించి కళాశాల అభివృద్ధికి , విద్యార్థుల ఉన్నతికి ఆమె ఎంతగానో కృషి చేశారు. ఈమె మృతి పట్ల ఎమ్మెల్యే కూన రవికుమార్ , మాజీ స్పీకర్ తమ్మినేని సీతారం , తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ, ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు,మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ,వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు,వైకాపా మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు , మాజీ పి. ఎ.సి.ఎస్ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి ,ఎ.ఎం.సి మాజీ చైర్మెన్ బాడాన సునీల్ ,అనకాపల్లి రామకృష్ణ , ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది ప్రిన్సిపాల్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## ధర్మవరంలో వాటర్ సమస్య చాలా తీవ్రంగా ఉంది. దీనిపై అధికారులు పట్టించుకోవాలి

**ప్రత్తిపాడుప్రజా జ్యోతిరిపోర్టర్. వీరబాబు**
ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన ఏ ఒక్క స్థాయిలో అధికారం కూడా పట్టించుకోవడం లేదు.. ఆ పెద్ద ట్యాంకు సంబంధించిన పైపులైను పైపులైన్లు వారానికి రెండుసార్లు మరమ్మతులకుగురి కావడం వల్ల.. ధర్మవరం గ్రామంలో సగం జనాభా అందరూ కూడా ఈ పెద్ద ట్యాంకు పైన ఆధారపడి జీవిస్తున్నారు.. ఈ పెద్ద ట్యాంకు సంబంధించిన అండర్ గ్రౌండ్ పైపులైన్లు 2001 వ సంవత్సరంలో వేసిన పైప్ లైన్లు.. అప్పుడు చేసిన పైపులు సిమెంట్ పైపులు... ఆ పైపులు యొక్క జీవితకాలం అయిపోవడం వల్ల ప్రతి వారానికి రెండుసార్లు ఈ వాటర్ యొక్క ఫోర్స్ తట్టుకోలేక మరమ్మతులకు గురవి పైపులు పగిలిపోతున్నాయి... మొన్న పోయిన శుక్రవారం నాడు ఎన్నోసార్లు కంప్లైంట్ ఇవ్వగా దానిమీద స్పందించి ఆ ...సిమెంట్ పైప్ లైన్ బాగు చేశారు. మళ్లీ నిన్నటి రోజున ఇంకో కొంత దూరంలో అదే పైపులైను పగిలిపోవడం జరిగింది... ఈ పైపులేని పూర్తిగా పాడైపోవడం వల్ల... ఆ పైపులైన్లుఅధికారులు పరిశీలించి కొత్త పైపులను వేయవలసిందిగా కోరుచున్నామ... ఈ వేసవిలో ధర్మవరంలో దాహం కేకలు లేకుండా చూస్తారని కోరుచున్నాము..



## కాశీనాయన ఆశ్రమంలో కూల్చిన కట్టడాలను ప్రభుత్వమే పునః నిర్మించాలి.

**బద్వేల్ మార్చి 14 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం. కాశినాయన మండలం జ్యోతి క్షేత్రం లో ప్రభుత్వం కూల్చి వేసిన కట్టడాలను ప్రభుత్వమే నిర్మించాలని సిపిఎం డిమాండ్ చేసింది. నేడు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, కడప జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్, కార్యదర్శి వర్గ సభ్యులు వి.అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు కె. శ్రీనివాస రెడ్డి లతో కూడిన సిపిఎం బృందం కాశి నాయన క్షేత్రం లో పర్యటించారు. ఈ సందర్భంగా గత వారం రోజులుగా దశల వారీగా కూల్చివేసిన కట్టడాలను పరిశీలించి, ఆశ్రమ పెద్దలతో చర్చించారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ కరువు ప్రాంత రైతుల సహాయంతో మూడు దశాబ్దాలుగా నిర్వహిస్తున్న ఆశ్రమ కట్టడాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వ అటవీశాఖ కూల్చివేశారన్నారు. తెలుగుదేశం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత డిసెంబర్ నెలలో ఇచ్చిన ఆదేశాలతోనే కూల్చివేసారని ఆశ్రమ పెద్దలు చెబుతున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల వల్ల కూల్చిన కట్టడాలను లోకేష్ డబ్బులతో నిర్మిస్తున్నట్లు ప్రచారం చేయడం అభ్యంతరకరమన్నారు. ప్రభుత్వమే కట్టడాలను పునః నిర్మించి శాశ్వత రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. గత 12 సంవత్సరాలుగా ఆపివేయబడ్డ గర్భగుడి పనులు ప్రారంభానికి అనుమతులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. తోటి మనుసుల ఆకలి తీర్చడానికి రైతులు తాము పండించిన ధాన్యం లో కొంత భాగం ఆశ్రమానికి రాయలసీమ జిల్లాలలోని ప్రజలు ఇవ్వడం ఆనవాయితీ గా వుంది. ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్న అన్నా క్యాంటిన్, డొక్కా సీతమ్మ భోజనాల కంటే ఎన్నో రెట్లు నాణ్యమైన భోజనం ఇక్కడ అందిస్తున్నారు. వందలాది ఒంటరి మహిళలు ఈ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్నారు. ఇలాంటి సేవాకార్యక్రమాలను ప్రోత్సాహించాల్సిన ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడడం సరికాదన్నారు . స్వయం ప్రకటిత హిందూ మత రక్షకుడు పవన్ కళ్యాణ్ ఇంతటి దుర్మార్గంపై వారం రోజులుగా స్పందించికపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ళ మండల కార్యదర్శి యన్.. భైరవ ప్రసాద్, బి.మఠం కార్యదర్శి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చూడాలి





-: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,
- : గుత్తి మున్సిపాలిటీలోని జెడ్.వీరారెడ్డి కాలనీలో, బసినేపల్లి గ్రామంలో తాగునీటి బోర్ వెల్, ఓవర్ హెడ్ ట్యాంకులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**అనంతపురం, మార్చి 13 :** వేసవికాలం దృష్ట్యా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం గుత్తి మున్సిపాలిటీలోని 18వ పరిధిలో ఉన్న జెడ్.వీరారెడ్డి కాలనీలో తాగునీటి బోర్ వెల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ప్రజలతో తాగునీటి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. గుత్తి మున్సిపాలిటీలో ఎన్ని వార్డులు ఉన్నాయి, సమస్యాత్మకమైన వార్డులు ఎన్ని ఉన్నాయి, ఎన్ని బోర్వెల్ ఉన్నాయి, తదితర వివరాలను అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుత్తి మున్సిపాలిటీలోని 138 బోర్వెల్ లను పనిచేసేలా చూడాలని, వాటికి మరమ్మతులు, డీపినింగ్ చేయాలన్నారు. అవసరమైన చోట కొత్త బోర్వెల్ లను వేయాలన్నారు. కాలనీకి ఉప్పునీరు సరఫరా ఖాళీ అయిన తర్వాత మంచినీరు సరఫరా చేసేలా చూడాలని ఆదేశించారు.

- అనంతరం గుత్తి మండలంలోని బసినేపల్లి గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంకును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఓవర్ హెడ్ ట్యాంకులు ఎలా నింపుతారు, ఎన్ని రోజులకు ఒకసారి శుభ్రం చేస్తారు, నీటి నాణ్యత, ఎలా పరిశీలిస్తారు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచినీటి సమస్య ఎదురుకాకుండా చూడాలన్నారు. గ్రామంలో ఎస్డబ్ల్యూపిసి షెడ్ పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. చేతిపంపులు అన్నీ పనిచేయాలని, వేసవికాలాన్ని భిన్నంగా ఎదుర్కొనేలా చూడాలని సూచించారు.

- ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, డీఎల్డిఓ విజయలక్ష్మి, తహసీల్దార్ ఓబులేసు, ఆర్డబ్ల్యుఎస్ ఈఈ, ఏఈ, ఎంపిడిఓ, సచివాలయ ఉద్యోగులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు
# పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్





7మందికి 9లక్షల 50వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు

**అనంతపురం మార్చి 14:** అనంతపురం జిల్లా అనంతపురం నగరం అభివృద్ధి తన అజెండా అని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతోనే పనిచేస్తున్నానని అనంతపురం శాసనసభ్యులు దగ్గుబాటి ప్రసాద్ అన్నారు. శిలాఫలకాల విషయంలో ఓ నేత చేసిన వ్యాఖ్యలకు.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎవరెవరో ఏవేవో మాట్లాడుతున్నారని.. నేను అవన్నీ పట్టించుకోనని.. నా అజెండా అనంతపురం అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. 40 ఏళ్ల నుంచి వారు చేయలేని పనులు నేను చేసి చూపిస్తానంటూ దగ్గుపాటి వ్యాఖ్యానించారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గానికి చెందిన 7మందికి 9లక్షల 50వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఇప్పటివరకు 78 లక్షల రూపాయలు సీఎంఆర్ కింద సాయం చేసినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తామిచ్చిన హామీల్లో మొదటి ఐదు సంతకాలు కీలకమైన వాటిపై చేసినట్టు వివరించారు. పింఛన్ల పెంపు, 16 వేలకు పైగా వరకు డీఎస్సీ పోస్టులు, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటివి ఉన్నాయని చెప్పారు. పట్టణాభివృద్ధికి, గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. అసెంబ్లీలో తనకు రెండుసార్లు మాట్లాడే అవకాశం వచ్చిందని.. నగరంలో ప్రధాన సమస్యలుగా ఉన్న డంపింగ్ యార్డ్, ప్రొడక్షన్ వాల్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ గురించి మాట్లాడినట్లు వివరించారు. అక్టోబర్ రెండు లోపు డంపింగ్ యార్డ్ ను క్లియర్ చేసి చూపిస్తామన్నారు. 88 కోట్లతో మరువవంక, నడిమివంక ప్రొటెక్షన్ పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కూడా త్వరలో మంజూరవుతుందని.. ఆ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. గత 15ఏళ్లలో జరగని అభివృద్ధిని ఈ ఏడు నెలల్లోనే చేసి చూపిస్తున్నామన్నారు. రుద్రంపేట రోడ్డు పదేళ్ల నుంచి పెండింగ్ లో ఉందని.. తాను వచ్చిన ఆరు నెలల్లోనే రోడ్డు వేసినట్లు చెప్పారు. 40 కోట్లతో నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు. అనంతపురం నగరాన్ని గతంలో పాలించిన నాయకులు 40 ఏళ్లుగా చేయని వాటిని నేను చేసి చూపిస్తానన్నారు. అనంతపురం నగరాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్ గా మార్చడమే తన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. నగరంలో మున్సిపల్ స్థలాలు, ఆక్రమణలపై చర్యలు తీసుకుంటామని.. ఆక్రమించిన స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకొని పార్కులు, కమ్యూనిటీ హాల్స్, పాఠశాలలు నిర్మిస్తామని ఎమ్మెల్యే దగ్గుబాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దిన్, క్లస్టర్ ఇంచార్జ్ గోపాల్ గౌడ్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామి దాస్, మాజీ కార్పొరేటర్ మల్లెల దుర్గేష్, టీడీపి నాయకులు డాక్టర్ హరి, మహిళా నాయకురాలు శ్రీదేవి, శోభ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో ఘనంగా కుమారధార తీర్థ ముక్కోటి





**తిరుమల మార్చి 14:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయానికి వాయవ్యదిశలో వెలసివున్న శ్రీ కుమారధార తీర్థ ముక్కోటి శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కుమారధార తీర్థ ముక్కోటికి విచ్చేసే భక్తులకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా తీర్థానికి విచ్చేసిన భక్తులకు శ్రీవారి సేవకుల సహకారంతో పాలు, కాఫీ, ఉప్మా, పొంగలి, సాంబారు అన్నం, పెరుగన్నం, పులిహోర, మజ్జిగ, తాగునీరు అందించారు. టీటీడీ విజిలెన్స్, పోలీస్, అటవీ విభాగాలు సమన్వయంతో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించారు.

ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా ప్రకృతి సౌందర్యాల నడుమ నిర్వహించే కుమారధార తీర్థముక్కోటిని దర్శించి, స్నానమాచరించడం భక్తులు ఒక ప్రత్యేక అనుభూతిగా భావిస్తారు. కుమారధార సందర్భంగా మార్గంలో చేసిన ఏర్పాట్లను అన్న ప్రసాదం, ఆరోగ్య విభాగం, అటవీశాఖ, విజిలెన్స్, శ్రీవారి సేవ, పోలీసు శాఖ అధికారులు పర్యవేక్షించారు. ప్రాశస్త్యం వరాహ, మార్కండేయ పురాణాల ప్రకారం ఒక వృద్ధ బ్రాహ్మణుడు శేషాచల గిరుల్లో ఒంటరిగా సంచరిస్తుండేవాడు.శ్రీ వేంకటేశ్వరస్వామివారు ప్రత్యక్షమై "ఈ వయస్సులో చెవులు వినిపించవు, కళ్లు కనిపించవు.. అడవిలో ఏం చేస్తున్నావు" అని ప్రశ్నించారు. యజ్ఞయాగాలు ఆచరించి దైవరుణం తీర్చుకోవాలనే తలంపుతో ఉన్నాను అని వృద్ధుడు బదులిచ్చాడు. అనంతరం స్వామివారి సూచన మేరకు ఈ తీర్థంలో వృద్ధుడు స్నానమచరించగా 19 ఏళ్ల నవ యువకుడిగా మారిపోయాడు. ముసలి వయసు నుంచి కౌమార్యంలోకి మారిపోవడం వల్ల ఈ తీర్థానికి 'కుమార ధార' అనే పేరు వచ్చింది. పద్మ, వామన పురాణాల ప్రకారం దేవలోక సేనాధిపతి శ్రీ కుమారస్వామి రాక్షసుడైన తారకాసురిని సంహారం తరువాత శాపవిమోచనం కోసం ప్రయత్నించాడు. శివుని సూచన మేరకు శేషాచల పర్వాతాల్లోని వృషాద్రిలో తపస్సు చేశాడు. అనంతరం ఈ తీర్థంలో స్నానమాచరించి శాపవిమోచనం పొందాడు. సాక్షాత్తు శ్రీ కుమారస్వామివారు స్నానం చేయడం వల్ల ఈ తీర్థానికి 'కుమారధార' అనే పేరు స్థిరపడింది.


## కాపర్ వైర్లను,బ్యాటిరీలను
## దొంగిలించే ముఠాను అరెస్టు చేసిన అనపర్తి పోలీసులు



**తూర్పుగోదావరి జిల్లా మార్చి 14:** బిఎస్ఎన్ఎల్ కార్యాలయాలు లక్ష్యంగా చేసుకొని పలు బ్యాటరీలు, కాపరు వైరు దొంగిలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చడం జరిగిందని ఎస్ఐ ఎల్ శ్రీను నాయక్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ శ్రీను నాయక్ మాట్లాడుతూ నిందితులు కొల్లిపర రూపా శేషుబాబు, పత్తి అమర్నాథ్ ను అరెస్టు చేసి విచారించగా ముమ్మిడివరం, యానాం, తిమ్మాపురం, రామచంద్రపురం, ప్రకాష్ నగర్, అనపర్తి ప్రాంతాల్లో నేరాలు చేసినట్లు అంగీకరించారని చెప్పారు. నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న 8 బ్యాటరీలు, 85 మీటర్ల కాపర్ వైర్, వెర్నా కారు సీజ్ చేసి నిందుతులను కోర్టులో హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విదించినట్లు ఎస్ఐ శ్రీను నాయక్ తెలిపారు.

## జ్యోతి క్షేత్ర అభివృద్ధికి ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేసిన యువనేత రితీష్ రెడ్డి .

జ్యోతి క్షేత్ర శాశ్వత పరిష్కారానికి కృషి చేద్దాం రాజకీయాలు చేయొద్దు రాష్ట్ర ఖాది మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ కేకే చౌదరి, నియోజవర్గం ఇంచార్జ్ రితీష్ రెడ్డి



**బద్వేల్ మార్చి 14 (ప్రజా జ్యోతి న్యూస్)** నారా లోకేష్ ఆదేశాల మేరకు శ్రీ అవధూత కాశినాయన ఆశ్రమాన్ని మరో మారు సందర్శించిన రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డ్ చైర్మన్ కెకె చౌదరి, నియోజకవర్గం ఇంచార్జ్ రితిష్ రెడ్డి. అధికారులు కూల్చివేసిన భవనాలను పునః ప్రారంభించేందుకు పనులు మొదలుపెట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ భక్తుల మనోభావాలు దెబ్బతినేలా తొందరపాటు చర్యలకు దిగడంతో ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. కొంతమంది వైసిపి నాయకులు పూర్తి విషయాలు తెలుసుకోకుండా నోటికి వచ్చిన విధంగా మాట్లాడుతున్నారు. కీర్తిశేషులు మాజీ మంత్రివర్యులు వీరారెడ్డి హయాంలో మా టిడిపి ప్రభుత్వంలోనే ఈ ఆశ్రమానికి విద్యుత్ మరియు రహదారి ఏర్పాటు చేసి అన్ని విధాలుగా సహాయం చేశామన్నారు . జిల్లా వాసి ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలు ఉన్న సమయంలో కేంద్రంలో మీ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పుడు ఈ ఆశ్రమానికి మీరు ఏమి చేశారని అప్పుడే మీరు పర్మిషన్లు తెప్పించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు కదా అని ప్రశ్నించారు. నేను ఈ మండల వాసిని అని చెప్పుకునే ఒక నాయకుడు ఈ కాశినాయన క్షేత్రానికి ఏమి చేశాడో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు ఆశ్రమ విషయంలో అవాక్కులు చవాకులు మాట్లాడకుండా ఆశ్రమ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆలయ అభివృద్ధికి ఐదు లక్షలు చెక్కును విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు. భక్తులు. తదితరులు పాల్గొన్నారు.

## చెత్తనుంచివచ్చేసంపదకన్నా
## మా గ్రామప్రజల ఆరోగ్యాలే మాకు మిన్న

మండల అధికారులకు కాపవరం గ్రామ సభ తీర్మానాన్ని అందచేసిన సర్పంచ్

**తూర్పుగోదావరి జిల్లా మార్చి 14:** రాష్ట్ర ప్రభుత్వం కాపవరం గ్రామంలో చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయాలన్న ఆలోచనను వ్యతిరేకిస్తూ గ్రామ ప్రజలు చేసిన గ్రామ సభ తీర్మానం కాపీలను బిక్కవోలు మండల తహసీల్దార్ కి, ఎండిఓ కి కాపవరం గ్రామ సర్పంచ్ సత్యంశెట్టి వెంకట రమణ , ఎంపీటీసీ మారెళ్ళ భీష్ముడు అందచేసారు. జిల్లాలో మొత్తం చెత్త తెచ్చి మా గ్రామంలో కరెంట్ తయారు చేస్తామంటే ఒప్పుకునేది లేదని గ్రామస్తులంతా ఒకేమాట మీద ఉన్నారని సర్పంచ్ వెంకట రమణ అధికారులతో చెప్పారు. ఈనెల 10 వ తారిఖున కాపవరం గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేస్తే అధికారులు, పోలీసులు వేసిన టెంట్లు, కుర్చీలను బలవంతంగా తీసి వేయించారని అయినా సరే గ్రామ సభ నిర్వహించి ప్రజలు వ్యతిరేకించిన విషయాన్ని గ్రామ సభ తీర్మానం ద్వారా ఆమోదించి మండల అధికారులకు ఇవ్వడం జరిగిందని, ఇదే కాపీలను జిల్లా అధికారులకు కూడా ఇస్తామని సర్పంచ్ వెంకటరమణ , ఎంపీటీసీ భీష్ముడు చెప్పారు. కాపవరం గ్రామాన్ని కాపాడుకునేందుకు గ్రామ ప్రజలతో కలిసి ఎంతటి ఉద్యమం చెయ్యటానికి అయ్యిన వెనకాడేది లేదని వీరిద్దరూ అన్నారు.

## వినికిడి లోపం
## ఉన్న విద్యార్థులు ఉండకూడదు

దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ క్యాంపులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి
వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
ఈ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచన

**అనంతపురం మార్చి 14:** రాప్తాడు నియోజకవర్గంలో వినికిడి లోపం ఉన్న విద్యార్థులు ఉండకూడదని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం కేంద్రంలో దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రెండవ రోజు వినికిడి యంత్రాలను ఉచితంగా అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపులు రెండవ రోజు కొనసాగాయి. పెద్ద ఎత్తున విద్యార్థులు తరలివచ్చి పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో లోపం ఉన్న వారికి వినికిడి మిషన్లను అందించారు. 2వ రోజు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సునీత విద్యార్థులకు వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీన దయాల్ శ్రవణ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కొద్ది రోజుల్లో 26 క్యాంపులు నిర్వహించారని.. 27వ క్యాంప్ రామగిరిలో ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వెనుకబడిన ప్రాంతంలో పేదలు వినికిడి లోపం ఉన్నా.. ఎంతో ఖర్చు చేసి యంత్రాలు తెచ్చుకునే శక్తి లేక అలాగే ఉండిపోతున్నారన్నారు. ముఖ్యంగా విద్యార్థులు దీని వలన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి సమయంలో ఉచితంగా వేల రూపాయలు విలువ చేసే మిషన్లు అందించడం అభినందనీయమన్నారు. ఈ మిషన్లను వినికిడి శక్తిని బట్టి ఇచ్చి ఉంటారని.. దీనిని వృథాగా పడేయవద్దన్నారు. ప్రతి ఒక్కరూ ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు..

## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం
## వద్ద ఘనంగా నిర్వహించబడ్డ హోలీ వేడుకలు.

హోలీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉంది - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.

**ధర్మవరం మార్చి 14:** ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం వద్ద మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. రంగుల పండుగ సందర్భంగా ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, హోలీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉంది. ఇది స్నేహభావం, ఐక్యత, సామరస్యానికి ప్రతీక. నేటి వేడుకలు ప్రజలందరిలో సాన్నిహిత్యాన్ని పెంపొందించేలా సాగాయి అని అన్నారు. అలాగే, ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పరస్పరం రంగులు చల్లుకుంటూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలు హోలీ సంబరాలను మరింత ఉత్సాహభరితంగా మార్చాయి. ఈ వేడుకలు మంత్రి కార్యాలయ సిబ్బంది, పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, బిల్లే శ్రీనివాస్, అంగజాల రాజు, కుంచపు నరప్ప, కృష్ణాపురం జమీర్, బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్, సాకే ఓబ్లేస్, తాడిమర్రి పోతలయ్య, కుంచపు రవి, స్థానిక ప్రముఖులు, బీజేపీ కార్యకర్తలు, యువత, అధిక సంఖ్యలో హాజరై హోలీ సంబరాలను మరింత అద్భుతంగా మార్చారు. ఆనందోత్సాహాలతో, రంగుల మధ్య సాగిన ఈ వేడుకలు ప్రజలకు మధురానుభూతులను మిగిల్చాయి.

## శ్రీశ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులు.





**తూర్పుగోదావరి జిల్లా మార్చి 14:** బిక్కవోలు మండలం అరికరేవుల గ్రామం లో శ్రీశ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి నూతన విగ్రహ ఆలయగోపురం వినాయక,లలితా త్రిపుర సుందరి అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించబడింది. ఈ విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం , పంచగవ్య ఆరాధన , పంచగవ్య ప్రాశన , అగ్ని మధనం, నవగ్రహ పూజ, ప్రధాన కుంభారోహణం, పంచగవ్య , క్షీర, జలాధివాసం, ఆదివాస హెూమం , పాయశ హెూమంలో అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త , మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి గారు మరియు శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు, తొండాపు సూర్యనారాయణ రెడ్డి (సూర్రెడ్డి)(ఆలయ కమిటీ నిర్వహణాధికారి), మరియు శ్రీమతి లలిత దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తొండపు గాంధీరెడ్డి (గ్రామ కమిటీ సర్పంచ్), కొర్ర చక్రధర్ రావు (ఆరికరేవుల ఎంపీటీసీ), కొర్ర శ్రీనివాసరావు , బొడ్డు సూరిబాబు, బొడ్డు భాస్కరరావు ,పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి), బొడ్డు ముత్యాలరావు గురి నాగేశ్వరరావు మహిపాల సత్తి బాబు, మహిపాలఆదినారాయణ, కొర్ల నాగేశ్వరరావు, కడియం గోవిందు, బొడ్డు బాసి , కొర్ల వీరశేఖర్ తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్సీపీ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిగా పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి.



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 14:** అనపర్తి మండలం పొలమూరు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిగా నరాలశెట్టి సుబ్బారావు పదవి విరమణ సందర్భంగా నరాలశెట్టి సుబ్బారావు దంపతులను అభినందించి,వారిని సత్కరించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో సంభందిత అధికారులు,అనపర్తి మండల ,పొలమూరు గ్రామ NDA నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎదుటివారి మనోభావాలు దెబ్బ తీయొద్దు

- జిల్లా ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు
- కీలక ప్రదేశాలు, కాలనీలు, రహదారులపై సిసికెమేరాలు ఉండటంతో పాటు డ్రోన్లు వినియోగిస్తున్నాం
- రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం లేదా ఏవేని సమస్యలకు కారణమైతే చట్టపరమైన చర్యలు తప్పవు
- ఇలాంటి పర్వదినాలలో ముఖ్యంగా యువత స్ఫూర్తిగా నిలవాలని జిల్లా ఎస్పీ పిలుపు
- జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం మార్చి 14:** అనంతపురం జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS గారు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ మత సామరస్యం పాటిస్తూ సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలని సూచించారు. ఎవరి మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించకుండా...ఇబ్బంది కలిగించకుండా పండుగ జరుపుకోవాలన్నారు. జిల్లాలోని ముఖ్యమైన పట్టణాలు, ప్రదేశాలు, కాలనీలు, రహదారులపై సిసికెమేరాలు ఉండటంతో పాటు డ్రోన్లు కూడా వినియోగిస్తున్నామని తెలియజేశారు. కించపరిచేలా లేదా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం లేదా ఏవేని సమస్యలకు కారణమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు ఇలాంటి పర్వదినాల సందర్భంగా ముఖ్యంగా యువత ఆదర్శంగా ఉండాలన్నారు. ప్రమాదాలకు దూరంగా ఉండాలి, ద్విచక్ర వాహనాలపై వేగంగా మరియు సైలెన్సర్లు తోలగించి పెద్ద శబ్దాలు చేసుకుంటూ వెళ్ళరాదన్నారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలన్నారు. సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలి అన్నారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం




జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఎస్పి గారు విజ్ఞప్తి చేశారు.

## 15న ప్రతి గ్రామంలో స్వచ్ఛంధ్రా - స్వర్ణాంధ్ర జరగాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి, మార్చి 14:** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోఈ నెల 15వ తేదీన ప్రతీ గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో స్వచ్ఛంద్రా - స్వర్ణాంధ్ర కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు ప్రకటనలోని సారాంశం క్రింది విధంగా ఉన్నది ప్రభుత్వం రూపొందించిన యాప్ నందు స్వచ్ఛంద్రా కార్యక్రమాల వివరాలను నమోదుచేయాలని కలెక్టర్ తహశీల్దార్లకు సూచించారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ ఉద్గారాలను పూర్తిగా నిషేధించాలని ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని, విక్రయాలను సైతం అరికట్టాలన్నారు. భూమిలో కుళ్లిపోయే పదార్థాలను మాత్రమే వినియోగించాలని స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం ఒక అంశాన్ని ప్రామాణికంగా తీసుకుని పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. కాలుష్యంతో దెబ్బతింటున్న పర్యావరణాన్ని పరిరక్షించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయన్నారు. ఈనెల 15వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, పరిశ్రమలు, ఆర్టీసీ బస్టాండ్, కూరగాయలు మార్కెట్, మార్కెట్ యార్డు, రైతు బజార్లు, దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాల ద్వారా పర్యావరణాన్నికి, ప్రజలకు కలిగే మేలుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయా శాఖల అధికారులు చేపట్టే ఈ కార్యక్రమాలను ఆన్ లైన్ లో పొందుపరచాలన్నారు. వారు నిర్వహించే కార్యక్రమాలకు ఫోటోలు తీసి స్వచ్ఛాంధ్ర వెబ్ సైట్ లో నిక్షిప్తం చేయాలన్నారు. పై ప్రకటనలో తెలిపారు

## రంగులు చల్లుకుంటూ సందడిగా గడిపిన పరిటాల సునీత, శ్రీరామ్

కుటుంబసభ్యులు, బంధువుల మధ్య హెూలీ పండుగ

ప్రతి కుటుంబంలో సంతోషం, సంబరాలు ఉండాలని ఆకాంక్ష





**అనంతపురం మార్చి 14:** అనంతపురంలో పరిటాల వారి ఇంట హెూలీ పండుగ సందడి కనిపించింది. నిత్యం ప్రజల మధ్య, రాజకీయాలతో బీజీ బీజీగా గడిపే ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ హెూలీ పండుగ జరుపుకుంటూ సంతోషంగా గడిపారు. ఉదయం అరవింద్ నగర్ లోని తమ నివాసంలో కుటుంబసభ్యులు, అనుచరులతో కలిసి పండుగ జరుపుకున్నారు. రంగులు చల్లుకుంటూ ఎంతో ఉత్సాహంగా కనిపించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పరిటాల రవీంద్ర, పరిటాల అమైరా రవీంద్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తమ నానమ్మ అయిన పరిటాల సునీతకు రంగులు చల్లుతూ కేరింతలు కొడుతూ కనిపించారు. సునీత కూడా తన మనవడు, మనవరాలుకు రంగులు చల్లుతూ సంతోషంగా గడిపారు. పరిటాల శ్రీరామ్ కూడా తన చుట్టూ ప్రతి రోజు కనిపించే అనుచరులకు రంగులు చల్లుతూ ఆనందంగా కనిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ హెూలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త రంగులు నింపాలని ఆకాంక్షించారు. 'కామ దహనం' చేసి రంగులు చల్లుకుని, ఆనందం పంచుకుని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు తెలిపారు.

## సర్వ జన ఆసుపత్రి ని ఆదుకోండి.

- ఉమ్మడి జిల్లా లోని ముగ్గురు మంత్రులు మానవత్వం తో స్పందించి ఆదుకోండి.
- డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి.

**అనంతపురం మార్చి 14:** ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి 500 పడకల నుంచి 750పడకల కు అప్ గ్రేడ్ చేసిన, నిధులు లేవు, సిబ్బంది లేరు, ఉన్న వారు సక్రమంగా పని చేయరు, మరి రోజు ఆసుపత్రి కి వేల మంది వచ్చే రోగుల కు దిక్కు ఎవరు? ప్రతి రోజు పది నుంచి పదిహేను మంది వివిధ కారణాలతో చనిపోవడం జరుగుతుంది. కారణం అక్కడ వసతులు లేవు, డాక్టర్లు లేరు, ఉన్న సకాలంలో సేవలు అందవు. వివిధ రకాల టెస్ట్ ల కోసం ఏర్పాటు చేసిన యంత్రాలు పని చేయవు, ఉదాహరణకు. CT స్కాన్, MRI, X రే, ఇంటెన్సివ్ కేర్ యూనిట్, రక్త పరీక్షలు నిర్వహణ, ఇలా అనేక రోగ నిర్ధారణ కోసం పని చేయవలసినవి సకాలంలో పని చేయవు. అని పోతుల నాగరాజు అన్నారుదీని ఫలితంగా జిల్లా మారు మూల ప్రాంతాల నుంచి వస్తున్న రోగుల పరిస్థితి ఇక్కడ ఆగమ్య గొచరంగా ఉంది. అత్యంత విలువైన అత్యవసర సేవలు అందించే విభాగంలో డాక్టర్ ఉండరు, సిబ్బంది సరిగా స్పందించరు.

ఇలా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి రోడ్డు ప్రమాదం జరిగిన వారికీ, తేలు, పాము, లాంటి విష పురుగుల ప్రమాదంకు



గురి అయిన వారికీ సేవలు సకాలంలో అందక ప్రాణాలు కోల్పోతున్నారు. అని నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు ఇన్ని సమస్యలతో కొట్టుమిట్టడు తున్న ప్రభుత్వ ఆసుపత్రికి నిధుల కొరత ఉంది అని సిబ్బంది అధికారులు చెప్పడం విడ్డురంగా ఉంది.అందుకే జిల్లా కూటమి ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఆసుపత్రిని నెలలో ఒక రోజు అయినా విజిట్ చేయాలని, ప్రభుత్వం తో మాట్లాడి నిధులను, సిబ్బంది ని ఏర్పాటు చేయాలని, పని వేలలలో డాక్టర్లు పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు పోతుల నాగరాజు కూటమి ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా ముగిసిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాలు

భక్తిశ్రద్ధలతో స్వామి వారి విజయయాత్ర

**విజయవాడ మార్చి 14:** విజయవాడ రూరల్ మండలం నున్నలో మూడు రోజులపాటు నిర్వహించిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వార్ల దేవస్థానం బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిశాయి. చివరి రోజైన శుక్రవారం గ్రామ పురవీధులలో విజయ యాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవం పూర్తయిన తర్వాత మరుసటి రోజు నిర్వహించే రథోత్సవాన్ని విజయ యాత్రగా చెబుతారు. తొలుత దేవదాయశాఖ కార్యనిర్వహణాధికారి ఎస్ హేమలత దేవి రథోత్సవాన్ని ప్రారంభించారు. శ్రీ అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించిన రథంలో ఉంచి భక్తుల నృత్యాలు, కోలాటం మధ్య గ్రామంలో ఊరేగించారు. రథంపై దేవస్థానం ప్రధానార్చకులు, శివాచార్య డాక్టర్ మామిళ్లపల్లి ఫణికుమార్ ఆశీనులై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ విజయ యాత్రకు భక్తులు తమ ఇళ్ల ముంగిట భక్తిశ్రద్ధలతో పూజలు



నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో రథాంగ హెూమం, యాగ శాలలో విశేష హెూమాలు, పూర్ణాహుతి జరిగాయి. కాగా, స్వామి వారికి స్థానిక కొలనులో త్రిశూల స్నానం ఆచరించారు. సాయంత్రం స్వామి వారి ధ్వజావరోహణ, ద్వాదశ ప్రకక్షిణలు, ఏకాంత సేవ జరిగాయి. ఈ కార్యక్రమంలో శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి పీఠాధిపతి మునీంద్రా మహారాజ్, వేద పండితులు ఉదయ భాస్కర శర్మ, అయ్యప్ప, మామిళ్లపల్లి వెంకటేష్, కే వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మకర్త రెడ్డి సురేష్ శర్మకి ప్రముఖుల చేతులు మీదుగా సత్కారం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మార్చి 14:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి గ్రామానికి




చెందిన సనాతన ధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వేద పండితులు దైవజ్ఞ రెడ్డి సురేష్ శర్మ కి కోనసీమ జిల్లా అర్తమూరుగ్రామానికి చెందిన కర్రి వీర వెంకట సత్యనారాయణ రెడ్డి (వీర )శ్రీమతి వీర కాత్యాయని దంపతుల ఆధ్వర్యంలో గత ఐదు రోజుల నుంచి నిర్వహిస్తున్న శ్రీ సహస్ర పూర్ణ చంద్ర దర్శన మహెూత్సవం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నియమ నిష్టలతో శశాస్త్రయంగా నిర్వహించిన యజ్ఞ బ్రహ్మ రెడ్డి సురేష్ శర్మ ని యజ్ఞకర్తలు కర్రి వీర వెంకట సత్యనారాయణ రెడ్డి( వీర) శ్రీమతి వీర కాత్యాయని దంపతులు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు హైదరాబాదుకు చెందిన హంపిస్ బౌల్డర్స్ హంపిస్ విష్కర్స్ హంపిస్ ఫెదర్స్ రిసార్ట్స్ అధినేత శ్రీ దాట్ల వెంకటపతి రాజు శ్రీమతి నీలవేణి దంపతులు, ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీ దిగ్విజం డైరెక్టర్ జీవీకే ఏమరి ప్రెసిడెంట్, జీవీకే ఏమరి ఆపరేషన్స్ (యూపీ)కలిదిండి కృష్ణంరాజు శ్రీమతి విజయలక్ష్మి దంపతులు, వసుధ ఫార్మా కెమ్ లిమిటెడ్ (వీపీసీల్) అధినేత %ఎ==ఎ% ఫ్యామిలీ వసుధ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సమాజ సంక్షేమ సేవా కార్యక్రమాల నిర్వాహకులు శ్రీ మంతెన వెంకట రామరాజు శ్రీమతి వరలక్ష్మి దంపతులు చే రెడ్డి సురేష్ శర్మ కి సువర్ణ కంకణం చేతికి తొడిగారు. ఈ సందర్భంగా పురస్కరించుకొని సురేష్ శర్మ మాట్లాడుతూ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కంకణ ధారణ వల్ల నాపై మరింత బాధ్యత పెరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ పౌల్ట్రీ ఫెడ రేషన్ ప్రధాన కార్యదర్శి పడాల సుబ్బారెడ్డి ఎక్స్ సర్పంచ్ నల్లమిల్లి వీర్రెడ్డి చిర్ల రామన్న కాపు కర్రి వికాస్ రెడ్డి గాయత్రి దంపతులు శ్రీమతి జయ మహిళా పారిశ్రామికవేత్త డాక్టర్ ఉష సుజాత తణుకు పూనా ముంబై జున్నూరు హైదరాబాద్ వంటి ప్రాంతాల నుంచి వచ్చిన బంధుమిత్రులు పాల్గొని సురేష్ శర్మ నీ పూలమాలతో సత్కరించారు.

## అనాధ ఆశ్రమం లో అన్నదానం

**ధర్మవరం మార్చి 14:** కదిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ధర్మవరం గాంధీ నగర్ వాసులు ఏ. నారాయణ రెడ్డి, శ్రీ మతి లక్ష్మి, గ్రీష్మ, హృతిక్ రెడ్డి, తదితరులు కుటుంబ సభ్యులు శుక్రవారం గొట్లూరు అనాధ ఆశ్రమం లో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. అన్నదానం పుణ్య దానం అని దాతలు ఏ. నారాయణ రెడ్డి, శ్రీ మతి లక్ష్మి పేర్కొన్నారు.



# బై బ్యాక్ స్కీం పేరుతో భారీ మోసం



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో మోసాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. అమాయకులే లక్ష్యంగా మోసగాళ్లు రెచ్చిపోతున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలంటూ బురిడీ కొట్టిస్తున్నారు. స్టాక్ మార్కెట్లు, బంగారం, ప్లాట్లపై పెట్టుబడి అంటూ అందిన కాడికి దోచేస్తున్నారు. లక్షలు, కోట్లు సేకరిస్తూ భారీ మొత్తంలో డబ్బులు చేతికొచ్చిన వెంటనే ఉడాయిస్తున్నారు. తాజాగా అలాంటి ఘటనే ఒకటి మహానగరంలో మరొకటి చోటు చేసుకుంది.బై బ్యాక్ స్కీమ్ పేరిట వీ ఓన్ ఇన్‌ఫ్రా సంస్థ 12 కోట్లకు టోకరా పెట్టింది. వీ వోన్‌న్ఫ్రా గ్రూప్‌ను కూకట్‌పల్లి కేంద్రంగా ప్రారంభించిన సురేశ్, వెంకటేశ్, వంశీకృష్ణ.. అమాయకులను నట్టేట ముంచేశారు. ఓపెన్ ప్లాట్లు, బంగారంపై పెట్టుబడులు పెడితే బై బ్యాక్ పాలసీ కింద.. ప్రతి నెలా రిటర్న్ ఇస్తామని, అలాగే 25 నెలల్లో రెట్టింపు లాభాలు ఇస్తామని నమ్మబలికారు. ఏజెంట్లను నియమించుకుని 90 మంది నుంచి ఏకంగా 12 కోట్లు వసూలు చేశారు. అయితే 2 స్కీముల్లో పెట్టుబడి పెటిన వారంతా లాభాల కోసం ఎంత ఎదురు చూసినా నగదు మాత్రం చెల్లించలేదు నిర్వాహకులు. రోజులు, నెలలు గడుస్తున్నా డబ్బులు మాత్రం తిరిగి రావడం లేదు.సంస్థ కార్యాలయానికి వెళ్లినా పొంతన లేని సమాధానాలు ఎదురవుతున్నాయి. మోసపోయామని గ్రహించిన 25 మంది బాధితులు సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ నగదు ఎలాగైనా తిరిగి ఇప్పించాలని కోరారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులు వెంకటేశ్, వంశీకృష్ణను అరెస్టు చేయగా.. ప్రధాన నిందితుడు, కీలక సూత్రధారి సురేశ్ మాత్రం పరారీలో ఉన్నాడు. అతని కోసం తీవ్రంగా గాలిస్తున్నామని, బాధితులకు ఎలాగైనా న్యాయం చేస్తామని ఈవోడబ్ల్యూ పోలీసులు చెబుతున్నారు.ఇక ఇటీవల ఈ-బైక్స్ దందా స్కామ్ బయటపడిన సంగతి తెలిసిందే.. పైకి.. ప్రశాంతంగా కనిపించినా.. లోపల నడిచే దందా వేరే ఉంది. వేలు కట్టండి.. కోట్లు సంపాదించండని ఆశ పెట్టి.. ఫుల్లుగా క్యాష్ చేసుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా విస్తరిస్తున్న ఈ స్కామ్ స్కీమ్.. వేలాది మంది నుంచి డబ్బులు వసూలు చేస్తోంది. ఎలక్ట్రిక్ బైకులని ముందుపెట్టి.. మల్టీ లెవెల్ మార్కెటింగ్ దందాని జోరుగా నడిపిస్తున్నారు. ముందు మీరు 15 వేలు కట్టండి.. మరో ఇద్దరితో చెరో 15 వేలు కట్టించండి. మీకు పది వేలు కమిషన్ వస్తుందని చెబుతున్నారు. అలా.. ఈ బిజినెస్‌లో దిగి కోట్లు సంపాదించామని కూడా చెప్పుకునే వాళ్లున్నారు.ఇది.. ఇలా ఉంటుంది ఈ దందా. పేరుకే.. ఎలక్ట్రిక్ బైకుల బిజినెస్. తెరవెనుక దందా జరిగే దందా వేరే. బైక్ షోరూంలు పెట్టి.. అసలు బైకే కొనాల్సిన అవసరం లేదని వాళ్లే చెబుతారు. ఒకవేళ మీకు బైక్ కావాలంటే.. మిగతా డబ్బులు చెల్లించి బైక్ కూడా తీసుకోవచ్చు. లేదంటే.. వాళ్లిచ్చే ఐడీతో.. వ్యాపారంలోకి దిగొచ్చు.గతంలో.. ఈ తరహా మోసాలు, స్కీమ్‌లు, స్కామ్‌లు చాలానే జరిగాయి. కొన్ని వందల కోట్లు వసూలయ్యే దాకా బాగానే నడిపిస్తారు. ఓ స్టేజ్ దాటాక.. కింది లెవెల్‌లో లక్షల మంది ఉంటారు. అలా.. వారి కింద జాయిన్ అయ్యేందుకు ఎవరూ ఉండరు. ఆ టైమ్‌కి కంపెనీ పెట్టినోళ్లు జంప్ అయిపోతారు. ఆఖరికి వచ్చేసరికి.. కింది స్థాయిలో ఉన్నోళ్లకి.. డబ్బులు రాక, జాయిన్ అయ్యేందుకు ఎవరూ లేక.. వేలాది మంది కోట్లాది రూపాయలు లాస్ అవుతారు. అప్పుడు.. కొత్తగా డబ్బులు కట్టి జాయిన్ అయినవాళ్లు.. ఎవరిని నిలదీస్తారు? కంపెనీనా? వాళ్లని ఆ స్కీమ్‌లో చేర్పించిన వారినా? ఇప్పటికిప్పుడు.. ౦ఆటూ కంపెనీ బోర్డు తిప్పేస్తే పరిస్థితేంటి? లీగల్‌గానూ ఏమీ చేయలేని పరిస్థితి వస్తే దిక్కెవరు? నష్టపోయిన వాళ్లకు డబ్బును చెల్లించేదెవరు? మొదట్లో కోట్లు సంపాదించు కున్నామని చెప్పిన వాళ్లంతా.. కింది స్థాయిలో ఉన్నోళ్లకి డబ్బులు తిరిగి ఇస్తారా? ఇలా.. అనేక ప్రశ్నలు, సందేహాలున్నాయి.

## ఇంకా కోలుకోని శ్రీ తేజ

**హైదరాబాద్ :** ఒక్కోసారి రికార్డ్ బ్రేకింగ్ హిట్ వచ్చినా కూడా ఎంజాయ్ చేసే అదృష్టం కూడా ఉండాలి..! ఈ విషయంలో అల్లు అర్జున్ మోస్ట్ అన్ లక్కీ. మొన్నొచ్చిన పుష్ప 2 సినిమా దేశమంతా దున్నేసినా.. 1800 కోట్లు వసూలు చేసినా.. మనస్ఫూర్తిగా ఈ సినిమా సక్సెస్ ఎంజాయ్ చేయలేకపోయాడు అల్లు వారబ్బాయి. దీనికి కారణం ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సంధ్య థియేటర్ దగ్గర డిసెంబర్ 4 రాత్రి పుష్ప 2 సినిమా ప్రీమియర్స్ సందర్భంగా జరిగిన ఓ సంఘటన మొత్తం సినిమా యూనిట్‌కు షాపంగా మారింది. ఒక్క ఇన్సిడెంట్‌తో వాళ్ల సినిమా సక్సెస్ అంతా గాల్లో కొట్టుకు పోయింది. అంత పెద్ద హిట్ అయినా ఎంజాయ్ చేయలేని పరిస్థితుల్లో పడిపోయారు బన్నీ అండ్ బ్యాచ్. ఆ దుర్ఘటనలో రేవతి అనే మహిళ చనిపోయింది.. ఆమె కొడుకు శ్రీ తేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. అప్పట్నుంచి ఆ కుర్రాడు హాస్పిటల్‌లోనే ఉన్నాడు. పుష్ప 2 ప్రీమియర్ తొక్కిసలాట జరిగి మూడు నెలలు దాటినా కూడా ఇంకా అలాగే ఉన్నాడు శ్రీతేజ్.ఈ కుర్రాడి ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు అల్లు అర్జున్ ఆరా తీస్తున్నాడు కానీ ఏం చేస్తాం తేజ్ పరిస్థితి మాత్రం అలాగే ఉంది. ఇప్పటికీ కుర్రాడిలో ఉలుకు పలుకు లేదు. హాస్పిటల్ బెడ్డుపై అలాగే పడున్నాడు. ఆయన కోసం చేయని వైద్యం లేదు.. రాని వైద్యుడు లేడు.. అవసరం అయితే ఫారెన్ కూడా ఓకే అంటున్నారు బన్నీ టీం. కానీ లాభం లేకుండా పోతుంది. కుర్రాడు కళ్లు తెరిచి చూస్తున్నా ఎవర్నీ గుర్తు పట్టట్లేదు శ్రీతేజ్. ఆకలి లేదు.. పైకి లేచి కూర్చునే పరిస్థితి లేదు.. ఈ రోజుకు కూడా ఆహారాన్ని కేవలం పైపులతోనే అందిస్తున్నారు కానీ సొంతంగా తీసుకోలేకపోతున్నాడు ఈ అబ్బాయి. ఇప్పటికీ మూడు నెలలు అయింది.. ఇంకా ఎన్నాళ్లు పడుతుందో చెప్పలేకపోతున్నారు వైద్యులు. అసలేమైంది అని ఆరా తీస్తే చాలా సమస్యలే బయటపడుతున్నాయి. తొక్కిసలాట జరిగినప్పుడు బ్రెయిన్‌కు చాలా సేపు రక్త ప్రసరణ ఆగిపోవడంతోనే అసలు సమస్యలు వచ్చాయంటున్నారు డాక్టర్లు.ఆ షాక్‌తోనే శ్రీతేజ్ ఆరోగ్యం ఓ పట్టాన మెరుగుపడటం లేదని.. అప్పుడప్పుడూ కళ్లు తెరుస్తున్నా చలనం లేకుండానే ఉన్నాడంటున్నారు వైద్యులు. ఇది కోమా కాని కోమా అంటున్నారు వాళ్లు. ఆస్పత్రికి తరలించిన తర్వాత రక్త ప్రసరణ జరిగేలా చూసినా కూడా అప్పటికే మెదడుకు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకే వెంటనే కోమాలోకి వెళ్లిపోయాడు ఆ కుర్రాడు. ఉన్నారు. ఆ తర్వాత బయటికి వచ్చినా కూడా లాభం లేదు. శ్రీతేజ్‌ను ఎలాగైనా మామూలు మనిషిని చేయాలని తపిస్తున్నారు బన్నీ టీం. అవసరమైతే విదేశీ వైద్య నిపుణుల సాయం తీసుకోవాలంటున్నారు. కావాలంటే ఫారెన్ కూడా వెళ్లండి.. మేం కూడా తోడుగా వస్తామంటున్నాడు అల్లు అర్జున్. పైగా బన్నీ వాస్ కూడా ఎప్పటికప్పుడు హాస్పిటల్‌కు వచ్చి కుర్రాడి గురించి ఆరా తీస్తున్నాడు. ప్రస్తుతానికైతే శ్రీతేజ్ ఇంకా అచేతనంగానే ఉన్నాడు.. త్వరలోనే ఆ అబ్బాయి కోలుకోవాలని మనం కూడా కోరుకుందాం..!

## మార్చిలో మండుతున్న ఎండలు



**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండుతున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ఉష్ణోగ్రతలు క్రమంగా 40 డిగ్రీలకు చేరువలో ఉన్నాయి.తెలంగాణలోని ఆదిలాబాద్‌లో గురువారం అత్యధిక ఉష్ణోగ్రత నమోదయింది. సాధారణం కన్నా ఏకంగా 4.4 డిగ్రీలు పెరిగి.. 40.3 డిగ్రీలుగా నమోదయింది. బుధవారం రాత్రి కనిష్ఠ ఉష్ణోగ్రత కూడా సాధారణం కన్నా 2 డిగ్రీలు పెరిగి 22.7 డిగ్రీలుగా నమోదయ్యాయి. నిజామాబాద్‌లో పగటిపూట సాధారణం కన్నా 3.2 డిగ్రీలు పెరిగి 40.1 డిగ్రీలు నమోదయింది.ఖమ్మంలో సాధారణ ఉష్ణోగ్రతల కంటే అధికంగా 2.9 డిగ్రీలు అధికంగా పెరిగింది. మరో వైపు శుక్ర, శని, ఆదివారాల్లో రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతుందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. రెండు నుంచి నాలుగు డిగ్రీల వరకు పెరిగే అవకాశాలు ఉన్నాయని ప్రకటించింది.ఆంధ్రప్రదేశ్‌లోని రెంటచింతలలో 42.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. పల్నాడు జిల్లా రెంటచింతలలో ఉష్ణోగ్రతలు భగ్గుమంటున్నాయి. గురువారం రెంటచింతలలో గరిష్ఠ ఉష్ణోగ్రత 42.8 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 28.4 డిగ్రీలుగా నమోదు అయ్యాయి. ఏటా రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యే ప్రాంతాల్లో ఒకటైన రెంట చింతలలో ఎండలకు ప్రజలు హడలిపోతు న్నారు. గతంలో రెంటచింతలలో గరిష్ట ఉష్ణోగ్రత 49 డిగ్రీలకుపైగా నమోదయ్యాయి. ఈ ఏడాది ముందస్తు హెచ్చరికలతో జనం బెంబేలెత్తి పోతున్నారు.హిందూ మహా సముద్ర పరిసరాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుండటంతో వాతావరణంలో వేడిగాలులు పెరిగాయి. ఉపరితల ఆవర్తనం దిశగా ఎడారి నుంచి పొడిగాలులు వాయువ్య, మధ్య, దక్షిణ భారతం మీదుగా వీస్తున్నాయి. దీంతో కోస్తా, రాయలసీమల్లో అనేకచోట్ల వేడి వాతావరణం నెలకొంది. ప్రధానంగా ఉత్తర కోస్తాలోని అనేక ప్రాంతాల్లో గురువారం వడగాడ్పులు వీచాయి.ఈ ఏడాది వేసవి సీజన్లో తొలిసారిగా రాష్ట్రంలో పలుచోట్ల 40 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమో దయ్యాయి. నంద్యాలలో 40.2, అనంతపురం, నందిగామల్లో 40.1, జంగమహేశ్వరపురంలో 39.9. తునిలో 39.5 డిగ్రీలు నమోద య్యాయి. ఈనెల 16వ తేదీ వరకు కోస్తాలో అనేక ప్రాంతాల్లో వడగా డ్పులు వీస్తాయని, రాయలసీమలో వేడి వాతావరణం కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది.

# సర్కారీ స్కూళ్లలో ఏఐ



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఎంపిక చేసిన ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 15 నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) ఏ.ఐ ను వినియోగిస్తూ సులభతరంగా విద్యాబోధన చేసేందుకు చర్యలు చేపట్టారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ ఈ విషయమై జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో ప్రకటించారు. పాఠశాల విద్యార్థుల పరిజ్ఞానం, నైపుణ్యం పెరిగేందుకు చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా రాష్ట్రంలోని సర్కార్ బడుల్లో విద్యార్థుల పఠన సామర్థ్యాలను పెంచేందుకు ఏఐ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఫిబ్రవరిలో సర్కార్ బడిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన చేసేందుకు గతంలో పైలెట్ ప్రాజెక్టు కింద 6 జిల్లాలో ప్రారంభించారు. వాటిలో..మెదక్ జిల్లాలో బూర్గుపల్లి, మాసాయిపేట , నిజాంపేట,తూప్రాన్, కాళ్లకల్, నర్సాపూర్, మండల పరిషత్ ప్రైమరీ స్కూల్స్ ఎంపికయ్యాయి. భద్రాద్రి జిల్లాలో హన్మాన్బస్తీ, కేటీపీఎస్ కాలనీ, వికలాంగుల కాలనీ, తాతగుడిసెంటర్, పాలకొయ్య తండా, ఓల్డ్ కొత్తగూడెం ప్రైమరీ స్కూల్, ఖమ్మం జిల్లాలో ఎన్ ఎస్ సీ ఖమ్మం, మల్లెమడుగు, పాండురంగాపురం, సత్తుపల్లి, సింగారెడ్డిపాలెం, రాజేంద్రనగర్ ప్రైమరీ స్కూల్స్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జనతానగర్, కొంపల్లి, ప్రగతి నగర్, మల్లాపూర్, ఎల్లమ్మ బండ, బహదూర్పల్లి, నారాయణ పేట్జిల్లాలో గూడె బెల్లూర్, ముడుమల్, కొల్లంపల్లె, దామరగిద్ద, కర్ని, శివాజీ నగర్, వికారాబాద్ జిల్లాలో ఓల్డాండూరు(తెలుగు మీడియం), దౌల్తాబాద్, కొట్బాస్పల్లి, రేగడ్మేల్వేర్, మల్కాపూర్గని, తాండూర్(ఉర్దూ మీడియం) స్కూళ్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను అందించే ప్రోగ్రామ్ అమలైంది.అది మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే 3 నుంచి 5వ తరగతి విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు, అభ్యాస సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రతి జిల్లాలో కొన్ని ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేయడం జరిగింది. ఆయా జిల్లాల్లో ముందస్తుగా ఎంపిక చేసిన పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులకు ఏ.ఐ వినియోగిస్తూ సులభతరంగా విద్యా బోధన చేయాలని నిర్ణయించారు. ఏ.ఐ. కోర్సు ద్వారా విద్యార్థులకు బోధన చేసేందుకు వీలుగా ప్రతి పాఠశాలలో ఐదు కంప్యూటర్లు, అవసరమైన ఇంటర్నెట్ కనెక్షన్, హెడ్ ఫోన్స్ ఇతర సామాగ్రి అందుబాటులో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ కార్యదర్శి సూచించారు. జిల్లాలో ముందుగా ఎంపిక చేసిన పాఠశాలలో ఏ ఏ కోర్సు ద్వారా విద్య బోధన జరుగుతుందని, ఇక్కడ వచ్చే ఫలితాలను అంచనా వేస్తూ భవిష్యత్తులో దీన్ని మరింత విస్తరించి చర్యలు చేపడతామని పేర్కొన్నారు.ఇక ఏఐ ద్వారా విద్యార్థి సామర్థ్యం పెంపొందించే విషయంలో ఏఐ ముఖ్య భూమిక పోషించనుంది. వారి సామర్థ్యం మెరుగుపరిచే విధానంలో ఏఐ ఎంతగానో ఉపయోగపడనుంది.

## చోరీ సొత్తు స్వాధీనం

**నర్సాపురం :** నర్సాపురం స్టీమర్ రోడ్డు మూడవ వార్డులో ఎర్రాప్రగడ వెంకటరత్నం తాళం వేసి ఉన్న ఇంటిలో దొంగతనం జరిగింది ఈ దొంగతనంలో ఐదు కేజీల వెండి దోచుకున్న దొంగలు నరసాపురం టౌన్ స్టేషన్లో కేసు పెట్టిన ఎర్రాప్రగడ వెంకటరత్నం. పోలీసులు చాకచక్యంగా సిసి కెమెరాలు తో దొంగ ను కనిపెట్టి వల ఫన్నీ పట్టుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లా రాజు ఆదాం నయీమ్ అజ్మీ ఆదేశాలతో అదనపు సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ భీమారావు ఆధ్వర్యంలో సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ డాక్టర్ జి. శ్రీ వేద పర్యవేక్షణలో స్టేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి మరియు సబ్ ఇన్స్పెక్టర్ సి.హెచ్.జయలక్ష్మి ఎస్.ఐ. ముత్యాలరావు క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ కే వేణుగోపాలరావు క్రైమ్ పార్టీ పోలీస్ కానిస్టేబుల్స్ ఎస్ చక్రవర్తి. ఎం సుబ్రహ్మణ్యం.బి రాజేష్. వై మణికంఠ కలసి ముద్దాయిని దొంగలించిన సొత్తును స్వాధీన పరుచుకుని ముద్దాయిని అరెస్టు చేశారు. మిగిలిన ముద్దాయిలు త్వరలోనే పట్టుకుంటామని డిఎస్పి డాక్టర్ జి. శ్రీ వేద అన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి డాక్టర్ జి.శ్రీ వేద మాట్లాడుతూ పట్టణంలో పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు.ఎవరైనా బంధువుల ఇంటికి వెళితే ఆ విషయాన్ని పోలీస్ స్టేషన్లో చెప్తే పోలీస్ ప్రహర ఏర్పాటు చేస్తామని డిఎస్పి డాక్టర్ జి. శ్రీ వేద అన్నారు.


# దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారు.

**హైదరాబాద్ :** చట్టసభల్లో ప్రజాస్వామ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి. సభకు అధిపతి స్పీకర్. అటువంటి స్పీకర్ ని పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. స్పీకర్ మీకు మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే అవును మీది కాదు అని మాట్లాడుతూ కనీసం నన్ను సంప్రదించలేదు చెప్పుకోవడానికి అవకాశం కూడా ఇవ్వలేదు మాట్లాడుతున్నారు. ఇవన్నీ గమనిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వం కూడా జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు స్పీకర్ ని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదని అన్నారు. దానికి నిన్న ధర్నాలు చేయడం నియోజకవర్గాల్లో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే ఈరోజు నిరసనలు తెలుపుతున్నారు. ఇది హాస్యాస్పదం ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం రావాలి. సభలో ఏవిధంగా ఉండాలి సభ వేదిక పై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారు. ఇది ప్రజలు గమనించాలి. సభకు కొన్ని సంప్రదాయాలు పద్ధతులు ఉంటాయని అన్నారు. ఉదాహరణకు అబద్ధం అనడానికి కూడా విలువ లేదు సత్యదూరం అనాలి. శాసన సభలో కొన్ని అంశాలు ఉన్నప్పుడు సభ మీ ఒక్కడిదా అంటే ఆయన శాసన సభకు అధిపతి అందులోనె అర్థం ఉంది. దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారు. ఇదే బీఆర్ఎస్ గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించారు భర్తరఫ్ చేశారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా..? ఇటువంటి మాటలు వద్దు ఇటువంటి నిరసనలు ఎతీబ కి మంచిది కాదని అన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం?

**మేడ్చల్ :** మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ మేడ్చల్ లో బిఆర్ఎస్ నేతలు కదం తొక్కరు. బిఆర్ఎస్ నేతలను అడ్డుకోడానికి పోలీసులు ప్రయత్నించగా తోపులాట జరిగింది.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. బిఆర్ఎస్ నేతలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ గ్రంథాలయ చైర్మన్, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకే మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేశారని విమర్శించారు.



# ఖాళీ కడుపుతో గోరువెచ్చని బెల్లం నీరు తాగితే!

ఉదయాన్నే బెల్లం నీరు తాగడం వల్ల శరీరానికి ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బెల్లంలో అనేక రకాల పోషకాలు ఉంటాయి. చక్కెరతో పోల్చితే బెల్లంతోనే లాభాలు ఎక్కువగా ఉన్నాయి. పరగడుపున బెల్లం నీరు తాగడం వల్ల మీ రోజును హెల్తీగా ప్రారంభించవచ్చు అంటున్నారు. బెల్లం నీరు జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. ఇందులోని అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకం, ఉబ్బరం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఉదయం పూట గోరువెచ్చని బెల్లం నీరు తాగితే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఎసిడిటీ, గ్యాస్ సమస్యలతో ఇబ్బందిపడేవారికి ఇది మంచి ఉపశమనం కలిగిస్తుంది. బెల్లం నీరు జీర్ణక్రియను మెరుగుపరిచే ప్రాకృతి టానిక్. మలబద్ధక సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. బెల్లంలో ఉండే నేచురల్ షుగర్ శరీరానికి తక్కువ క్యాలరీలతో ఎనర్జీ అందిస్తుంది. మెటబాలిజం వేగంగా పనిచేసి కొవ్వును కరిగిస్తుంది.బెల్లంలోని పొటాషియం టాక్సిన్స్, అదనపు ఫ్లూయిడ్స్ ను బయటకు పంపి, శరీరాన్ని శుభ్రపరుస్తుంది. బెల్లంలోని ఐరన్ హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. అలసటను తగ్గిస్తుంది. ఉదయాన్నే బెల్లం నీరు తాగితే శరీర శక్తి పెరుగుతుంది.?రక్తపోటు?లో బీపీ లేదా హై బీపీ తో బాధపడేవారు రోజూ ఉదయాన్నే బెల్లం నీరు తాగడం మంచిది. ఇది రక్తనాళాల్లోని చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించి రక్తపోటును నియంత్రణంలో ఉంచుతుంది. బెల్లంలోని వెచ్చని లక్షణాలు గొంతుకు ఉపశమనం కల్పిస్తాయి. దగ్గు, కంజెషన్,ఉబ్బసం, బ్రోన్కైటిస్ నుంచి ఉపశమనం కలుగుతుంది. బెల్లం నీరు జీవక్రియను క్రమబద్ధీకరిస్తుంది. ఆకలిని తగ్గించి బరువు నిర్వహణలో తోడ్పడుతుంది. లివర్ నుండి హానికరమైన టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. రక్తపోటు?లో బీపీ లేదా హై బీపీ తో బాధపడేవారు రోజూ ఉదయాన్నే బెల్లం నీరు తాగడం మంచిది. ఇది రక్తనాళాల్లోని చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించి రక్తపోటును నియంత్రణంలో ఉంచుతుంది. బెల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని కాంతివంతంగా మారుస్తాయి.పింపుల్స్, మురికిని తొలగించడంలో సహాయపడుతుంది. బెల్లంలోని ఐరన్ కంటెంట్ రుతు తిమ్మిరి, ఉబ్బరం, మూడ్ స్వింగ్‌లను తగ్గిస్తుంది. ఒక గ్లాస్ గోరువెచ్చని నీటిని తీసుకోవాలి. ఒక చిన్న ముక్క బెల్లాన్ని వేసి పూర్తిగా కరిగే వరకు కలపాలి. దీన్ని రోజూ ఉదయం ఖాళీ కడుపుతో తాగితే మెరుగైన ఫలితాలు పొందవచ్చు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగితే మంచి ఫలితాలు ఇస్తుంది. భోజనం తర్వాత తాగితే జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

### ప్రతి ఒక్కరికీ ఎంతో ఉపయోగపడే

# సులభమైన వంటింటి చిట్కాలు!

వంటగదిని శుభ్రంగా ఉంచడం, వంట పనులను సులభతరం చేసుకోవడం ప్రతి ఇంట్లో అవసరమే. చిన్నచిన్న చిట్కాలు పాటించడం ద్వారా వంట పనిని వేగంగా, సులభంగా చేసుకోవచ్చు. గుడ్లు ఉడకబెట్టడం, గ్యాస్ బర్నర్ శుభ్రం చేయడం, నెయిల్ పాలిష్ తొలగించడం వంటి చిట్కాలు మీకు ఉపయోగపడతాయి. ఈ సింపుల్ టిప్స్ మీ వంటను సమర్థవంతంగా నిర్వహించేందుకు సహాయపడతాయి. వంటగది నిర్వహణ ఎక్కువ శ్రమ కలిగించే పని అనిపించవచ్చు. కానీ కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా ఈ పనిని చాలా సులభం చేసుకోవచ్చు. మీ గ్యాస్ స్టవ్ నుంచి వంట సామానులు వరకు అన్ని శుభ్రం చేయడంలో సహాయపడే ఈ చిట్కాలను సులభంగా అనుసరించవచ్చు.



నెయిల్ పాలిష్: ఎప్పుడైనా నెయిల్ పాలిష్ నేలపై పడిపోతే దాన్ని శుభ్రం చేయడం కష్టం అనిపిస్తుంది. కానీ దాన్ని సులభంగా శుభ్రం చేయడం కొరకు నెయిల్ పాలిష్ ఆరిన తర్వాత తుడవడానికి ప్రయత్నించండి. అది పూర్తిగా పోకపోతే దాని మీద కొంచెం పెర్ఫ్యూమ్ చల్లి తుడవడం వల్ల అది సులభంగా తొలగిపోతుంది. ఇది చాలా సులభమైన చిట్కా. గ్యాస్ బర్నర్స్: గ్యాస్ బర్నర్లు శుభ్రం చేయడం చాలా మందికి కష్టంగా అనిపిస్తుంది. అయితే ఒక ప్లాస్టిక్ డబ్బాలో కొద్దిగా వెనిగర్, బేకింగ్ సోడా వేసి అందులో బర్నర్లను ఉంచండి. ఆ మిశ్రమం నురుగు వచ్చాక, కొద్దిగా వాషింగ్ లిక్విడ్, నిమ్మ, ఉప్పు వేసి బర్నర్లను సుమారు అరగంట పాటు నానబెట్టండి. ఈ ప్రక్రియ ద్వారా బర్నర్ల మీద ఉన్న మురికి సులభంగా పోతుంది. అవసరమైతే మురికి ఉన్న ప్రదేశాలను తేలికగా రుద్దడం ద్వారా అవి మరింత శుభ్రంగా మారతాయి.

అల్లం, వెల్లుల్లి: సాధారణంగా వంటకాల్లో అల్లం, వెల్లుల్లిని దంచి లేదా తురిమి ఉపయోగిస్తారు. అయితే కాయ తురుముతో తరిగితే వంటకు మరింత రుచి కలుగుతుంది. ఇది అమలుచేయ దగిన చిట్కాగా, వంటకాలకు అదనపు రుచిని అందించడంలో సహాయపడుతుంది.

ఎగ్స్: గుడ్డు పొట్టును సులభంగా తీసేయడం కోసం గుడ్లను ఉడకబెట్టే ముందు వాటర్ లో కొద్దిగా ఆయిల్ వేయండి. ఇలా చేయడం వల్ల గుడ్ల పొట్టును తీసేయడం చాలా ఈజీ అవుతుంది. వంట సమయాన్ని కూడా ఇది తగ్గిస్తుంది. ఎగ్స్ ను కట్ చేయడం: ఎగ్ ను కత్తితో కట్ చేయడం కంటే.. దారంతో కట్ చేయడం ఉత్తమం. దారంతో ఎగ్ ని కట్ చేయడం చాలా ఈజీగా ఉంటుంది. ఒకసారి మీరు ప్రయత్నించి చూడండి.

నిమ్మరసం: నిమ్మరసం సరిగా తీసేందుకు స్లాట్డ్ చెంచా ఉపయోగించండి. ఈ పద్ధతి ద్వారా నిమ్మ గింజలు చెంచాలోనే ఉండిపోతాయి. తగినంత రసం మాత్రమే బయటకు వస్తుంది. ఇలా చేయడం ద్వారా మీరు వంటకాలకు అవసరమైన నిమ్మరసాన్ని సులభంగా పొందవచ్చు. ఇలాంటి కొన్ని సులభమైన వంటగది చిట్కాలు.. వంట పనులను, వంట సామానుల శుభ్రతను సులభతరం చేస్తాయి.


# వాల్‌నట్స్ తింటే ఆరోగ్యానికి ఎంత మేలో..?

వాల్‌నట్స్ అత్యంత పోషకవంతమైనవి. ఇవి ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటి పోషకాలు అందిస్తాయి. ప్రతిరోజూ వాల్‌నట్స్ తినడం వల్ల గుండె ఆరోగ్యం, మెదడు శక్తి, బరువు నియంత్రణ, జీర్ణక్రియ మెరుగుపాటు, చర్మం, జుట్టు ఆరోగ్యం వంటి అనేక ప్రయోజనాలు పొందవచ్చు. వాల్‌నట్స్ అనేవి శరీరానికి పోషకాలు అందించే అత్యంత ఆరోగ్యకరమైన గింజలు. వీటిలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రతిరోజూ వాల్‌నట్స్ తినడం వల్ల శరీరానికి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. వాల్‌నట్స్‌లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ మన శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. ఇవి తిన్నప్పుడు పొట్ట నిండినట్లుగా అనిపిస్తుంది. ఆకలి కాకుండా కంట్రోల్ చేస్తాయి. దీని వల్ల ఎక్కువ తినకుండా ఉండడం సాధ్యమవుతుంది. ఫైబర్ ఎక్కువగా ఉండటంతో ఇది జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తుంది. ఇలా వాల్‌నట్స్ తినడం వల్ల బరువు తగ్గేందుకు సహాయపడుతుంది. వాల్‌నట్స్ తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి. దీని వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు బాగా నియంత్రించబడతాయి. మధుమేహంతో బాధపడుతున్నవారికి ఇది మంచిది. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు వాల్‌నట్స్ ఒక మంచి చిరుతిండిగా ఉంటుంది. వాల్‌నట్స్‌లోని మంచి కొవ్వులు గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. వాల్‌నట్స్ తినడం ద్వారా చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఇది గుండె పనితీరును మెరుగుపరచి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వాల్‌నట్స్‌లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర వహిస్తాయి. వాల్‌నట్స్ తినడం వల్ల పేగుల్లో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది గట్ మైక్రోబయోమ్‌ని



మెరుగుపరుస్తుంది. శరీరంలో జీర్ణక్రియ బాగా జరిగేందుకు ఇది సహాయపడుతుంది. దీనివల్ల రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. మంచి పేగు ఆరోగ్యం శరీరంలో పలు రకాల వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. వాల్‌నట్స్‌లో భాస్వరం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలకు అవసరమైన పోషకాలు అందిస్తాయి. వాల్‌నట్స్ తినడం వల్ల ఎముకలు బలంగా మారుతాయి. దీని వల్ల ఆస్టియోపోరోసిస్ వంటి ఎముక సంబంధిత సమస్యల రాక తగ్గించుకోవచ్చు. వాల్‌నట్స్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. వాల్‌నట్స్ తినడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. దీని వల్ల అల్జీమర్స్ వంటి మెదడు సమస్యల రాక తగ్గవచ్చు. వాల్‌నట్స్‌లో విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో, వృద్ధాప్య లక్షణాలను ఆలస్యంగా రాకుండా చేయడంలో సహాయపడతాయి. అలాగే జుట్టు కుదుళ్లకు పోషణ అందించి జుట్టు బలంగా, మెరిసేలా మారుస్తాయి. వాల్‌నట్స్ తినడం వల్ల ఇలా శరీరానికి అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయి.

# ఈ పండు జీర్ణశక్తికి సూపర్ హీరో



మనం తీసుకునే ఆహారం మన ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుంది. అందుకే సరైన ఆహారాలు తినమని వైద్యులు చెబుతుంటారు.. అప్పుడే ఎలాంటి రోగాలు దరిచేరకుండా ఆరోగ్యంగా ఉంటారు. మంచి ఆరోగ్యం కోసం పండ్లు తప్పనిసరిగా తినమని చెబుతుంటారు.. మనం రోజూ తినే ఆహారంలో విటమిన్లు, ప్రొటీన్లు సమృద్ధిగా అందాలంటే.. సమతుల్య ఆహారం తప్పనిసరి.. అందులో భాగంగా పండ్లను కూడా క్రమం తప్పకుండా తీసుకోవాలి. అందులో ఒకటి సపోటా పండు. ఈ పండు తింటే మనకు సహజసిద్ధంగా ఎనర్జీ అందిస్తుంది. సపోటా పండు మామిడి పండుతో సమానంగా తియ్యగా ఉంటుంది. రోజు రెండు సపోటా పండ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు అనేకం అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది మన శరీరానికి తక్షణ శక్తి అందిస్తుంది. అంతేకాదు మన ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తుంది. సపోటాలో విటమిన్లు బి, సి, ఇ, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, మాంగనీస్, ఫైబర్, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు కూడా పుష్కలంగా దొరుకుతాయి. ఇది మీ రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దగ్గు, జలుబు వంటి చిన్న వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. సపోటా పండ్లను రెగ్యూలర్‌గా తీసుకోవటం వల్ల చర్మ ఆరోగ్యం కూడా బాగుంటుంది. అంతే కాదు జుట్టు ఆరోగ్యానికి కూడా తోడ్పడుతుంది సపోటా. ఈ పండులో విటమిన్ ఇ, ఎ, సి పుష్కలంగా ఉండటం వల్ల చర్మం సహజంగా మెరుస్తుంది. దృష్టి సమస్యలతో బాధపడేవారికి సపోటా మంచిగా పనిచేస్తుంది. విటమిన్ ఎతో నిండి ఉంటుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలకు సపోటా ఎంతో మేలు చేస్తుంది. ఈ పండు కేవలం రుచికరమైనది కాదు.. ఇది బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. ఇందులోని అధిక ఫైబర్ కంటెంట్ శరీరంలో పేరుకుపోయిన సూక్ష్మపోషకాలను కరిగించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే విటమిన్లు శరీరం సరిగ్గా పని చేసేందుకు సహాయపడతాయి. సపోటా పండు కొలెస్ట్రాల్ లేనిది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మీ గుండెకు మంచి ఆరోగ్యాన్ని ఇస్తుంది. ఇందులో విటమిన్ బి, ఇ పుష్కలంగా ఉంటుంది. ఫైబర్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లతో సపోటా జీర్ణశక్తికి సూపర్ హీరోలాంటిది.

# బిజినెస్

## హెూళీ వేళ షాకిచ్చిన బంగారం ధరలు



హెూళీ పండగ వేళ బంగారం కొనుగోలు చేయాలనుకునేవారికి సడెన్ షాక్ తగిలింది. గత కొద్ది రోజులుగా పరుగులు పెడుతున్న పసిడి ధరలు ఇప్పుడు మళ్లీ రెక్కలు వచ్చాయి. ఈరోజు ఉదయం 7 గంటల సమయానికి దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం ధరలు మరింత పుంజుకున్నాయి. గత కొద్ది రోజులుగా తగ్గుతూ పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు.. ఈరోజు హెూళీ పండగ వేళ మరింత పుంజుకున్నాయి. మార్చి 14న ఉదయం 7 గంటల సమయానికి దేశీయ మార్కెట్లో పసిడి ధరలు స్వల్పంగా పెరిగాయి. దేశంలోని పలు ప్రధాన నగరాలతోపాటు ఇటు తెలుగు రాష్ట్రాల్లోనూ బంగారం ధరలకు రెక్కలు వచ్చాయి. ఈరోజు ఉదయం హైదరాబాద్ లో 24 క్యారెట్ల గోల్డ్ రేట్ మొదటిసారిగా రూ.90 వేల మార్క్ చేరింది. అటు ఇప్పటికే వెండి సైతం లక్ష రూపాయాలను చేరుకున్న సంగతి తెలిసిందే. దీంతో బంగారం, సిల్వర్ కొనాలనుకునేవారికి ఈ పండగ వేళ షాక్ తగిలింది. ఈరోజు ఉదయం దేశీయ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.88,590కి చేరింది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.81,210వద్ద కొనసాగుతుంది. హైదరాబాద్ మార్కెట్లో ఈరోజు ఉదయం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 88,590 ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.81,210కు చేరింది. అలాగే విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లోనూ ఇవే బంగారం ధరలు కొనసాగుతున్నాయి. ఇక చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 88,590 ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.81,210కు చేరింది. అలాగే ముంబైలో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ 88,590 ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.81,210కు చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.88,740, 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రూ.81,360 వద్ద కొనసాగుతుంది. అలాగే కోల్ కత్తా, బెంగుళూరు, కేరళ, పూణే వంటి నగరాల్లోనూ 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.88,740కు చేరింది.

## శంషాబాద్ క్లస్టర్‌లో గిడ్డంగులకు భలే గిరాకీ



గడిచిన ఏడాదిలో హైదరాబాద్‌లో గిడ్డంగుల డిమాండ్ 35 లక్షల చదరపు అడుగులుగా నమోదయ్యిందని రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ నైట్‌ఫ్రాంక్ ఇండియా రిపోర్ట్ చేసింది. మొత్తం లావాదేవీల్లో తయారీ రంగం అత్యధికంగా 34 శాతం వాటాను.. రిటైల్ రంగం 33 శాతం వాటాను కలిగి ఉన్నాయి. బెంగళూరు-హైదరాబాద్ జాతీయ రహదారి శంషాబాద్ క్లస్టర్‌లో గిడ్డంగులకు ఎక్కువ డిమాండ్ చోటు చేసుకుంది. గతేడాది మొత్తం లావాదేవీల్లో శంషాబాద్ క్లస్టర్ ఏకంగా 47 శాతం వాటాను కలిగి ఉండటం విశేషం. ఈ క్లస్టర్‌లో శంషాబాద్, ఎరోట్రోపోలిస్, శ్రీశైలం హైవేస్, బొంగ్లూర్, కొతూర్, షాద్‌నగర్ ప్రాంతాలు ఈ క్లస్టర్‌లో వస్తాయి. 2024లో హైదరాబాద్ గిడ్డంగుల మార్కెట్‌లో సగటున చదరపు అడుగుకు రూ.20.7 అద్దె చెల్లింపులు జరిగాయి. ఇంతక్రితం ఏడాదితో పోల్చితే అద్దెలో 1 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. మెడ్చల్ క్లస్టర్ 46 శాతం, పటాన్‌చెరు క్లస్టర్ 7 శాతం చొప్పున వాటాను కలిగి ఉన్నాయి.

## టాటా టియాగో లవర్స్‌కు గుడ్‌న్యూస్..
# నయా వెర్షన్‌లో అదిరే ఫీచర్స్

భారత ఆటోమొబైల్ రంగంలో అప్‌డేట్స్ ఫీవర్ నడుస్తుంది. చాలా కంపెనీలు మార్చి నుంచి తమ మోడల్స్ కార్లు, బైక్‌లను 2025 వెర్షన్‌ను అప్‌డేట్ చేసి రిలీజ్ చేస్తున్నాయి. ఇదే బాటలో టాటా కంపెనీ కూడా తన టియాగో కారును ఎన్‌ఆర్‌జీ పేరుతో అప్‌డేట్ చేసింది. సరికొత్త ఫీచర్స్‌తో పాటు ఆకర్షణీయ రంగుల్లో ఈ కారు అందుబాటులో ఉంది. టాటా టియాగో ఎన్‌ఆర్‌జీ కారును కొత్త ఫీచర్లు, స్టైలింగ్ అప్‌డేట్స్, కొత్త ట్రాన్స్ మిషన్ ఎంపికను తీసుకువచ్చింది. 2025 టాటా టియాగో ఆన్‌ఆర్‌జీ ధర ఇప్పుడు రూ.7.2 లక్షల నుంచి రూ.8.75 లక్షల (ఎక్స్-షోరూమ్) వరకు ఉంది. ఈ కారు టాప్-స్పెక్ ఎక్స్‌జెడ్ ట్రిమ్ మాత్రమే అందుబాటులో ఉంది. ఎంట్రీ- లెవల్ ఎక్స్‌టీ ట్రిమ్ 2025 టియాగో వెర్షన్‌లో అందుబాటులో ఉండదు. కొత్త టియాగో ఎన్‌ఆర్‌జీ పెద్ద ఇన్ఫోటైన్మెంట్ స్క్రీన్‌తో ఆకర్షణీయ సీఎన్‌జీ-ఏఎంటీ ఎంపికతో వస్తుంది. 2025 టాటా టియాగో ఎన్‌ఆర్‌జీ నూతన స్టైలింగ్ అప్‌డేట్స్‌తో వస్తుంది. కొత్త మ్యాట్ బ్లాక్ క్లాడింగ్‌తో పునఃరూపకల్పన చేసిన బంపర్, ముందు, వెనుక భాగంలో మందమైన సిల్వర్ స్కిడ్ ప్లేట్ ఉన్నాయి. 15 అంగుళాల స్టీల్ వీల్స్ వేర్వేరు కవర్లతో వస్తున్నాయి. టాటా టియాగో ఎన్‌ఆర్‌జీ మరింత దృఢంగా కనిపించేలా నల్లటి క్లాడింగ్‌తో వస్తుంది.

టాటా టియాగో ఎన్‌ఆర్‌జీ క్యాబిన్ విషయానికి వస్తే వైర్లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లేతో కూడిన పెద్ద 10.25 అంగుళాల ఇన్ఫోటైన్మెంట్ యూనిట్ ఆకట్టుకుంటుంది. అలాగే రివర్స్ కెమెరా, ఆటో హెడ్ల్యాంప్, వైపర్లు, డిజిటల్




ఇన్స్ట్రుమెంట్ కన్సోల్ వంటివి అదనపు ఆకర్షణగా నిలుస్తాయి. స్టాండర్డ్ టియాగోతో పోలిస్తే టియాగో ఎన్‌ఆర్‌జీ సీట్లు, డోర్ ప్యాడ్లు, డాష్‌బోర్డ్‌తో సహా పూర్తిగా బ్లాక్ క్యాబిన్‌తో వస్తుంది. ఆకర్షణీయ టాటా లోగోతో టూ-స్పోక్ స్టీరింగ్ వీల్ ఆకట్టుకుంటుంది. టాటా టియాగో ఎన్‌ఆర్‌జీకి 5 స్పీడ్ మాన్యువల్, ఏఎంటీ యూనిట్‌తో జత చేసిన 84.8 బీహెచ్‌పీ 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజన్ శక్తినిస్తుంది. సీఎన్‌జీ వెర్షన్ 71 బీహెచ్‌పీను ఉత్పత్తి చేయడానికి డిట్యూన్ చేశారు. 5 స్పీడ్ మాన్యువల్, ఏఎంటీ యూనిట్‌తో జత చేసి వస్తుంది. సీఎన్‌జీ-ఏఎంటీ మోడల్స్‌లో పూర్తిగా కొత్త ఎంపికగా ఉంటుంది. గత సంవత్సరం టియాగో సీఎన్‌జీలో ప్రవేశ పెట్టారు. అప్‌డేటెడ్ టాటా టియాగో ఎన్‌ఆర్‌జీ మారుతి సుజుకి స్విఫ్ట్, హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ వంటి కార్లకు గట్టి పోటీనిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# ఆకర్షిస్తున్న స్ప్లెండర్ ప్లస్ నయా వెర్షన్

భారతదేశంలో మధ్యతరగతి ప్రజలు సౌకర్యవంతమైన బైక్ అంటే స్ప్లెండర్ ప్లస్ అని టక్కున చెబుతున్నారు. మొదట్లో హీరో-హెూండా బ్రాండ్ ద్వారా అందుబాటులో ఈ బైక్‌ను అనంతర పరిస్థితుల్లో హీరో కంపెనీ రిలీజ్ చేస్తుంది. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు సూపర్ ఫీచర్స్‌తో ఈ బైక్‌ను అప్‌డేట్ చేస్తున్నారు. అయితే తాజాగా ఈ బైక్ 2025 వెర్షన్‌ను కంపెనీ ప్రకటించింది. హీరో మోటోకార్ప్ తన బెస్ట్ సెల్లింగ్ మోటార్ సైకిల్ స్ప్లెండర్ ప్లస్‌ను అదిరే ఫీచర్స్‌తో అప్‌డేట్ చేసింది. 2025 హీరో సెండర్ ప్లస్ ఇటీవల హీరో డీలర్ల వద్దకు చేరింది. ముఖ్యంగా ఫ్రంట్ డిస్క్ బ్రేక్‌తో ఈ బైక్‌ను అప్‌గ్రేడ్ చేశారు. అలాగే ఈ బైక్‌లో కొత్త కలర్ ఆప్షన్లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. 2025 హీరో సెండర్ ప్లస్ ప్రస్తుత మోడల్ మాదిరిగానే డిజైన్ ఉంది. అయితే ఫీచర్స్‌పరంగా కొన్ని ప్రధాన మార్పులు ఉన్నాయి. 2025 సెండర్ ప్లస్ స్ప్లెషాట్ కనీసం మరో రెండు కొత్త కలర్ ఆప్షన్లతో వస్తుంది. గోల్డ్ డెకల్‌తో కూడిన ఎరుపు రంగులో ఉంటే మరొకటి బూడిద




రంగులో ఉంటుంది. ఈ కొత్త కలర్ స్కీమ్స్‌తో పాటు కొత్త సెండర్ ప్లస్ అప్‌డేటెడ్ బాడీ గ్రాఫిక్స్ కూడా వస్తుందని భావిస్తున్నారు. 2025 హీరో సెండర్ ప్లస్ హార్డ్ వేర్ అప్ గ్రేడ్ల విషయానికి వస్తే ఫ్రంట్ డిస్క్ బ్రేక్ ఒక పెద్ద మార్పుగా ఉంటుంది. కొత్త హీరో సెండర్ ప్లస్‌ను ఫ్రంట్ డిస్క్ బ్రేక్ హీరో స్ప్లెండర్ ప్లస్ ఎక్స్ క్లో అందుబాటులో ఉంటుంది. అలాగే డిజిటల్ స్క్రీన్‌తో వచ్చే ఆధునిక వెర్షన్‌లా ఉంటుంది. డిస్క్ బ్రేక్ ఇప్పటికే ఉన్న డ్రమ్ బ్రేక్ సెటప్‌తో పోలిస్తే మెరుగైన బ్రేకింగ్ పవర్‌తో మోటార్ సైకిల్‌కు సంబంధించిన భద్రతా గుణాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. అయితే ఈ బైక్ వెనుక టైర్ డ్రమ్ బ్రేక్ సెటప్‌తో వస్తుంది. పవర్ ట్రెయిన్ విషయానికి వస్తే ముందు భాగంలో మోటార్ సైకిల్ 97.2 సీసీ ఎయిర్-కూల్డ్ ఇంజిన్‌తో వస్తుంది. ప్రస్తుత మోడల్స్ 7.91 బీహెచ్‌పీ పీక్ పవర్, 8.05 ఎన్‌ఎం గరిష్ట టార్క్ ఉత్పత్తి చేస్తుంది. 2025 హీరో సెండర్ ప్లస్ స్పెసిఫికేషన్లు పెద్దగా మారకుండా ఉంటాయని భావిస్తున్నప్పటికీ ఇంజిన్ ఓబీడీ-2బీ నార్మ్ కంప్లైయన్స్‌తో అప్‌డేట్ ఉంటుంది. ట్రాన్స్‌మిషన్ డ్యూటీ కోసం మోటార్ సైకిల్ నాలుగు-స్పీడ్ గేర్ బాక్స్‌తో ఆకట్టుకుంటుంది. కొత్త సెండర్ ప్లస్ ఎప్పుడు విడుదల అవుతుందో? హీరో మోటోకార్ప్ ఇంకా వెల్లడించలేదు. హీరో సెండర్ ప్లస్ ప్రస్తుత ధర రూ.77,176 రూ.79,926 (ఎక్స్-షోరూమ్) వద్ద అందుబాటులో ఉంటే, కొత్త సెండర్ ప్లస్ కొంచెం ఎక్కువ ధరకు వస్తుందని అంచనా వేస్తున్నారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ వీక్షణలో నయా రికార్డు

# స్పోర్ట్స్

ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ వ్యూయర్‌షిప్‌నకు సంబంధించిన వివరాలు ఐసిసి విడుదల చేసింది. ఈ టోర్నమెంట్‌కు 540.3 కోట్లకు పైగా వ్యూస్ వచ్చినట్లు... వాచ్ టైమ్ ఏకంగా 11వేల కోట్ల నిమిషాలకు పైగా నమోదయినట్లు వెల్లడించింది. అంతేకాదు.. ఓవరాల్‌గా 6.2 కోట్ల మంది వ్యూయర్స్ ఈ మెగా ఈవెంట్‌ను వీక్షించినట్లు బ్రాడ్‌కాస్టర్ వెల్లడించింది. కాగా పాకిస్తాన్‌లో 1996 తర్వాత ఓ ఐసిసి టోర్నీ జరగడం ఇదే తొలిసారి. ఇక ఫిబ్రవరి 19న పాకిస్తాన్‌లో మొదలైన ఈ వన్డే ఈవెంట్ మార్చి 9న భారత్-న్యూజిలాండ్ మధ్య దుబారు వేదికగా ఫైనల్‌తో ముగిసింది. 2025 చాంపియన్స్ ట్రోఫీని కోట్లాది మంది వీక్షించడంలో ఆశ్చర్యమేమీ లేకపోయినా.. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా 540 కోట్లకు పైగా వ్యూస్ రావడం ఇదే తొలిసారి. స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్స్' 18 నెట్‌వర్క్‌లో టీవీలో ప్రసారాలు జరుగగా.. జియో హాట్‌స్టార్‌లోనూ ప్రత్యక్ష ప్రసారం చేశారు. కాగా మిగతా మ్యాచ్‌లతో పోలిస్తే టీమిండియా-న్యూజిలాండ్ మధ్య ఫైనల్‌కు అత్యధిక వ్యూస్ వచ్చినట్లు తెలుస్తోంది. ఈ టైటిల్ పోరుకు ఏకంగా 124.2 కోట్ల వీక్షణలు వచ్చాయి. కాగా మొత్తంగా చాంపియన్స్ ట్రోఫీకి వచ్చిన వ్యూయర్‌షిప్‌లో ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, గోవా, పంజాబ్,




హర్యానా రాష్ట్రాల నుంచి 38 శాతం మేర వ్యూస్ వచ్చినట్లు సమాచారం. ఇక వైఫై సాయంతో మ్యాచ్ వీక్షించిన రాష్ట్రాల్లో మహారాష్ట్ర ముందు ఉంది. కాగా 16 మాధ్యమాల్లో చాంపియన్స్ ట్రోఫీని ప్రసారం చేశారు. తొమ్మిది భాషల్లో కామెంట్రీ ఇచ్చారు.

## రోహిత్ రిటైర్మెంట్ ఇప్పట్లో లేనట్టే!

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తాడనే వార్తలు కొన్ని రోజులుగా మెయిన్ మీడియా, సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఛాంపియన్స్ ట్రోఫీ ముగిసిన వెంటనే రోహిత్ రిటైర్మెంట్ గురించి ప్రకటన చేస్తాడని జాతీయ మీడియాలో వార్తలు వెల్లువెత్తాయి. కానీ రోహిత్ మాత్రం రిటైర్మెంట్‌పై ఎలాంటి ప్రకటన చేయలేదు. మరికొన్నేళ్ల పాటు క్రికెట్‌లో కొనసాగుతాననిస్పష్టంచేశాడు. దీంతో రోహిత్ రిటైర్మెంట్ విషయంలో వచ్చిన వార్తల్లో పసలేదని తేలిపోయింది. 2027లో జరిగే వన్డే ప్రపంచకప్ వరకు టీమిండియాలో కొనసాగాలని రోహిత్ భావిస్తున్న విషయం స్పష్టమైంది. ఇక బిసిసిఐ పెద్దలు కూడా రోహిత్ వచ్చే వరల్డ్‌కప్ కెప్టెన్‌గా కొనసాగాలని కోరుకుంటున్నారు. రోహిత్ కూడా మరికొన్నళ్ల పాటు వన్డేలు, టెస్టుల్లో ఆడాలనే లక్షంతో కనిపిస్తున్నాడు. రోహిత్ తన సారథ్యంలో భారత్ రెండు ఐసిసి ట్రోఫీలు సాధించింది. రోహిత్ కెప్టెన్సీలో టీమిండియా టి20 వరల్డ్‌కప్‌ను గెలుచుకుంది. తాజాగా పాకిస్థాన్ ఆతిథ్యం ఇచ్చిన ఛాంపియన్స్ ట్రోఫీలోనూ విజేతగా నిలిచింది. వన్డే వరల్డ్‌కప్, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఫైనల్‌కు చేరినా ట్రోఫీని సాధించడంలో విఫలమైంది. ఈసారి ఆ లోటును తీర్చుకోవాలని భావిస్తున్నాడు. ఈ రెండు ట్రోఫీలు ముగిసే వరకు కెప్టెన్‌గా కొనసాగాలని భావిస్తున్నాడు. బిసిసిఐ కూడా దీనికి సానుకూలంగా ఉండడంతో రోహిత్ కెప్టెన్‌గా ఉండే అవకాశాలు అధికంగా ఉన్నాయి. రానున్న ఐపిఎల్‌లో రోహిత్ ముంబైకి ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. ఈటోర్నమెంట్‌లో మెరుగైన ఆటను కనబరిస్తే రోహిత్ ఆత్మవిశ్వా సం రెట్టింపు అవుతుందనడంలో సందేహం లేదు. ఇక భారత్‌కు




లభించిన అత్యుత్తమ కెప్టెన్‌లలో రోహిత్ ఒకడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. అతని సారథ్యంలో భారత్ మూడు ఫార్మాట్‌లలోనూ మెరుగైన ప్రదర్శన కనబరిచింది. టి20 వరల్డ్‌కప్ గెలిచిన తర్వాత రోహిత్ పొట్టి క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ సాధించిన వెంటనే వన్డేలకు కూడా వీడ్కో లు పలుకుతాడని వార్తలు వినిపించాయి. కానీ హిట్‌మ్యాన్ మాత్రం ఈ ఊహాగానాలకు తెరదించుతూ తనకు ఇప్పట్లో రిటైర్మెంట్ ఆలోచన లేదని తేల్చి చెప్పాడు. దీంతో మరికొన్నేళ్ల పాటు రోహిత్ టీమిండియా కెప్టెన్‌గా కొనసాగడం ఖాయం.


## డబ్ల్యుపిఎల్ ఫైనల్‌కు ముంబయి



మహిళల ప్రిమియర్ లీగ్ (డబ్ల్యుపిఎల్) కీలక పోరులో ముంబయి ఇండియన్స్ మహిళలు సత్తా చాటారు. ఫైనల్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ముంబయి జట్టు 47 పరుగుల తేడాతో గుజరాత్ జెయింట్‌ను చిత్తుచేసింది. గురువారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ముంబయి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 213పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా.. అనంతరం గుజరాత్ జెయింట్‌ను 19.2 ఓవర్లలో 166పరుగులకే ఆలౌట్ చేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ బ్యాటర్లలో గిబ్సన్(34), లిచ్‌ఫీల్డ్(31), ఫుల్మాలీ(30) మాత్రమే రాణించారు. ముంబయి బౌలర్లు మాథ్యూస్(3/31), అమేలియా కెర్(2/28), ఇస్మాయిల్, స్కీవర్ బ్రంట్ ఒక్కో వికెట్‌తో సత్తా చాటారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ మాథ్యూస్‌కు దక్కింది. దీంతో హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యంలోని ముంబయి ఇండియన్స్ మరోసారి టైటిల్ సమరానికి సిద్ధమైంది. అంతకుముందు ముంబయి బ్యాటర్లు హేలీ మాథ్యూస్, స్కీవర్ బ్రంట్ అర్ధసెంచరీలతో మెరిసారు. మరోవైపు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ కూడా ధనా ధన్ ఇన్నింగ్స్‌తో రాణించింది. దీంతో టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ముంబయి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 213పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. తొలుత ముంబయి ధాటిగానే ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. ఓపెనర్ యాస్టికా భాటియా 15పరుగులకే ఔటైనా.. ఆ తర్వాత మాథ్యూస్(77బీ 50బంతుల్లో 10ఫోర్లు, 2సిక్సర్లు), స్కీవర్ బ్రంట్(77బీ 41బంతుల్లో 10ఫోర్లు, 2సిక్సర్లు) ధనా ధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. వీరిద్దరూ 2 వికెట్‌కు ఏకంగా 133పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. చివర్లో హర్మన్(36బీ 12బంతుల్లో 2ఫోర్లు, 4సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడింది. దీంతో ముంబయి ఇండియన్స్ నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 213పరుగులు చేసింది. గుజరాత్ బౌలర్లలో గిబ్సన్‌కు రెండు, కశ్వీ గౌతమ్‌కు ఒక వికెట్ దక్కాయి.

# అంతులేని ప్రచారాల్లో అల్లు అర్జున్

పుష్ప 2 ది రూల్ తర్వాత ఐకాన్ స్టార్ బన్నీ చేయబోయే కొత్త సినిమా గురించి పరిశ్రమ, మీడియా వర్గాల్లో ఎడతెగని ప్రచారాలు జరుగుతూనే ఉన్నాయి. త్రివిక్రమ్ శ్రీనివాస్ తో చేయాల్సిన ఫాంటసీ మూవీ ఆలస్యమయ్యేలా ఉండటంతో అట్లీతో ఒక ప్యాన్ ఇండియా పూర్తి చేయాలనుకున్నది నిజమే. దానికి అనుగుణంగా స్క్రిప్ట్ పనులు కొలిక్కి వచ్చాయి. అయితే ఆరు వందల కోట్లకు పైగా బడ్జెట్ డిమాండ్ చేస్తున్న ఈ ప్రాజెక్టు మీద అంత పెట్టుబడి వర్కౌట్ అవుతుందానే అనుమానంతో సన్ పిక్చర్స్ వెనక్కు తగ్గినట్టు వచ్చిన పుకారు అభిమానుల్లో కొత్త కన్ఫ్యూజన్ రేపింది. దాని స్థానంలో దిల్ రాజు ప్రవేశించారనేది ఇంకో ట్విస్ట్. నిజానిజాలు కాసేపు పక్కనపెడితే అల్లు అర్జున్ మార్కెట్ మీద ఎవరికి ఎలాంటి అనుమానాలు లేవన్నది వాస్తవం. అన్నీ పుష్ప లాగా అంతే రెవిన్యూ చేస్తాయన్న గ్యారెంటీ లేకపోవచ్చు. కానీ కనీసం అయిదారు వందల కోట్లను థియేటర్, నాన్ థియేటర్ హక్కుల రూపంలో వెనక్కు తేగలిగే స్టామినా బన్నీ సంపాదించుకున్నాడనేది నిజం. కాకపోతే ఏ దర్శకుడితో చేస్తున్నాడనేది మార్కెట్ లెక్కలను నిర్ణయిస్తుంది. జవాన్ బ్లాక్ బస్టరే, అందులో అనుమానం లేదు. అయితే ఆ సినిమా దర్శకుడిగా కలిగిన ప్రయోజనం కన్నా నిర్మాతగా వ్యవహరించిన బేబీ జాన్ వల్ల జరిగిన డ్యామేజే ఇప్పుడు అట్లీ రేంజుని తగ్గించిందనేది ముంబై కథనం.



## బ్లాక్ శారీలో అందాలతో మురిపిస్తున్న నేహా మాలిక్





## ఉప్పొంగుతున్న పరువాలతో అదరహో అనిపిస్తున్న మలైకా అరోరా



# పట్టువదలనంటున్న బిచ్చగాడు హీరో

వన్ మూవీ వండర్ లాగా ఎప్పుడో దశాబ్దం క్రితం బిచ్చగాడుతో బ్లాక్ బస్టర్ సాధించిన విజయ్ ఆంటోనీ పాతిక సినిమాలు పూర్తి చేసుకోబోవడం విశేషమే. తన పాతికవ మూవీ భద్రకాళి (తమిళంలో శక్తి తిరుమగన్) త్వరలోనే విడుదలకు సిద్ధమవుతోంది. నిన్న టీజర్ లాంచ్ చేశారు. మైత్రి సంస్థ పంపిణి బాధ్యతలు తీసుకున్న ఈ యాక్షన్ డ్రామా కాన్సెప్ట్ కొంచెం కొత్తగా, అర్థం కానట్టుగా వెరైటీగా కట్ చేశారు. ఆరు వేల కోట్ల స్కామ్ జరిగితే ప్రభుత్వం తలకిందులయ్యే పరిస్థితి తలెత్తుంది. దానికి కిట్టు అనే యువకుడు కారణమని తెలుసుకున్న పోలీసులు అతని వెంట పడతారు. అతనెవరనేది అసలు స్టోరీ. పాయింట్ కాస్త విభిన్నంగానే అనిపిస్తోంది. విమర్శకులు మెచ్చుకున్న అరువి లాంటి సోషల్ మెసేజ్ సూపర్ హిట్ ఇచ్చిన అరుణ్ ప్రభు దీనికి దర్శకత్వం వహించాడు. విషయమున్న డైరెక్టర్ దొరికాడు కాబట్టి విజయ్ ఆంటోనీ ఈసారి సక్సెస్ సాధిస్తాడేమో చూడాలి. ఎందుకంటే తెలుగులో అతని కొత్త సినిమాలు ఎన్ని వచ్చాయో ఎన్ని పోయాయో గుర్తించే లోపే థియేటర్లలో మాయమైపోతున్నాయి. కనీసం ఓటిటిలోనూ పెద్దగా ఆదరణ దక్కడం లేదు. బిచ్చగాడు 2 ఒకటే డీసెంట్ వసూళ్లు దక్కించుకోగా మిగిలినవి చాలా మటుకు కనీసం బ్రేక్ ఈవెన్ కూడా అందుకోలేకపోయాయి. ఈ నేపథ్యంలో భద్రకాళి హిట్ కావడం విజయ్ ఆంటోనీకి చాలా కీలకం. ఈ టైటిల్ కోసం అతను వివాదం కొని తెచ్చుకున్న సంగతి తెలిసిందే. చివరికి సర్దుబాటు చేసి తెలుగులో ఆ పేరు విజయ్ ఆంటోనీకి ఇచ్చి తమిళంలో భద్రకాళిని శివ కార్తికేయన్ కు ఖరారు చేసారు. ఇది కొంత అయోమయానికి దారి తీసేదే అయినా ఇంతకన్నా పరిష్కారం దొరకలేదు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com